RNI No. APTEL/2008/23088

# తెలంగాణ పత్రిక

TELANGANA PATRIKA
TELUGU DAILY

తెలుగు దిన పత్రిక

నిజం మా విజన్

17 వ వసంతంలోకి దిగ్విజయంగా

అడ్వర్టైజ్మెంట్ ఇన్చార్జిలు కావలెను..


తెలంగాణ వ్యాప్తంగా వెలువడుతున్న "తెలంగాణపత్రిక" కు రాష్ట్రవ్యాప్తంగా అన్ని జిల్లాలకు అడ్వర్టైజ్మెంట్ ఇన్చార్జిలు కావలెను. ఎలాంటి టార్గెట్స్ ఉండవు.ఆసక్తిగల వారి నుండి దరఖాస్తులు ఆహ్వానిస్తున్నాం... వివరాలకు సంప్రదించవలసిన ఫోన్ నెంబర్ : 8919586239

కరీంనగర్ | సంపుటి : 17 | సంచిక : 39 | ఎడిటర్ : బి. వెంకటేశం | ఆదివారం, మే, 25, 2025 | పేజీలు : 12 | వెల : రూ. 5 /-



## కేంద్రం, రాష్ట్రాలు టీమిండియాలా పనిచేయాలి

### నీతి ఆయోగ్ సమావేశంలో ప్రధాని మోడీ..



**న్యూఢిల్లీ,మే 24:**ఫ్యూచర్ సిటీల కోసం రాష్ట్రాలు కృషి చేయాలని ప్రధాని నరేంద్ర మోడీ అన్నారు. ప్రధాని నరేంద్ర మోడీ అధ్యక్షతన జరిగిన నీతి ఆయోగ్ సమా వేశంలో ఆయన ప్రసంగించారు. 2047 నాటికి వికసిత్ భారత్ కోసం కృషి చేయాలన్నారు. వికసిత్ భారత్ లక్ష్యాన్ని సాధించడానికి అభివృద్ధి వేగాన్ని పెంచాలని ముఖ్యమంత్రులను కోరారు. దేశవ్యాప్తంగా పర్యాటకాన్ని అభివృద్ధి చేయాలన్న మోడీ.."వన్ స్టేట్-వన్ గ్లోబల్ డెస్టినేషన్" (ఒక రాష్ట్రం- ఒక ప్రపంచ గమ్యస్థానం) అనే ఆలోచనను ముందుకు తెచ్చారు. మోడీ మాట్లాడుతూ.. "రాష్ట్రాలు ప్రపంచ ప్రమాణాలకు అనుగు ణంగా.. అన్ని సౌకర్యాలు, మౌలిక సదుపాయాలను అందించాలన్నారు. దీంతో, ప్రతి రాష్ట్రానికి కనీసం ఒక పర్యాటక గమ్యస్థానాన్ని అభివృద్ధి చేయాలి. వన్ స్టేట్ - వన్ గ్లోబల్ డెస్టినేషన్ కోసం కృషి చేయాలి. దీని వల్ల పొరుగున ఉన్న నగరాలను కూడా పర్యాటక ప్రదేశాలుగా అభివృద్ధి చేయడానికి వీలవుతుంది" అని ఆయన అన్నారు. 'వికసిత్ భారత్' లక్ష్యాన్ని సాధించడానికి కేంద్రం, రాష్ట్రాలు "టీమ్ ఇండియా"గా కలిసి పనిచేయాలని కూడా ప్రధాని మోడీ పిలుపునిచ్చారు. అభివృద్ధి వేగాన్ని పెంచాలని.. టీమిం డియాలా కలిసి పనిచేస్తే.. ఏ లక్ష్యం అసాధ్యం కాదన్నారు. ఫ్యూచర్ సిటీల అభివృద్ధికి "వృద్ధి, ఆవిష్కరణ, స్థిరత్వం" (గ్రోత్, ఇన్నోవేషన్, సస్టైనబులిటీ)మంత్రంగా ఉండాలన్నారు. '

## వికసిత్ భారత్‌కు అనుగుణంగా

# 'తెలంగాణ రైజింగ్ 2047'

### కేంద్ర,రాష్ట్రాల మధ్య సమన్వయం, సహకారం అవసరం

### రాష్ట్రాలను ప్రయోగశాలలుగా కాకుండా జాతీయ అభివృద్ధికి చోదక శక్తిగా చూడాలి

### నీతి అయోగ్ సమావేశంలో సీయం రేవంత్ రెడ్డి



న్యూఢిల్లీ,మే24: దేశంలోని అన్ని రాష్ట్రాల, కేంద్ర పాలిత ప్రాంతాల సమగ్ర, స్థిరమైన అభివృద్ధితోనే వికసిత్ భారత్ సాకారం అవుతుందని సీఎం రేవంత్ రెడ్డి అన్నారు. దేశ పురోభివృద్ధి ప్రతి రాష్ట్రం కేంద్ర పాలిత ప్రాంతం అభివృద్ధితో ముడిపడిఉంటుంది. వికసిత్ భారత్‌కు అనుగుణంగా 'తెలంగాణ రైజింగ్ 2047'అనే నినాదంతో మా రాష్ట్ర కార్యచరణ పథకాన్ని సమర్పిస్తున్నానని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చెప్పారు. మా ఆకాంక్షలు, దృఢ సంకల్పానికి ఈ రోడ్డు మ్యాప్ ప్రతిబింబం అన్నారు. ఇంత సాహసోపేతమైన మార్పును సాధించాలంటే కేంద్ర ప్రభుత్వ సహకారం, భాగస్వామ్యం అత్యంత అవసరం. ఈ విషయంలో సహకార సమాఖ్య స్ఫూర్తితో కలిసి పని చేయాలని మేం ఆకాంక్షిస్తున్నామని చెప్పారు. ఇవాళ ఢిల్లీలో ప్రధాని నరేంద్ర మోడీ అధ్యక్షతన నీతి ఆయోగ్ గవర్నింగ్ కౌన్సిల్ సమావేశంలోమాట్లాడిన సీఎం.. వేగంగా అభివృద్ధి చెందుతున్న ఆయా ప్రాంతాలకు మద్దతుగా నిలవడంతో పాటు ఆయా రాష్ట్రాల సామర్థ్యాలను ఉపయోగించు కోవడం అత్యవసరం అన్నారు. వెనుకబడిన రాష్ట్రాలకు అవసరమైన ప్రతి సహాయాన్ని అందించాలని జాతీయ వృద్ధిలో సమతుల్యత చాలా కీలకం అన్నారు. ఈరోజు మనం చేసేచర్చలు దేశ ప్రజల అభివృద్ధి, సంక్షేమంపై దీర్ఘకాల ప్రభావం చూపుతాయని చెప్పారు. ట్రిలియన్ డాలర్ల డీఎస్ డీపీ సాధించే రాష్ట్రాల జాబితాలో తెలంగాణ మొదటి స్థానంలో ఉండాలని కోరుకుంటున్నట్టు చెప్పారు. జాతీయ స్థాయి అంచనాల ప్రకారం ఈ లక్ష్యం 15ఏళ్లలో సాధ్యమవుతుందని భావి స్తున్నాం. కానీ ఈ వచ్చే పదేళ్లలోనే ఈ లక్ష్యాన్ని సాధించాలనే సంకల్పంతో తెలంగాణఉందన్నారు. ఇదికేవలం కోరిక మాత్రమే కాదని వ్యూహాత్మక ప్రణాళిక, స్పష్టమైన దిశతో ముందుకు సాగుతున్న లక్ష్యం అన్నారు. ప్రతి ఆరేళ్లకుఒకసారిమా రాష్ట్ర ఆర్థిక వ్యవస్థ పరిమాణాన్ని రెట్టింపు చేసే సామర్థ్యాన్ని మేం స్థిరంగా కొనసాగించామని ఇదేఊపుతో ప్రస్తుత దశాబ్దం లోనే మాజీఎస్ డీపీని ఐదు రెట్లు విస్తరించడం పై దృష్టి సారించా మన్నారు. తెలంగాణ రైజింగ్ 2047లో మహిళాసాధికారత కీలకం అని అందుకే మా ప్రభుత్వం మహిళా స్వావలంబన, పెట్టుబడులు,నిలిచే పథకాలను రూపొందించామన్నారు.యువత సాధికారతపైనే రాష్ట్ర భవిష్యత్ ఆధారపడిఉందని తెలంగాణప్రభుత్వం గుర్తించిందని వారికి నైపుణ్యాలు కల్పించడమే మన ముందున్న అసలైన సవాల్ అన్నారు.

### పూంఛ్ లో విద్యార్థులతో మాట్లాడిన రాహుల్



**శ్రీనగర్,మే24:** కాంగ్రెస్ ఎంపీ,లోక్‌సభ ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ పూంఛ్ ప్రాంతంలో పర్యటించారు. ఆపరేషన్ సిందూర్ తర్వాత భారత్-పాకిస్తాన్‌ల మధ్య ఉద్రిక్తతలు చెలరేగాయి. పాక్ షెల్లింగ్ లో జమ్ముకశ్మీర్ సరిహద్దు గ్రామాలు దెబ్బతిన్నాయి. పాక్ దాడుల కారణంగా పూంఛ్ ప్రాంతంలోని ప్రజలు ఎక్కువగా ప్రభావితమయ్యారు.

## రాహుల్ గాంధీకి షాకిచ్చిన కోర్టు..


# నాన్-బెయిలబుల్ వారెంట్ జారీ

**న్యూఢిల్లీ,మే 24:**ప్రతిపక్ష నేత,కాంగ్రెస్ ఎంపి రాహుల్ గాంధీకి చైబాసాలోని ఎంపి-ఎమ్మెల్యేల కోర్టు షాకిచ్చింది. ఆయనపై నమోదైన పరువు నష్టం కేసులో నాన్-బెయిలబుల్ వారెంట్ జారీచేసింది. జూన్ 26నఆయన కోర్టు ముందు వ్యక్తిగతంగా హాజరు కావాలని ఆదేశించింది. 2018లో జరిగిన కాంగ్రెస్ ప్లీనరీ సమావేశంలో హోంమంత్రి అమిత్ షాపైరాహుల్ గాంధీ చేసిన వ్యాఖ్యలపై బిజెపినాయకుడు ప్రతాప్ కటియార్ పరువు నష్టం పిటిషన్ వేశారు.రాహుల్ గాంధీ తన ప్రసంగంలో హత్య ఆరోపణలు ఎదుర్కొంటున్న వ్యక్తి కూడా బిజెపి అధ్యక్షుడు అయ్యే అవకాశంఉందని చేసిన వ్యాఖ్యలు బిజెపి సభ్యులకు పరువు నష్టం కలిగించేలా ఉందని కటియార్ జూలై 9,2018న చైబాసాలోని చీఫ్ జ్యుడీషియల్ మేజిస్ట్రేట్ కోర్టులో ఫిర్యాదు చేశారు. అయితే, జారండ్ హైకోర్టు సూచన మేరకు, పరువు నష్టం కేసును ఫిబ్రవరి 2020లో రాంచీలోని ఎంపి-ఎమ్మెల్యే కోర్టుకు బదిలీ చేశారు.



## గాంధీలో కరోనా వార్డులు ఏర్పాటు..

**హైదరాబాద్, మే,24, తెలంగాణ పత్రిక :** ప్రపంచ దేశాలను వణికిస్తున్న కరోనా వైరస్ మళ్లీ విజృంభిస్తోంది. దేశం కరోనా ఎంటరైనట్లు వస్తున్న వార్తల నేపథ్యంలో తెలంగాణలో కూడా కోవిడ్-19కలకలం రేపుతోంది. దేశవ్యాప్తంగా పలు రాష్ట్రాల్లో కోవిడ్ కేసులు నమోదు అవుతుండటంతో కేంద్ర వైద్య, ఆరోగ్య శాఖ అప్రమత్తమైంది. ఈ మేరకు కొన్ని ప్రభుత్వ ఆస్పత్రుల్లో కోవిడ్ వార్డులు ఏర్పాటు చేయాలని, ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలని రాష్ట్ర ప్రభుత్వాలకు కేంద్రం ఆదేశాలిచ్చినట్లుగా తెలుస్తోంది. మరోవైపు తెలంగాణలో తొలి కేసు నమోదు కావడంతో అప్రమత్తమైన తెలంగాణ వైద్య ఆరోగ్య శాఖ అన్ని





ప్రభుత్వ హాస్పిటల్స్, ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లో కొవిడ్ పరీక్షలు చేయడానికి సన్నద్ధమ వుతున్నారు. గాంధీ, ఫీవర్, ఉస్మానియా వం టి ఆస్పత్రుల్లో ఇప్పటికే రాపిడ్ పరీక్షలు నిర్వహిస్తున్నారు. తాజాగా హైదరాబాద్‌లోని గాంధీ హాస్పిటల్లో కోవిడ్-19 వార్డును ఏర్పాటు చేశారు.

### గుజరాత్ లో చొరబాటుకు యత్నించిన

# పాకిస్థానీ వ్యక్తి హతం

**న్యూఢిల్లీ,మే24:**భారత్‌లోకి చొరబాటుకు యత్నించినపాకిస్థానీయుడ్ని సరిహద్దు భద్రతా దళాలు హతమార్చాయి. శుక్రవారం అర్ధరాత్రి గుజరాత్‌లోని బనస్కాంత్ జిల్లాలో ఈ ఘటన జరిగింది. భద్రతా బలగాలు ఓ ప్రకటనలో ఈ విషయాన్ని వెల్లడించాయి. "సరిహద్దును దాటి కంచె వైపునకు వస్తున్న ఓపాకిస్థాన్ వ్యక్తినిగుర్తించాం. వెంటనే అప్రమత్తమై అతడిని నిలువరించేందుకు ప్రయత్నించాం. కానీ, అతడు ముందుకు రావడంతో కాల్పులు జరి పాం.దీంతో అతడు ప్రాణాలు కోల్పోయాడు." అని భద్రతా బలగాలు ఓ ప్రకటనలో తెలిపాయి. ఇకపోతే, పహెల్గాం ఉగ్రదాడి తర్వాత ఆర్మీఅధికారులు సరిహద్దుల్లో భద్రతను కట్టుదిట్టం చేశాయి. గతనెలలో పహెల్గాంలో ఉగ్రవాదులు టూరిస్టులపై కాల్పులు జరిపారు. దీనికి ప్రతీకారంగా భారత్ ఆపరేషన్ సిందూర్ ని చేపట్టింది. అందులో భాగంగా పాక్ లోని 9 ఉగ్రస్థావరాలను భద్రతాబలగాలు నేలమట్టం చేశాయి.



## కేరళలో 273 కొవిడ్ కేసులు నమోదు

**న్యూఢిల్లీ,మే 24:**కొన్ని నెలల నిశ్శబ్దం తరువాత దేశంలో మహమ్మారి మళ్లీ పంజా విసురుతోంది.మ హారాష్ట్రలోని థానేలో శనివారం కొవిడ్‌తో ఒకరు మృతి చెందారు. తీవ్రమైన డయాబెటిస్‌తో బాధపడు తున్న 21ఏళ్ల వ్యక్తి సహరుగ్మతలతో కల్వాలోని టిఎం సికి చెందిన ఛత్రపతి శివాజీ మహారాజ్ ఆస్పత్రిలో శనివారం ఉదయం మృతి చెందారని టిఎంసి ప్రకటించింది. డయాబెటిస్ సంబంధిత సమస్యలతో ఆ వ్యక్తి గురువారం ఆస్పత్రిలో చేరారని, శుక్రవారం రాత్రిపరీక్షలో కొవిడ్ 19 సోకినట్టు తేలిం దని ఆస్పత్రి సూపరింటెండెంట్ డాక్టర్ అనిరుద్ధ మాల్ గావోంకర్ వెల్లడించారు. కొవిడ్ పరిస్థితిపై టీఎంసీ సమీక్షసమావే శం నిర్వహించింది. థానేలో మొత్తం18 క్రియాశీల కొ విడ్ రోగులను గుర్తించడమైందని వీరిలో ఒకరు మా త్రమే ఆస్పత్రిలో చికిత్స పొందుతున్నారని, మిగతా వారు ఇంటివద్దనే ఐసొలేషన్‌లో ఉంటున్నారని టిఎంసి వివరించింది.



## ట్రంప్ అల్టిమేటంపై ఆపిల్ సీఈవో టామ్ కుక్ స్పందన

**న్యూఢిల్లీ,మే 24:**అమెరికా అధ్యక్షుడు డోనాల్డ్ ట్రంప్ప్రముఖ ఫోన్ల కంపెనీలకు అల్టిమేటం జారీ చేశాడు. ఆపిల్,శాంసంగ్ వంటి స్మార్ట్ ఫోన్ల తయారీదార్లు తమ ఫోన్లను అమెరికాలో తయారుచేయాలని లేదా 25% సుంకాన్నిఎదుర్కోవాలని ట్రంప్ హెచ్చరించాడు. అమెరికాలో విక్రయించే ఏ ఫోన్ తయారుదారుకైనా ఈ సుంకం వర్తిస్తుందని ఆయన తెలిపారు. భారతదేశంలో కొత్తగా నిర్మించబోయే ప్లాంట్లలో అమెరికాలో విక్రయించే ఐఫోన్స్ తయారు చేయాలనే ఆపిల్ సీఈవో టామ్ కుక్ ప్రణాళికలపై ట్రంప్ అసంతృప్తి వ్యక్తం చేశారు. ఆపిల్ విదేశాలలో లక్షలాది నైపుణ్యం కలిగిన ఇంజినీర్లకు తయారు చేయటానికి బిలియన్ డాలర్లను పెట్టుపడి పెట్టింది.

## ప్రతి జిల్లాకో ఫోరెన్సిక్ ల్యాబ్ : బండి



**హైదరాబాద్,మే,24,తెలంగాణ పత్రిక:** దేశంలో ప్రతి జిల్లాకో ఫోరెన్సిక్ ల్యాబ్ఏర్పాటు చేయనున్నట్టు కేంద్ర హోంశాఖ సహాయమంత్రి బండి సంజయ్ కుమార్ ప్రకటించారు. శనివారం హైదరాబాద్‌లో జరిగిన ఒకసమావేశంలో బండి సంజయ్ మాట్లాడుతూ.. జాతీయ న్యాయ మౌలిక సదుపాయాల అభివృద్ధి పథకం కింద దేశవ్యాప్తంగా ప్రతి జిల్లాలో ఫోరెన్సిక్ యూనిట్లు ఏర్పాటు చేస్తామని తెలిపారు. ఇందుకోసం రూ. 2,254.43 కోట్లతో కేంద్ర ప్రభుత్వం ప్రణాళికలు రూపొందిస్తోందని అన్నారు. ఈ పథకం ద్వారా ఫోరెన్సిక్ కేంద్రాల్లో అత్యాధునిక సాంకేతికతలైన కృత్రిమ మేధస్సు, మెషిన్ లెర్నింగ్, ఆటోమేటెడ్ సిస్టమ్స్‌ను అమలు చేయనున్నారు.

కొత్త నేర న్యాయ చట్టాలుపకడ్బందీగా అమలు కావాలంటే సైంటిఫిక్ ఎవిడెన్స్ తప్పనిసరని అని పేర్కొన్నారు. ఈ యూనిట్లు నేర దర్యాప్తులో శాస్త్రీయ ఆధారాల సేకరణ, విశ్లేషణను వేగవంతం చేసి, న్యాయ వ్యవస్థలో ఖచ్చితత్వం, సామర్థ్యాన్ని పెంచుతాయన్నారు. ఈ పథకం 2024-25 నుండి 2026-27 వరకు అమలు చేయబడుతుందని.. దీనిలో భాగంగా దేశవ్యాప్తంగా 9 కొత్త ఫోరెన్సిక్ లాబొరేటరీలు, 29 ఫోరెన్సిక్ టీమ్‌లు, 900 ఫోరెన్సిక్ వాహనాలు, 37,000 మంది ఫోరెన్సిక్ నిపుణుల శిక్షణ కార్యక్రమాలు, 650 జిల్లా ఫోరెన్సిక్ యూనిట్ల ఏర్పాటు జరుగుతాయని పేర్కొన్నారు.

కేంద్ర ప్రభుత్వం తీసుకున్న ఈ నిర్ణయంతో నేరాల విచారణలో వేగవంతం అవుతుందని, అలాగే పారదర్శకత పెరిగి, సరైన న్యాయం అందించడంలో సహాయపడుతుందని బండి సంజయ్ తెలిపారు.

## ఇక అన్ని సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాల్లో స్లాట్ బుకింగ్

### - మంత్రి పొంగులేటి



**హైదరాబాద్, మే,24, తెలంగాణ పత్రిక:** స్టాంప్స్-రిజిస్ట్రేషన్ శాఖలో చేపట్టిన స్లాట్ బుకింగ్ విధానాన్ని జూన్ 2వ తేదీ నుంచి రాష్ట్రంలోని అన్ని సబ్ రిజిస్ట్రార్ కార్యాల యాల్లో అమలు చేస్తున్నట్లు రెవెన్యూ, హౌసింగ్, సమాచార పౌర సంబం ధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి ప్రకటిం చారు. ఆస్తుల క్రయ విక్రయదారులకు పారదర్శకంగా అవినీతి రహితంగా సమయం ఆదా అయ్యేలా మెరుగైన సేవలుఅందించేందుకు ప్రయోగాత్మకంగా మొదటిదశలో ఏప్రిల్ 10వ తేదీన 22 సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాల్లో స్లాట్ బుకింగ్ విధానాన్ని ప్రవేశపెట్టడం జరిగిందని ఇక్కడ మంచి ఫలితాలు రావడంతో ఈనెల 12వ తేదీ నుంచి 25 సబ్ రిజిస్ట్రార్ కార్యాలయా ల్లో అమలు చేస్తున్నామని తెలిపారు. రెండు విడతల్లో కలిపి 47చోట్ల అమలు చేసిన విధానం విజయవంతమైందని, ప్రజల నుంచి అనూహ్యస్పందన లభించిందని 94శాతం ప్రజలు సంతృప్తి వ్యక్తం చేశారని ఈ రెండు విడతల్లో కలిపి దాదాపు 36 వేల రిజి స్ట్రేషన్‌లు జరిగాయని తెలిపారు. స్లాట్ బుకింగ్ విధానంతో రిజిస్ట్రేషన్ ప్రక్రియకూడా సులభతరమవుతుందని ఉదయం 10.30 గంటల నుంచి1.30 గంటల వరకు, మ ధ్యాహ్నం 2 గంటల నుంచి సాయింత్రం 5 గంటల వరకు స్లాట్ బుకింగ్ చేసుకోవ చ్చని ఆస్తుల క్రయ విక్రయ దారులు స్లాట్ బుకింగ్ తర్వాత లాగిన్‌లో డిపార్ట్‌మెంట్ పోర్టల్ లో పూర్తి వివరాలు అందుబాటులోకి వస్తాయని అన్నారు.

## ఇందిరా అనాధ వృద్ధాశ్రమంలో అన్నవితరణ



మునగాల : మే 24 ( తెలంగాణ పత్రిక ):మునగాల మండల పరిధిలోని ముకుందాపురం గ్రామంలో ఉన్న ఇందిరా అనాధ వృద్ధాశ్రమంలో కోదాడ నియోజకవర్గ బిజేపి పార్టీ నియోజకవర్గ కన్వీనర్ కనగాల నారాయణ కుమార్తె దివ్య పుట్టిన రోజు సందర్భంగా వారి ఆర్థిక సహకారంతో ఆశ్రమంలో ఉన్న అనాధలకు వృద్ధులకు మానసిక వికలాంగులకు అన్న వితరణ కార్యక్రమం నిర్వహించి తదుపరి పండ్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆశ్రమ నిర్వాహకురాలు నాగిరెడ్డి విజయమ్మ మాట్లాడుతూ ఇలా ప్రతి ఒక్కరు తమ కుటుంబంలో జరిగే వివిధ కార్యక్రమాల సందర్భంగా ఆశ్రమంలో ఉన్న వారికి ఇలా అన్న వితరణ కార్యక్రమం చేసి వారి ఆకలి తీర్చాలని అదేవిధంగా దాతలు దాతృత్వంతో ముందుకు వచ్చి వారికి తోచిన విధంగా నిత్యావసర వస్తువులు కూరగాయలు బియ్యం ఆర్థిక సహాయ సహకారాలు అందించి ఆశ్రమానికి అండగా నిలవాలని కోరారు. ఈ సందర్భంగా ఆశ్రమంలో ఉన్న వృద్ధులు దివ్యకు పుట్టిన రోజు శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆశ్రమ కోఆర్డినేటర్ వాచేపల్లి జ్యోతి తదితరులు పాల్గొన్నారు.

## పూర్వ విద్యార్థుల "అపూర్వ కలయిక"




పాలకుర్తి,మే24(తెలంగాణ పత్రిక):శనివారం రోజున పాలకుర్తి మండలంలోని గూడూరు జడ్.పి.హెచ్.ఎస్ స్కూల్ ఆవరణలో 1997 - 98 బ్యాచ్ పదవ తరగతి విద్యార్థిని విద్యార్థులు 27 సంవత్సరాల తర్వాత పూర్వ విద్యార్థుల సమ్మేళనాన్ని ఘనంగా జరుపుకోవడం జరిగింది. ఇట్టి కార్యక్రమానికి రిటైర్డ్ హెచ్ఎం రఘుపతి రావు , రిటైర్డ్ ప్రిన్సిపల్ వి.ఉపేందర్ రావు రిటైర్డ్ హెచ్ఎం రామచందర్ ,రిటైర్డ్ హెచ్ఎం ఆగయ్య ,రిటైర్డ్ పి ఈ టి తిరుమలయ్య హాజరైనారు. పూర్వ విద్యార్థులు కొండపర్తి విష్ణుమూర్తి, గుగ్గిళ్ళ ఎల్లయ్య, మంద భాస్కర్, కొండ శ్రీకాంత్, బొబ్బల సతీష్, గుగ్గిళ్ళ దేవేందర్, మాచర్ల రమేష్, గుగ్గిళ్ళ శంకర్, జినుకల ఉమారాణి ,మాధవి, రమ ,రజిత ,సంధ్య ,మాధవి, విజయలక్ష్మి తదితరులు పాల్గొన్నారు. ఉపాధ్యాయులు విద్యార్థులు అందరూ కలిసి పాత జ్ఞాపకాలను గుర్తు చేసుకొని తర్వాత గురువులందరినీ సత్కరించుకోవడం జరిగింది.

## హాస్పిటల్ లో చికిత్స పొందుతున్న పలువురికి ఎమ్మెల్యే జీఎస్సార్ పరామర్శ



జయ శంకర్ భూపాలపల్లి జిల్లా ప్రతినిధి, మే,24( తెలంగాణ పత్రిక): హన్మకొండ ములుగు ఎక్స్ రోడ్ లోని గార్డియన్ ఆసుపత్రిలో గణపురం మండలం బుద్ధారం గ్రామానికి చెందిన పెరుమాండ్ల లింగయ్య, చిట్యాల మండలం కుమ్మరిపల్లికి చెందిన గుంటుకు శాన్విత, నర్సింగరావు లు చికిత్స పొందుతున్నారు. కాగా, విషయం తెలుసుకున్న భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు స్వయంగా ఆసుపత్రికి వెళ్లి బాధితులను పరామర్శించారు. చికిత్స పొందుతున్న వారికి మెరుగైన వైద్య చికిత్స అందించాలని డాక్టర్లకు ఎమ్మెల్యే సూచించారు.

## డ్రైనేజీ కాలువలో పచ్చిక బయలు... ఇండ్లలోకి వస్తున్న మురుగునీరు... ఆందోళనలో కాలనీవాసులు..

వీణవంక ప్రతినిధి, మే24( తెలంగాణ పత్రిక): వీణవంక మండల కేంద్రంలో ఎస్సీ కాలనీ నుండి రామకృష్ణాపూర్ వెళ్లే దారిలో డ్రైనేజీ కాలువలో మట్టి పేరుకుపోయి, పచ్చిగడ్డి మొలిచి, పూర్తిగా పచ్చిక బయలు తలపిస్తుంది. గత రెండు రోజులుగా కురుస్తున్న వర్షాలకు తెలుగువాడ, ఎమ్మార్ ఆఫీస్, శివాలయం నుండి డ్రైనేజీ కాలువ వర్షం నీరు ఎస్సీ కాలనీ మీదుగా రామకృష్ణాపూర్ వాగులోకి సైడ్ డ్రైనేజ్ నిర్మాణం జరిగిన ఉపయోగము లేకుండా పోయింది.దీనికి నిర్లక్ష్యం గత రెండు సంవత్సరాలుగా పాలకులకు చెప్పిన, అధికారులకు చెప్పిన, ఎవ్వరు పట్టించుకున్న పాపాన లేదని, భారీ వర్షాల వల్ల వరద నీరు పంట పొలాలకు వచ్చి, పంట పొలాలు ధ్వంసం అయ్యాయని, ప్రస్తుతం చిన్న వర్షానికే గృహ సముదాయాలకు వస్తున్నాయని, వర్షం వల్ల ఈగల, దోమల వల్ల క్రిమి కీటకాల వల్ల అనేక రోగాల బారిన పడుతున్నామని, చికెన్ గున్యా, డెంగ్యూ రోగాల బారిన పడడం జరిగిందని, డ్రైనేజీ కాలువ మొత్తం పచ్చి గడ్డి మయంగా మారిందని, అధికారులు స్పందించి, వీణవంక ఎస్సీ కాలనీలో పారిశుద్ధ్య నిర్వహణపై దృష్టి సారించి, మురికి కాలువను శుభ్రపరచాలని, కాలనీవాసులు కోరుతున్నారు.



### శ్రీ కంఠ మహేశ్వర దేవాలయం

# చాలా అద్భుతంగా ఉంది...

## శ్రీ కంఠ మహేశ్వర విగ్రహ ప్రతిష్ట కార్యక్రమం లో పాల్గొన్న మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి



మఠంపల్లి, మే 24(తెలంగాణ పత్రిక) శ్రీ కంఠ మహేశ్వర దేవాలయం చాలా అద్భుతంగా ఉందని రాష్ట్ర నీటి పారుదల, పౌర సరఫరాల శాఖ మంత్రి నలమాద ఉత్తమ్ కుమార్ రెడ్డి అన్నారు. శనివారంసూర్యాపేట జిల్లా మఠంపల్లి మండల కేంద్రంలో శ్రీ కంఠమహేశ్వర దేవాలయ విగ్రహ ప్రతిష్ట లో రాష్ట్ర నీటి పారుదల, పౌర సరఫరాల శాఖ మంత్రి యన్ ఉత్తమ్ కుమార్ రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆలయ పూజార్లు,ధర్మకర్తలు సాధార స్వాగతం పలికారు. పూజార్లు వేదమంత్రాలతో ఆశీర్వాచనాలు అందజేసి స్వామి వారి శేష వస్త్రాలతో సత్కరించి ప్రసాదాలు అందజేశారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ ప్రజలందరికి కంఠ మహేశ్వర స్వామి ఆశీస్సులు ఉండి అందరి ఆరోగ్యం బాగుండాలని, , సుఖ సంతోషాలతో గడపాలని, వర్షాలు సమృద్ధిగా కురిసి పంటలు బాగా పండాలని, పండిన పం టలకు మంచి గిట్టుబాటు ధర రావాలని ఆ దేవుడ్ని ప్రార్థిస్తున్నట్లు ఈ సందర్భంగా మంత్రి తెలిపారు. హుజూర్ నగర్ పట్టణంలో ఎమ్మెల్యే నిధులు 19 లక్షల రూపాయలతో అప్పుడు కౌండిన్య ఫంక్షన్ హాల్ నిర్మించటం జరిగిందని ఇప్పుడు హుజూర్ నగర్ లో ప్రథమ స్థానంలో ఉందని తెలిపారు.ప్రభుత్వ రూల్స్ పాటిస్తూ దేవాలయం అభివృద్ధికి నిధుల కోసం కృషి చేస్తానని మంత్రి ఈ సందర్భంగా తెలిపారు.ఈ ప్రాంతం అభివృద్ధి కోసం నిరంతరం కృషి చేస్తున్నా మీ ఉత్తమన్నకి మీ గుండెల్లో ప్రత్యేక స్థానం కల్పించాలని సూచించారు. తదుపరి అన్నదానం కార్యక్రమాన్ని ప్రారంభించి భక్తులకి వడ్డించారు. అదనపు కలెక్టర్ పి రాంబాబు, ఆర్డీఓ సూర్యనారాయణ,ఆలయ కమిటీ వల్లపుదాసు మహేష్ గౌడ్, కాసాని ఎల్లయ్య గౌడ్,యర్రగాని నాగన్న గౌడ్, అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

### రాజీవ్ యువ వికాసం నిరుద్యోగులకు

# జీవనోపాధికై ఆర్థిక సహాయ పథకం

## ఎస్సీ కార్పొరేషన్ దరఖాస్తుల ఎంపిక: 'ఎంపీడీవో ఇ.స్వరూప

కొడిమ్యాల:మే24. (తెలంగాణ పత్రిక) కొడిమ్యాల మండల కేంద్రంలోని స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో శనివారం రోజున ఎస్సీ కార్పొరేషన్ లబ్ధిదారుల ఎంపిక ప్రక్రియ ఉదయం 10 గంటలకు ప్రారంభించారు. ఎంపీడీవో ఇ.స్వరూప మాట్లాడుతూ కాంగ్రెస్ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన రాజీవ్ యువ వికాసం యువత సద్వినియోగం చేసుకోవాలని కొడిమ్యాల మండల ఎంపీడీవో స్వరూప అన్నారు.స్వయం ఉపాధి, వ్యక్తిగత రుణాల కోసం యువతి, యువకులు ఆన్లైన్లో దరఖాస్తు చేసుకున్నవారి సంబంధించిన ధ్రువపత్రాలను పరిశీలించాము,జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు మండలంలోని ఎస్సీ కార్పొరేషన్ సంబంధించిన దరఖాస్తులను ఈరోజు ఇంటర్వ్యూలు జరుగుచున్నాయని అన్నారు.,అలాగే తేదీ 25-05-2025



ఆదివారం రోజున బీసీ కార్పొరేషన్ చెందిన అన్ని గ్రామాల దరఖాస్తుదారులు ఇంటర్వ్యూలు పూర్తి చేయవలసి ఉన్నందున,బీసీ కార్పొరేషన్ దరఖాసుదారులందరూ సహకరించాలని కోరారు.ఈ కార్యక్రమంలో సంబంధిత వివిధ బ్యాంకు అధికారులు, కార్యాలయ సిబ్బంది, కార్యదర్శులు పాల్గొన్నారు.

### నకిలీ పత్రాలు సృష్టించి 300 గజాల స్థలంలో

# స్టిల్ట్ ప్లస్ 6, అంతస్థుల నిర్మాణం..

## నిర్మాణాన్ని వెంటనే ఆపాల్సిందిగా మధ్యంతర ఉత్తర్వులు జారీ చేసిన రాష్ట్ర అత్యున్నత న్యాయస్థానం..



రంగారెడ్డి జిల్లా, శేరిలింగంపల్లి నియోజకవర్గం, మే 24, (తెలంగాణ పత్రిక)వేరొకరి స్థలాన్ని కబ్జా చేసి నిర్మించిన భవనాన్ని శేరిలింగంపల్లి జీహెచ్ఎంసీ సర్కిల్ 20, అధికారులు పోలీసు బందోబస్తు మధ్య శనివారం సీజ్ చేశారు, కొండాపూర్ డివిజన్ పరిధిలోని రాజరాజేశ్వరి నగర్ కాలనీలో ప్లాట్ నెంబర్ 147,లో 300,గజాల ప్లాట్ లో ఓ బిల్డర్ స్టిల్ట్ ప్లస్ 6 అంతస్థుల భవనాన్ని నిర్మించాడు, అయితే ఆ ఫ్లాట్ తమ అమ్మపేరున ఉందని, కానీ బిల్డర్ నకిలీ పత్రాలు సృష్టించి, ఫ్లాట్ ఓనర్ అయిన తమ అమ్మ నానిశెట్టి ప్రమీల చనిపోవడంతో ఆమె సంతకాలు ఫోర్జరీ చేసి మున్సిపల్ పర్మిషన్ తీసుకొని గ్రౌండ్ ప్లస్ 6 అంతస్తుల భవనాన్ని నిర్మించాడని పేర్కొంటూ న్యాయస్థానానికి వెళ్లింది, ఫ్లాట్ నెంబర్ 147,లో ఎటువంటి నిర్మాణం చేపట్టకూడదని కూకట్ పల్లి కోర్టు ఉత్తర్వులు జారీ చేసింది. అయినా బిల్డర్ తిరిగి నిర్మాణం చే పడుతుండడంతో, బాధితురాలు హైకోర్టును ఆశ్రయించింది. దీనిపై స్పందించిన రాష్ట్ర అత్యున్నత న్యాయస్థానం ఫ్లాట్ నెంబర్ 147, లో నిర్మాణాన్ని వెంటనే ఆపాల్సిందిగా మధ్యంతర ఉత్తర్వులు జారీ చేసింది. కోర్టు ఆదేశాల మేరకు శనివారం శేరిలింగంపల్లి జీహెచ్ఎంసీ సర్కిల్ 20, అధికారులు, గచ్చిబౌలి పోలీసుల బందోబస్తు మధ్య నిర్మాణాన్ని సీజ్ చేశారు. ఈ కార్యక్రమంలో శేరిలింగంపల్లి జీహెచ్ఎంసీ సర్కిల్ ఏసీపీ వెంకటరమణ రెడ్డి, టీపీపీఓ సంతోష్ కుమార్, చైర్మెన్ ఐలయ్య, గచ్చిబౌలి సీఐ హాబీబుల్లా ఖాన్, ఎస్సై మహేందర్ రెడ్డి, పోలీసు సిబ్బంది ఉన్నారు..

### త్వరలోనే ఎయిర్పోర్ట్ అంటూ

# ప్రజలకు గాలం వేస్తున్న వెంచర్ యజమాని

కొత్తగూడెం ఆర్ సి మే 24 (తెలంగాణ పత్రిక ) భద్రాద్రి కొత్తగూడెం జిల్లా,గా ఏర్పడిన తర్వాత రియల్ ఎస్టేట్ వ్యాపారుల ఆశలు ఆకాశాన్ని అంటుతున్నాయి. భూమి ఉన్నా.. లేకపోయినా పచ్చని పంట పొలాలను వెంచర్లుగా మలిచి కోట్లు గడిద్దామన్న ఆశతో జనావాసం లేని భూములను సైతం రియల్ ఎస్టేట్ పేరుతో పొలాలను గజాలుగా కొలిచి అమ్మకాలు చేపడుతున్నారు. ఇదే కోవలో భద్రాద్రి కొత్తగూడెం జిల్లా సుజాతనగర్ మండలం నిమ్మలగూడెం పంచాయతీలో 14 ఎకరాల వెంచర్ వేసి అభివృద్ధి అంతా ఇటువైపే జరుగుతుందని ప్రజలకు మాయ మాటలు చెప్పి ప్లాట్లు అమ్మకాలు సాగిస్తున్నారు. జనావాసానికి జిల్లా కేంద్రానికి ఆమడ దూరంలో ఉన్న నిమ్మలగూడెంలో 14 ఎకరాలు అనధికార వెంచర్ వెలిసింది. ఈ వెంచర్కు కన్వర్షన్ లేదు, డీటీసీపీ అప్రూవల్ లేదు. అయినా సరే ప్లాట్ల అమ్మకాలు సాగిస్తున్నారు. అదెలా అని అనుమానం రాక తప్పదు ప్రజలకు. ఇక్కడే ఉంది అసలైన ట్విస్ట్ రిజిస్ట్రేషన్లో ఉన్న వ్యవసాయ భూమిని గుంటల రూపంలో అమ్మకాలు సాగిస్తున్నారు. కొనుగోలుదారులకు తహసీల్దార్ కార్యాలయంలో రిజిస్ట్రేషన్ ప్రక్రియ చేపడుతున్నారు. నిబంధనల ప్రకారం ఒక వెంచర్ వేయాలంటే కన్వర్షన్ తీసుకున్న అనంతరం డీటీసీపీ అప్రూవల్ పొందవలసి ఉంటుంది. అనంతరం ప్లాట్లుగా చేసి పంచాయతీకి మార్ట్గేజ్ చేయవలసి ఉంటుంది. ఈ ప్రక్రియ అంతా చేయాలంటే సుమారు రూ.30 లక్షల నుంచి రూ.40 లక్షల వరకు ఖర్చు అయ్యే అవకాశాలు ఉన్నాయి. కానీ ఈ రియల్ ఎస్టేట్ వ్యాపారి మాత్రం తెలివిగా వ్యవహరిస్తూ గుంటల రూపంలో అమ్మకాలు సాగిస్తూ ప్రభుత్వ ఆదాయానికి భారీ గండి కొడుతున్నారు. కొత్తగూడెం జిల్లాలో ఎయిర్పోర్ట్ వస్తుందని ఈ ప్రాంతమంతా ఊహించని రీతిలో అభివృద్ధి చెందుతుందని ఇప్పుడు భూములు కొనుగోలు చేస్తే ఫ్యూచర్ లో కోటీశ్వరులు అయిపోతారు అంటూ మాయ మాటలు చెప్పి నిమ్మల గూడెం వెంచర్లోని ఫ్లాట్లను అమ్మకాలు సాగిస్తున్నట్లు తెలుస్తోంది. వాస్తవానికి నిమ్మలగూడెం వెంచర్గా వెలిసిన భూమి విలువ ఎకరం నాలుగు లక్షలు మాత్రమే. నివాసయోగ్యానికి పనికిరాని భూములను అభివృద్ధిని అడ్డం పెట్టుకుని అమ్మకాలు సాగిస్తూ కోట్లు గడుస్తున్నారు. ఏదేమైనా ఇటు ప్రభుత్వ ఆదాయానికి గండి కొట్టడమే కాక ఆశలు చూపి ప్రజలను మోసం చేసే వారిపై ఉన్నతాధికారులు కఠిన చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు.



### టీపీసీసీ అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్. బర్త్డే సెలబ్రేషన్ చేసిన జిల్లా ఆర్గనైజర్ సెక్రెటరీ. పసుపులేటి వీరబాబు : కొప్పుల తరుణ్



కొత్తగూడెం ఆర్ సి మే 24 (తెలంగాణ పత్రిక ) భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కొత్తగూడెం నియోజకవర్గం సత్య సాయి సమాజ సేవ ట్రస్ట్ నందు ఘనంగా పిసిసి అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్, జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించిన జిల్లా కాంగ్రెస్ పార్టీ ఆర్గనైజింగ్ సెక్రటరీ పసుపులేటి వీరబాబు. ఈ సందర్భంగా పసుపులేటి వీరబాబు మాట్లాడుతూ మహేష్ కుమార్ గౌడ్ సారథ్యంలో కాంగ్రెస్ పార్టీ మరింత అభివృద్ధి చెందుతుందని అలాగే ప్రజా సంక్షేమం కోసం మహేష్ కుమార్ గౌడ్, అహర్నిశలు కష్టపడుతున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ ఓబిసి జిల్లా కార్యదర్శి మెట్టు సైదుబాబు. ఎన్ ఎస్ యు ఐ. జిల్లా జనరల్ సెక్రెటరీ మధు. ఎన్ ఎస్ యు ఐ. లక్ష్మీదేవి పల్లె మండల అధ్యక్షుడు. కొప్పుల తరుణ్. మరియు మురళి. ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

## కమిషనర్ పీవీకి డాక్టర్ మురళి శుభాకాంక్షలు



(తెలంగాణ పత్రిక ప్రతినిధి ఖమ్మం జిల్లా మే 24) ఖమ్మం: రాష్ట్ర సమాచార హక్కు చట్టం కమిషనర్ గా నియమితులైన ఖమ్మం జిల్లాకు చెందిన సీనియర్ జర్నలిస్టు పి .వి శ్రీనివాస రావుకు తెలంగాణ హాస్పిటల్ న్యూరో సర్జన్ డాక్టర్ మురళి శుభాకాంక్షలు తెలిపారు. శనివారం ఖమ్మం వచ్చిన పీవీ శ్రీనివాస రావును స్థానిక ఎన్ఎస్పీ అతిథి గృహంలో తెలంగాణ హాస్పిటల్ పీఆర్ఓ దాసరి శ్రీనుతో కలిసి పుష్ప గుచ్ఛం అందజేశారు. ఈ సందర్భంగా డాక్టర్ మురళి మాట్లాడుతూ విధి నిర్వహణలో పీవీ శ్రీనివాస రావు మంచి గుర్తింపు పొందాలని ఆకాక్షించారు. ఖమ్మానికి చెందిన శ్రీనివాస రావుకు ఈ పదవి దక్కడం సంతోషంగా వుందన్నారు. తన పదవి ద్వారా ఎంతో మందికి మేలు జరగాలని కోరుకుంటున్నట్లు చెప్పారు.

## మమ్మల్ని ఆదుకోండి మహాప్రభు



ఎలిగేడు, మే24, (తెలంగాణ పత్రిక) – ఐకెపి వడ్ల కొనుగోలు సెంటర్లో గత 15 రోజుల క్రితం పోసిన వడ్ల కుప్పలు, ఇప్పటికి కూడా వడ్లు జోకే భాగ్యం కలగట్లేదని కనీసం మ్యాచర్ వచ్చాయా లేదా అని చూసుకునే నాథుడే కరువయ్యాడు, గత 15 రోజుల నుండి ఎలిగేడు మండల్, ముప్పిరితోట గ్రామంలో ఉన్న ఐకెపి వడ్ల కొనుగోలు సెంటర్ ఇన్చార్జి అయిన వ్యక్తి కనీసం వడ్ల ముఖమైన చూడట్లేదని రైతు ఆవేదన వ్యక్తం చేస్తున్నాడు. రైతు శ్రీనివాస్ మాట్లాడుతూ అప్పుడేమో దళారుల చుట్టూ తిరిగి మా వడ్లు కొనండి అని తిరిగాము, ఇప్పుడేమో అధికారుల చుట్టూ తిరుగుతున్నాము. ఆరుగాలం కష్టం చేసి పండించిన వారి ధాన్యాన్ని కొనుగోలు కేంద్రం వద్దకు తీసుకు వచ్చాము కానీ మరోవైపు అకాల వర్షంతో మేము ఆగమైపోతున్నాము అంటూ ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి మొలకలు వచ్చిన మా వడ్లను వెంటనే అధికారులు స్పందించి కొనుగోలు చేయాలని రైతులను ఇబ్బంది పడకుండా చూసుకోవాల్సిన బాధ్యత అధికారులదే అని కోరారు.

## నేడు వనపర్తి జిల్లా కేంద్రంలో తిరంగా ర్యాలీ



వనపర్తి జిల్లా ప్రతినిధి మే 24 తెలంగాణ పత్రిక: వనపర్తి జిల్లా కేందంలో తిరంగా ర్యాలీ పాకిస్తాన్ టెర్రరిస్టులు జమ్మూ కాశ్మీర్ రాష్ట్రం పెహల్గాంలో జరిపిన మారణకాండకు ప్రతీకారంగా భారత రక్షణ దళాలు నిర్వహించిన ఆపరేషన్ సింధూర్ సైనిక చర్య విజయవంతమైన సందర్భంగా దేశ సైనికులకు మద్దతుగా నేడు వనపర్తి జిల్లా కేంద్రంలో భారతీయ జనతా పార్టీ జిల్లా అధ్యక్షులు డి.నారాయణ ఆధ్వర్యంలో ఆదివారం సాయంత్రం 4:00 గంటలకు ప్రారంభమయ్యే తిరంగా ర్యాలీకీ ముఖ్యఅతిథిగా ఆర్మూర్ శాసనసభ్యులు పైడి రాకేష్ రెడ్డి హాజరుకానున్నారని కావున భారతీయ జనతా పార్టీ శ్రేణులు సానుభూతిపరులు వర్తక వాణిజ్య సంఘాలు కుల సంఘాలు ప్రజా సంఘాలు విద్యార్థి యువజన సంఘాలు తిరంగా ర్యాలీలో పాల్గొని భారతదేశ సైనికులకు మద్దతుగా నిలబడి ఐక్యతను చాటి చెప్పాలని తిరంగా ర్యాలీ జిల్లా కన్వీనర్ పెద్దిరాజు కోకోన్వీనర్ కదిరే మధు తెలియజేశారు.

# సంపాదకీయం

## నాలుగేళ్ల 'అగ్నిపథ్' ఎవరి కోసం? -

భారత్‌కు ఏడు పొరుగు దేశాలతో భూ, సముద్ర సరిహద్దులున్నాయి. ఇవి వరుసగా 14,868 కిమీ, 7,000 కిమీ (మొత్తం 21,868 కిమీ). ఒక్క బంగ్లాదేశ్‌తోనే 4,026 కిమీ భూ సరిహద్దు ఉంది. వీటిలో చాలా వరకు కంచె గాని, బి.ఎస్.ఎఫ్ పహారా గాని లేదు. ఇక, పాకిస్తాన్‌తో 3,323 కిమీ సరిహద్దు ఉంది. భారత్‌కు పొరుగు దేశాలతో సత్సంబంధాలనేవి గతానికి సంబంధించినవి. సోవియట్ రష్యా పతనం తర్వాత, యుద్ధ పరిస్థితిలో భారత్‌కు ప్రత్యక్షంగా అండగా నిలిచే దేశం ప్రపంచంలో మరేదీ లేదు. పైగా దేశంలో సైన్యం వినియోగం పెరుగుతోంది! అంతే కాదు. త్రివిధ దళాలు ఒకేసారి యుద్ధంలో పాల్గొనడం అసాధ్యం. ఈ పరిస్థితుల్లో, సైన్యాన్ని బలహీనపరిచే ఒక ప్రాజెక్టును ప్రభుత్వం చేపట్టడం చాలా ప్రమాదకరం. ఈ చర్యను ఖండించాలి కూడా. భారత ఆర్మీ 12 లక్షల మంది సైనికులతో ప్రపంచంలోనే రెండవ అతి పెద్ద సైనిక దళం. ప్రతి సంవత్సరం 55,000 మంది సైనిక సిబ్బంది పదవీ విరమణ చేస్తున్నారు. ప్రతి సంవత్సరం సగటున 60,000 మంది సైన్యంలోకి నియమితులవుతున్నారు. దేశంలోనే అతి పెద్ద ఉద్యోగ సంస్థ సైన్యం. భారత సైనికుల శారీరక, మానసిక బలం, వృత్తి నైపుణ్యాలు, క్రమశిక్షణ, సామర్థ్యం, దేశభక్తి, త్యాగాలు ప్రపంచవ్యాప్తంగా ప్రశంసలు పొందుతున్నాయి. దీనికి కారణం అధిక–నాణ్యత, దీర్ఘకాలిక సైనిక శిక్షణా పద్ధతులు. ఆర్మీ లోని ఒక్కో సైనికుడు ఏడు సంవత్సరాల పాటు అత్యంత కఠినమైన శిక్షణ పొందుతాడు. శిక్షణలో విజయం సాధించిన వారిని యుద్ధ భూమిలో సైనికులకు సహాయకులుగా నియమిస్తారు. అక్కడ అవసరమైన అనుభవాన్ని గడించడా నికి సైనికులను సహాయకులుగా నియమిస్తారు. అప్పుడు వారు నేరుగా యుద్ధంలో పాల్గొనవచ్చు. సైనికులకు ఇటువంటి సుదీర్ఘ శిక్షణ ఇవ్వడమనేది చాలా సాధారణమైన విషయం. 15 సంవత్సరాలపాటు సైన్యంలో సేవ చేసిన ఒక సైనికుడు ఉద్యోగ విరమణ చేసినప్పుడు%౯%7 సంవత్సరాల శిక్షణతో కూడిన 15 సంవత్సరాల పని అనుభవమున్న సైనికుడిని ఆర్మీ కోల్పోతుంది. కఠోరమైన వ్యాయామం, క్రమశిక్షణ, సమతుల ఆహారం, అనుకూలమైన పని వాతావరణం, ఐక్యతా భావం, దేశం కోసం పని చేయాలనే మక్కువ వంటివన్నీ పౌర సమాజంలోని తోటివారితో పోలిస్తే రిటైర్మెంట్ సమయంలో ఆర్మీ జవాన్ శారీరక, మానసిక ఆరోగ్యంతో చురుకుగా వుంటాడు. 32 నుంచి 36 ఏళ్ల మధ్య సైనిక సిబ్బంది ఉద్యోగ విరమణ చేయాలనే నియమాన్ని దేశ తొలి రక్షణ దళాధిపతి, దివంగత బిపిన్ రావత్ వ్యతిరేకించారు. వీరిలా నైపుణ్యం, క్రమశిక్షణ కలిగిన మానవ వనరులను మరో 15 సంవత్సరాలు ఉపయోగించడం ఆర్మీకి ఎంతో ప్రయోజనకరమని ఆయన విశ్వసించారు. 62 సంవత్సరాల వయస్సులో ఉన్న ఒక సైనిక అధికారి ఆశించిన సామర్థ్యం, నాణ్యత, వేగంతో సేవలను అందించగలిగినప్పుడు%౯%32–36 సంవత్సరాల మధ్య వయస్సుగల జవాన్ ఏ కారణం చేత ఆవిధంగా పనిచేయలేడనే ప్రశ్నను ఆయన లేవనెత్తారు. సైనిక సిబ్బంది ఉద్యోగ విరమణ వయస్సును 58 సంవత్సరాలకు పెంచాలని ఆయన ప్రభుత్వానికి లిఖితపూర్వక ప్రతిపాదనను సమర్పించారు. అయితే, సైనికుల రిటైర్మెంట్ వయస్సు, సైన్యం సగటు వయస్సు ఎంత ఉండాలనే దానిపై సైన్యంలో భిన్నాభిప్రాయాలు ఉన్నాయి. యుద్ధం ప్రజలకు హాని కలిగిస్తుంది. ఈ ప్రపంచం యుద్ధం నుండి విముక్తి పొందితే మంచిది. ప్రపంచంలో యుద్ధానికి, సైన్యానికి ఖర్చు చేసే భారీ మొత్తాన్ని ప్రజా సంక్షేమం కోసం ఉపయోగించినట్లయితే ప్రపంచ ముఖచిత్రమే మారిపోతుంది. కానీ దాడి, దురాక్రమణ, యుద్ధం నిజమైనప్పుడు, దేశ ప్రయోజనాల కోసం సైన్యానికి డబ్బు కేటాయించేందుకు ఏ దేశమూ ఏమాత్రం వెనుకాడదు. సైన్యం సగటు వయస్సు తగ్గింపును, సైన్యం మీద చేసే ఖర్చు తగ్గింపును కారణంగా చూపించిన మోడీ ప్రభుత్వం%౯%2022 నుండి 'లెఫ్టినెంట్' స్థాయి కంటే దిగువన ఉన్న అన్ని శాశ్వత పోస్టులకూ నియామకాలను నిలిపివేసింది. 'అగ్నిపథ్' ద్వారా మాత్రమే సైనిక నియామకాలు చేపట్టాలని నిర్ణయించింది. వాస్తవం ఏమిటంటే%౯%సైన్యానికి, దేశ ప్రయోజనాలకు విరుద్ధంగా ఉన్న ఈ అగ్నిపథ్ ప్రాజెక్టును ఉపసంహరించు కోవాలని, సైన్యంలో భారీ ఖాళీలను భర్తీ చేయాలని డిమాండ్ చేస్తూ, వ్యక్తిగతంగా లేదా సమిష్టిగా ఒక ప్రజా ఉద్యమాన్ని నిర్మించడానికి%౯%వామపక్షాలు మినహా ఏ బిజెపి యేతర పార్టీ కూడా చొరవ తీసుకోలేదు. 17 నుండి 21 సంవత్సరాల మధ్య వయస్సుగల యువకులను 'అగ్నివీర్ ప్రాజెక్ట్' కింద 4 సంవత్సరాల పాటు సైన్యంలో నియమించుకుంటారు. ఏటా 46,000 మంది అగ్నివీర్ సిబ్బందిని నియమిస్తారు. వీరిలో 75 శాతం మంది (34,500) 4 సంవత్సరాల తర్వాత 25 సంవత్సరాల వయస్సులో రిటైర్ అవుతారు. మిగిలిన 25 శాతం మంది (11,500) 4 సంవత్సరాల తర్వాత శాశ్వత సైనిక సిబ్బందిగా నియమితులవుతారు. ఇతర శాశ్వత నియామకాలేవీ ఉండవు. మొదటిది–2019 జనవరి 1 నాటికి, సైన్యంలో 1,04,653 ఖాళీలు ఉన్నాయి. 2019 నుండి 2023 వరకు నాలుగు సంవత్సరాలలో శాశ్వత నియామకాలు జరగలేదు. 2025 వరకు శాశ్వత నియామకాలు ఉండవు. సంవత్సరానికి సగటున 55,000 ఉద్యోగ విరమణలతో 2026 జనవరి 1 నాటికి సైన్యంలో (1,04,653 ం 55,000 7) 4,89,653 ఖాళీలు ఉంటాయి. 12 లక్షల మంది సైనికుల స్థానంలో 7 లక్షల మంది సైనికులు ఎంత పని చేయగలరు? అత్యవసర సమయాల్లో సైన్యానికి సహాయం చేయగల సెంట్రల్ సివిల్ డిఫెన్స్ ఫోర్స్‌లో 2022 జనవరి1 నాటికి 2,50,000 ఖాళీలు ఉన్నాయి. సైన్యంలో ఇంత పెద్ద సంఖ్యలో ఖాళీలున్న సమయంలో ఒకవేళ యుద్ధాన్ని ఎదుర్కోవాల్సి వస్తే! పౌర రక్షణ మాటేమిటి? దేశం ఇబ్బందుల్లో పడుతుందని ప్రత్యేకంగా చెప్పనవసరం లేదు. రెండవది–2026 నుండి ఏటా 11,500 మంది అగ్నివీర్‌లను శాశ్వత స్థానాలకు నియమిస్తారు. చాలా పెద్ద సంఖ్యలో సైనికులు ఉద్యోగ విరమణ చేస్తారు. కాబట్టి 2026 నుండి, ఈ 7 లక్షలుగా వున్న సైన్యం సంఖ్య ప్రతి సంవత్సరం తగ్గుతూనే ఉంటుంది. మూడవది–నాలుగు సంవత్సరాల అగ్నివీర్ లను 6 నెలల నామ్ కే వాస్తే శిక్షణ తర్వాత నేరుగా యుద్ధానికి పంపుతారు. ఏడేళ్ల శిక్షణ తర్వాత సైన్యానికి సహాయకులుగా వెళ్లడానికి%౯% కేవలం ఆరు మాసాల శిక్షణతో సైనికులకు సహాయకులుగా పంపడానికి ఎంత వ్యత్యాసం వుంటుంది? ఇది ప్రత్యామ్నాయం అవుతుందా? యుద్ధం జరిగే అవకాశం ఉన్న దేశాలు తమ దళాల సంఖ్యను పెంచడంతో పాటు శిక్షణా వ్యవధిని, నాణ్యతను నిరంతరం మెరుగు పరుస్తున్నాయి. యుద్ధ భూమిలో సైనిక శిక్షణ పొందిన శత్రు సైనికులతో పోటీ పడటానికి%౯%6 నెలల శిక్షణతో నాలుగేళ్ల కాంట్రాక్ట్ సైనికులు ఏ మంత్రదండాన్ని ఉపయోగిస్తారు? నాల్గవది–2026 నుండి ఏటా 60,000 మందికి బదులుగా 11,500 మంది అగ్నిమాపక సిబ్బందిని శాశ్వత స్థానాలకు నియమిస్తారు. అంటే ఏటా 48,500 శాశ్వత నియామకాలకు అవకాశం తగ్గిపోతుంది. దేశ జనాభాలో 50 శాతం 24 ఏళ్ల లోపువారు. 65 శాతం మంది 35 ఏళ్ల లోపువారు. జనాభా సగటు వయస్సు 27.5 సంవత్సరాలు. స్వాతంత్ర్యం వచ్చినప్పటి నుండి చూసినట్లయితే ప్రస్తుతం దేశంలో నిరుద్యోగం అత్యధిక స్థాయిలో ఉంది. ప్రభుత్వ, ప్రైవేట్ రంగ ఉపాధి దాదాపు సున్నా. ప్రభుత్వం సంవత్సరానికి ఉద్యోగ అవకాశాల సంఖ్యను 45,500కు తగ్గించడం ద్వారా నిరుద్యోగుల సంఖ్యను పెంచింది. ఇది ఉద్యోగార్థులను నిరాశపరిచింది. ఐదవది–నాలుగేళ్ల తర్వాత రిటైర్ అయిన అగ్నివీర్ లకు ఎటువంటి పెన్షన్ లభించదు.

## నూతన డ్రైనేజీ పనులకు శంకుస్థాపన చేసిన శేరిలింగంపల్లి కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్







శేర్లింగంపల్లి నియోజకవర్గం తెలంగాణ పత్రిక మే 24 :డ్రైనేజీ సమస్యలకు శాశ్వత పరిష్కారాన్నందించే దిశగా పనులు చేపడుతున్నట్లు కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్ అన్నారు. శేరిలింగంపల్లి డివిజన్ లోగల శిల్పావ్యాలీ లో రూ. కోటి అరవై లక్షల రూపాయల అంచనా వ్యయంతో నూతనంగా చేపట్టబోయే 300 ఎంఎం దయా ఆర్ సి సి ఎన్ పి3 క్లాస్ సేవర్ లైన్ డ్రైనేజీ పనులను శేరిలింగంపల్లి శాసనసభ్యులు, పీఏసీ ఛైర్మన్ అరేఖపూడి గాంధీ తో కలిసి శంకుస్థాపన చేసిన శేరిలింగంపల్లి కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్ . ఈ సందర్భంగా మాట్లాడుతూ.భవిష్యత్తులో డ్రైనేజీ సమస్యలు పునరావృతమవ్వకుండా తీసుకోవాల్సిన జాగ్రత్త చర్యలపై సంబంధిత అధికారులతో చర్చించి నూతన యూజీడీ లైన్ల నిర్మాణ పనులు చేపడుతున్నట్లు తెలిపారు. స్థానిక ప్రజలకు ఇబ్బంది కలగకుండా డ్రైనేజీ పనులను పూర్తి చేయాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో గచ్చిబౌలి డివిజన్ కార్పొరేటర్ గంగాధర్ రెడ్డి, హెచ్ ఎం డబ్ల్యూ ఎస్ ఎస్ బి, డి జి ఎం , మేనేజర్, డివిజన్ అధ్యక్షులు రాజు యాదవ్, గోపినగర్ బస్తీ అధ్యక్షులు గోపాల్ యాదవ్, సత్యనారాయణ, శిల్పా వ్యాలీ మేనేజింగ్ కమిటీ ప్రెసిడెంట్ సిధార్థ రెడ్డి, వైస్ ప్రెసిడెంట్ స్వాతి రెడ్డి, సెక్రటరీ భవాని, జాయింట్ సెక్రటరీ శివ రెడ్డి, ట్రెజరర్ విజయ, ఎగ్జిక్యూటివ్ మెంబర్స్ పద్మావతి, రమాకాంత్, సూర్యనారాయణ, గోవర్ధన్ రెడ్డి, అంకమ్మ చౌదరి, శ్రీకర్ రెడ్డి, శివ, విష్ణువర్ధన్, చిరంజీవి, సెంట్రల్ పార్క్ ఫేస్– 2 జనరల్ సెక్రటరీ వేణుగోపాల్, స్ప్రింగ్ వ్యాలీ ప్రెసిడెంట్ సాయి, కృష్ణ మూర్తి, మల్లేష్ యాదవ్, శశాంక్ స్థానికవాసులు తదితరులు పాల్గొన్నారు.

## గ్రామ పాలన అధికారి పరీక్షలు వ్రాసే అభ్యర్థులు హాల్ టికెట్ పై కలర్ పాస్ ఫోటో తప్పనిసరిగా అతికించాలి

### జిల్లా కలెక్టర్ హనుమంతరావు



యాదాద్రి భువనగిరి జిల్లా ప్రతినిధి మే 24 (తెలంగాణ పత్రిక):గ్రామ పాలన అధికారి పరీక్షలు వ్రాసే అభ్యర్థులు హాల్ టికెట్ పై కలర్ పాస్ ఫోటో ను తప్పనిసరిగా అతికించాలని జిల్లా కలెక్టర్ హనుమంతరావు తెలిపారు. శనివారం కలెక్టర్ కార్యాలయంలో మే, 25 వ తేదీ న భువనగిరి పట్టణంలోని వెన్నెల కాలేజీ లో నిర్వహించే గ్రామ పాలన అధికారి పరీక్షల నిర్వహణ పై సంబంధిత అధికారులతో అదనపు కలెక్టర్ వీరారెడ్డి తో కలిసి కలెక్టర్ సమీక్షించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ...గ్రామ పాలన అధికారి పరీక్షలు వ్రాసే అభ్యర్థులు హాల్ టికెట్ పై కలర్ పాస్ ఫోటో ను అతికించాలని, ఫోటో పై తాను పని చేస్తున్న డిపార్ట్మెంట్ కంట్రోల్ అధికారి ధ్రువీకరణ సంతకం తప్పనిసరిగా తీసుకోవాలన్నారు. అదే రకమైన మరొక కలర్ పాస్ ఫోటో ను వెంట తెచ్చుకోవాలని, అదే విధంగా ఆధార్ కార్డ్ ను తెచ్చుకోవాలని అభ్యర్థులకు సూచించారు. పరీక్ష వ్రాసే అభ్యర్థులు బ్లూ బాల్ పెన్ లేక బ్లాక్ బాల్ పెన్ గాని వెంట తెచ్చుకోవాలన్నారు. ఆదివారం ఉదయం 10.30 నుంచి 1.30 వరకు నిర్వహించబడు తుందన్నందున అభ్యర్థులు ఉదయం 9గంటల కే పరీక్ష కేంద్రం చేరుకోవాలని,10 గంటలకు గేటు మూసి వేయడం జరుగుతుందని, 10 గంటల తర్వాత ఒక్క నిమిషం ఆలస్యమైనా పరీక్షా కేంద్రం లోపలికి అనుమతించడం జరగదని కలెక్టర్ స్పష్టం చేశారు. పరీక్షా కేంద్రాలలో మౌలిక వసతులను కల్పించాలన్నారు. అభ్యర్థులు తమ వెంట సెల్ ఫోన్, క్యాలిక్యులేటర్, గడియారం, వంటి తదితర ఎలక్ట్రానిక్ వస్తువులు తీసుకు రాకూడదని తెలియజేశారు. పరీక్షా కేంద్రం పరిధిలో సెక్షన్ 163 బి.ఎన్.ఎస్.ఎస్. యాక్ట్ ప్రకారం నిషేధిత ఆజ్ఞలు అమలులో ఉంటాయని,పరీక్షా కేంద్రానికి సమీపంలో ఉన్నటువంటి జిరాక్స్ షాపులు పరీక్షల సమయంలో మూసివేసే విధంగా అధికారులు చర్యలు తీసుకోవాలన్నారు. అభ్యర్థుల హాజరు నమోదు చేసి వెంటనే నివేదిక అందించాలని అధికారులకు సూచించారు. ఈ సమీక్ష సమావేశంలో ఆర్డీఓ కృష్ణారెడ్డి వెన్నెల కళాశాల ప్రిన్సిపల్ సిహెచ్ వరప్రసాద్ డిటిఓ సంపూర్ణ,జూనియర్ కళాశాల ప్రిన్సిపల్ శ్రీనివాసరెడ్డి ప్రధానోపాధ్యాయులు రంగరాజన్,పోలీస్ శాఖ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## కొత్తగూడెం నియోజకవర్గం లో కాంగ్రెస్ పార్టీని బలహీనపరిచేందుకు కుట్ర

### - కాంగ్రెస్ పార్టీని అస్థిరం చేస్తే ఊరుకోం- పార్టీకి సంబంధం లేని వారితోనే రసాభాస

కొత్తగూడెం ఆర్ సి మే 24 (తెలంగాణ పత్రిక ) భద్రాద్రి కొత్తగూడెం జిల్లా. కొత్తగూడెం నియోజకవర్గంలో. కాంగ్రెస్ పార్టీని కొంతమంది. బస్టు పట్టించేందుకు. కుట్ర చేస్తున్నారు. మే 21వ తారీఖున జరిగిన. నియోజకవర్గ స్థాయి మీటింగ్కి. టీ పీసీసీ పరిశీలకులు. ప్రమోద్ కుమార్. శ్రావణ్ కుమార్ రెడ్డి. సమావేశానికి హాజరుకాగా. సమావేశానికి. ముందే ప్లాన్ చేసుకొని. గొడవలు సృష్టిస్తున్నారు. ఖబర్దార్. మీరు ఎలాంటి గొడవలు సృష్టించిన. ఇక్కడ చూస్తూ ఎవరు ఊరుకోరు. నిన్న గాక మొన్న పార్టీ లోకి వచ్చి. పార్టీని దిగజార్చే. ఊరుకునేది లేదు. పార్టీలోకి వచ్చి రాకముందే. మండల అధ్యక్షులు పదవులకు నామినేషన్ వేస్తున్నారు. మీరు ఏ పార్టీలో ఉంటారు వారికే తెలవదు. అలాంటి వారికి నామినేటి పోస్టు ఇచ్చి. పార్టీలో. కష్టపడే కార్యకర్తకు. సంశిష్టత స్థానం కల్పించాలని. కష్టపడ్డ కార్యకర్తకు. పదవులు దక్కాలని. రానున్న స్థానిక సంస్థ ఎన్నికల్లో. కాంగ్రెస్ పార్టీ. ఏ పార్టీతో పొత్తు లేకుండా ఒంటరిగానే పోటీ చేస్తది. ఈ జిల్లాలో పోదాం వీరయ్య నాయకత్వంలో. కాంగ్రెస్ పార్టీ. విజయపథంలో ముందుండి



నడుం నడిపించుటకు. కంకణ కట్టుకొని పనిచేస్తున్న. అడవి శాఖ కార్పొరేషన్ చైర్మన్. ఈ జిల్లా కాంగ్రెస్ శ్రేణులు. ఆయన నాయకత్వంలో పనిచేయటానికి. సిద్ధంగా ఉన్నారు. ఈ జిల్లాలో డిసిసి అధ్యక్షులుగా. పోదాం వీరయ్య ఉంటేనే పార్టీ సేస్కరంగా పనిచేస్తుందని. వారు ఆశాభావం వ్యక్తం చేశారు. రానున్న. మండల అధ్యక్షులు. ఏ ఒక్క గ్రూపు రాజకీయాలకు ఆదర్శం కాకుండా. పార్టీ శ్రేయస్కర్ కే పని చేయాలని. పార్టీ ఏ పిలుపునిచ్చిన. తూచా తప్పకుండా. ప్రజా ప్రభుత్వం ప్రవేశపెట్టిన 6 గ్యారంటీలో భాగంగా. ప్రజలకు చేరువే విధంగా. పనిచేయాలని. అలాంటి వ్యక్తులకి. పార్టీ పదవి ఇవ్వాలని. నిన్నగాక మొన్న పార్టీలో వచ్చిన వారికి. పదవేల కట్టబెట్టి. నిక్కర్ సేన కాంగ్రెస్ కార్యకర్తలు అన్యాయం జరగకుండా. పార్టీ పునరాలోచించి. పార్టీలో అధికారం లేకపోయినా. ఉన్న. పార్టీలో పని చేసే వ్యక్తికి. పదవిని ఇవ్వాలని. ఈ సభ ముఖంగా వేడుకుంటున్నాము.

## పాలిసెట్ లో నంగునూరు విద్యార్థి ప్రతిభ -రాష్ట్రస్థాయిలో 66వ ర్యాంక్ సాధించిన లిఖిత్ రెడ్డి

నంగునూరు, మే 24 (తెలంగాణ పత్రిక): సిద్దిపేట జిల్లా నంగునూరు మండలం కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థి గడ్డం లిఖిత్ రెడ్డి టీజీ పాలిసెట్ లో రాష్ట్ర స్థాయిలో 66 వ ర్యాంకు, సిద్దిపేట జిల్లా స్థాయిలో మొదటి ర్యాంకు సాధించాడు. టీజీ పాలిసెట్ (ఇంజనీరింగ్ స్ట్రీమ్)లో మొత్తం 120 మార్కులకు 115 మార్కులు సాధించాడు. గణితంలో 60 కి 58, భౌతిక శాస్త్రంలో 30 కి 30, రసాయనిక శాస్త్రంలో 30 కి 27 మార్కులు సాధించి రాష్ట్ర స్థాయిలో 66 వ ర్యాంకు సాధించాడు. నంగునూరు ఉన్నత పాఠశాలలో చదువుకున్న లిఖిత్ రెడ్డి గత నెల 30 వ తేదీన ప్రకటించిన ఫలితాల్లో 560 మార్కులు సాధించి ప్రతిభను చాటాడు. సిద్దిపేట జిల్లా ధూల్మిట్ట మండలం జాలపల్లి గ్రామానికి చెందిన చిన్నకారు రైతు దంపతులు అయిన గడ్డం నవనీత, సంజీవ రెడ్డిలకుమారుడు లిఖిత్ రెడ్డి జాలపల్లి లోని మండల పరిషత్ ప్రాథమికోన్నత పాఠశాలలో ఒకటవ తరగతి నుంచి ఏడో తరగతి వరకు చదివించారు. ఎనిమిదవ తరగతికి నంగునూరులోని ఉన్నత పాఠశాలలో చేర్చారు. తల్లిదండ్రులు తమను చదివించేందుకు పడుతున్న శ్రమను గుర్తించిన లిఖిత్ రెడ్డి పాఠశాలలో శ్రద్ధగా చదువుతూ పలువురికి ఆదర్శంగా నిలిచాడు. క్రమశిక్ష పాటిస్తూ ఎప్పటికప్పుడూ చదువులో తలెత్తే అనుమానాలను నివృత్తి చేసుకుని తన ప్రతిభను మెరుగు పరుచుకునే వాడు. పాఠశాల వదిలి పెట్టగానే ఇంటికి వచ్చి తల్లిదండ్రులకు వ్యవసాయ పనుల్లో సాయం చేసేవాడు. నంగునూరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో పదో తరగతిలో తెలంగాణ గణిత ఫోరం నిర్వహించిన గణిత ప్రతిభా పరీక్షలో పాఠశాల, మండల, జిల్లా స్థాయిలలో గడ్డం లిఖిత్ రెడ్డి ప్రతిభను కనబరిచి రాష్ట్ర స్థాయికి ఎంపికయ్యాడు. పాఠశాల స్థాయి, మండల స్థాయిలలో నిర్వహించిన గణిత ప్రతిభా పరీక్షలో మొదటి స్థానాన్ని సాధించాడు. గత మార్చి నెలలో జరిగిన పదవ తరగతి పరీక్షలు రాసిన లిఖిత్ రెడ్డి ప్రతిభను కనబర్చి. తెలుగులో 94, హిందీలో 93, ఆంగ్లంలో 97, గణితంలో 95, సైన్స్ లో



89, సాంఘిక శాస్త్రంలో 92 మార్కులు కలిపి మొత్తం 560 మార్కులు సాధించాడు. రాష్ట్రంలో గురుకుల కళాశాలలో ప్రవేశం కోసం నిర్వహించే టీజీఆర్జేసీ ప్రవేశ పరీక్షకు దరఖాస్తు చేసుకున్నాడు. ఈ పరీక్ష రాసిన లిఖిత్ రెడ్డి మొత్తం 150 మార్కులకు 107 మార్కులను సాధించాడు. దీంతో టీజీఆర్జేసీ ప్రవేశ పరీక్షలో రాష్ట్రస్థాయి లో 114వ ర్యాంకు సాధించాడు. తాజాగా శనివారం ప్రకటించిన పాలిసెట్ పరీక్షలో 120 మార్కులకు 115 మార్కులు సాధించి రాష్ట్రస్థాయిలో 66 వ ర్యాంకు సాధించాడు. ఈ సందర్భంగా లిఖిత్ రెడ్డి మాట్లాడుతూ భవిష్యత్తులో కంప్యూటర్ కోర్సు చదివి సాఫ్ట్వేర్ ఇంజనీరింగ్ రంగంలో ఉన్నత స్థానానికి ఎదగాలనేది తన లక్ష్యం అని లిఖిత్ రెడ్డి వివరించారు. పదవ తరగతిలో 560 మార్కులు పొంది మండల టాపర్ గా నిలవడమే కాక, టీజీఆర్జేసీ ప్రవేశ పరీక్షలో రాష్ట్రస్థాయిలో 114 వ ర్యాంకు, పాలిసెట్ లో రాష్ట్ర స్థాయిలో 66వ ర్యాంకు సాధించిన లిఖిత్ రెడ్డిని, అతని తల్లిదండ్రులను నంగునూరు ఉన్నత పాఠశాల హెచ్.ఎం. గొట్టిపర్తి రామస్వామి గౌడ్, ఉపాధ్యాయులు దుబ్బుడు రవీందర్ రెడ్డి, గిరి తిరుపతి, వై. రాంగోపాల్ రెడ్డి, రాజు, వంశీకృష్ణ, రాజమౌళి, సీఆర్పీ దాసరి పెంటయ్య తదితరులు అభినందించారు.

## తెలంగాణ టిపిసిసి సోషల్ మీడియా రాష్ట్ర కార్యదర్శి వీరాపురం రామలక్ష్మణ్ కుటుంబాన్ని పరామర్శించిన జారే ఆదినారాయణ



కొత్తగూడెం ఆర్ సి మే 24 (తెలంగాణ పత్రిక ) భద్రాద్రి కొత్తగూడెం జిల్లా. సుజాతనగర్ గ్రామంలో ఈరోజు మధ్యాహ్నం తెలంగాణ కాంగ్రెస్ సోషల్ మీడియా రాష్ట్ర కార్యదర్శి,ఖమ్మం పార్లమెంట్ సోషల్ మీడియా ఇంచార్జ్,చంద్రుగొండ మండల జై బాపు జై భీమ్ జై సంవిధాన్ కోఆర్డినేటర్ వీరాపురం రామలక్ష్మణ్ రావు, నాన్న. వెంకటేశ్వర్లు, అనారోగ్యంతో ఇటీవల మరణించారని తెలుసుకుని వారి నివాసంలో వెంకటేశ్వర్లు, చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించి రామలక్ష్మణ్ రావు, కుటుంబాన్ని పరామర్శించిన అశ్వారావుపేట నియోజకవర్గ శాసనసభ్యులు జారె ఆదినారాయణ. వారితోపాటు. కొత్తగూడెం నియోజకవర్గం సేవాదళ్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పూరేటి నరేష్ తదితరులు పాల్గొన్నారు.

## ఆపరేషన్ సిందూర్‌తో భారత దేశ ఖ్యాతి పెరిగింది










శేర్లింగంపల్లి నియోజకవర్గం తెలంగాణ పత్రిక మే 24 :ఆపరేషన్ సిందూరితో భారత సైన్యం చూపెట్టిన పరాక్రమాన్ని, ధైర్య సాహసాలను కీర్తిస్తూ. భారత సైనిక చర్య విజయానికి మద్దతుగా సిటిజన్ ఫర్ నేషనల్ సెక్యూరిటి శేరిలింగంపల్లి అసెంబ్లీ ఆధ్వర్యంలో మియాపూర్ శివాలయం నుండి ప్రారంభమై మైత్రీనగర్ స్వామి వివేకానంద విగ్రహం వరుకు పెద్ద ఎత్తున 'తిరంగా యాత్ర' కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ యాత్ర ద్వారా దేశభక్తిని, సైనికుల పట్ల గౌరవాన్ని, ప్రజల ఐక్యతను మరింత బలోపేతం చేయాలనే సందేశం ఇచ్చారు. ఈ కార్యక్రమానికి సినీ నటులు,వివిధ సంఘాల నాయకులు, వ్యాపారవేత్తలు,బిల్డర్లు,న్యాయ వాదులు, వైద్యులు మరియు అనేక సంస్థలతో కలిసి బీజేపీ హాఫీజ్ పేట్ డివిజన్ కంటెస్టడ్ కార్పొరేటర్ బీజేపీ రాష్ట్ర ఓబీసీ మోర్చా కార్యవర్గ సభ్యులు బోయిని అనూష మహేష్ యాదవ్ పాల్గొనడం జరిగింది.

## ఘనంగా ఇల్లందకుంట దేవస్థాన ధర్మకర్త మధుకర్ రెడ్డి జన్మదిన వేడుకలు



వీణవంక ప్రతినిధి,మే24( తెలంగాణ పత్రిక):శ్రీ సీతారామచంద్రస్వామి దేవస్థానం ధర్మకర్త వీణవంక మండల కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు జున్నుతుల మధుకర్ రెడ్డి 43వ జన్మదిన వేడుకలు వీణవంక మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఎక్కటి రఘుపాల్ రెడ్డి, మాజీ అధ్యక్షులు ఎండీ సాహెబ్ హుస్సేన్ ఆధ్వర్యంలో కేక్ కట్ చేసి స్వీట్స్ పండ్లు పంపిణీ కార్యక్రమం ఘనంగా నిర్వహించడం జరిగింది. అనంతరం రఘుపాల్ రెడ్డి ఎండి సాహెబ్ హుస్సేన్ లు మాట్లాడుతూ..... ఒక కార్యకర్త స్థాయి నుండి ధర్మకర్త గా ఎదిగి మునుముందు మరెన్నో పదవులను అలంకరించాలని వారు ఇలాంటి పుట్టినరోజులు మరెన్నో జరుపుకోవాలని ఆ భగవంతుడు నిండు నూరేళ్లు ఆయురారోగ్యాలతో ఉంచాలని వీణవంక మండల కాంగ్రెస్ పార్టీ పక్షాన కోరుకుంటున్నామన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు ఎక్కటి రఘుపాల్ రెడ్డి, మాజీ అధ్యక్షులు ఎండీ సాహెబ్ హుస్సేన్,గంగాడి రాజిరెడ్డి, మాజీ సర్పంచ్ లు చిన్నాల అయిలయ్య, కర్ర తిరుపతి రెడ్డి, డైరెక్టర్ మాదాసు సునీల్, నాయకులు ఈదునూరి పైడి కుమార్,ఒరేం శ్రీనివాస్, ఉయ్యాల నాగరాజు,కర్ర గురు,మర్రి సమ్మయ్య తదితరులు పాల్గొన్నారు.

## భార్యతో గొడవపడి క్షణిక ఆవేశంతో ఇంట్లో నుంచి వెళ్లిపోయిన మడే లక్ష్మయ్య

వెంకటాపురం( తెలంగాణ పత్రిక) మే 24 :ములుగు జిల్లా వెంకటాపురం మండలంలోని గ్రామానికి చెందిన మడే లక్ష్మయ్య %ం/శీ% లేటు రామయ్య, వయస్సు: 50 సం,,లు, కులం: %వా%–కోయ, వృత్తి: కూలీ, అనే వ్యక్తి నిత్యం మద్యం సేవిస్తూ ఇంటి పనులు పట్టించుకోకుండా తిరుగుతుండేవాడు. అతని భార్య మడే సీత తన భర్తతో మద్యం తాగవద్దని చెప్పినా కూడా వినకుండా మద్యం సేవిస్తూ ఉండేవాడు. ఆ క్రమంలోనే తేదీ: 01.05.2025 నాడు మద్యం మత్తులో మడే లక్ష్మయ్య తన భార్యతో గొడవపడి క్షణికావేశంలో ఇంటి నుండి వెళ్లి రాకపోవడంతో అతని భార్య మరియు బంధువులు అందరూ కలిసి ఇప్పటివరకు వెతికిన అతని జాడ దొరకలేదని అతని తమ్ముడైన మడే పాపారావు పోలీస్ స్టేషన్ కు వచ్చి ఫిర్యాదు ఇవ్వగా కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించడమైనది.

## సొసైటీ ఉపాధ్యక్షులు కాంపల్లి కనకేష్ లక్ష్మీ గణపతి వాస్తు హెూమం పూజల్లో పాల్గొన్న కొత్వాల దంపతులు



కొత్తగూడెం ఆర్ సి మే 24 (తెలంగాణ పత్రిక ) భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పాల్వంచ కో–ఆపరేటివ్ సొసైటీ ఉపాధ్యక్షులు కాంపెల్లి కనకేష్, ఇటీవల నూతనంగా నిర్మించిన గృహానికి గృహప్రవేశం జరిపారు. పాల్వంచ మున్సిపాలిటీ పరిధిలోని శ్రీనివాస కాలనీలో శనివారం సత్యనారాయణ స్వామి వారి వ్రతము,లక్ష్మీ గణపతి వాస్తు హెూమంలి వంటి పూజలు నిర్వహించారు. ఈ పూజా కార్యక్రమాల్లో,రాష్ట్ర మార్క్ ఫెడ్ మాజీ డైరెక్టర్ డీసీఎంఎస్ మాజీ చైర్మన్ కొత్వాల శ్రీనివాసరావు సతీమణి విమలాదేవి, దంపతులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా కనకేష్ ను,కొత్వాల, శాలువాతో సత్కరించారు. ఈ కార్యక్రమాల్లో కందుకూరి రాము, కాపర్తి వెంకటాచారి, ఉండేటి శాంతి వర్ధన్, మిరియాల కమలాకర్, పులి సత్యనారాయణ, దాసరి నాగేశ్వరరావు, ఆకుల ఆనంద్, కిరణ్, సమ్మయ్య తదితరులు పాల్గొన్నారు.

# 2024-25 సంవత్సరంలో పత్తి రైతుల దోపిడిపై సీసీఐ జిన్నింగ్ మిల్లులు వ్యవసాయ శాఖ అధికారుల పై రాష్ట్ర ప్రభుత్వం వేసిన కమిటీ త్వరగా నిగ్గు తేల్చాలి

## అఖిలభారత కిసాన్ ఫెడరేషన్ ఏఐకేఎఫ్ రాష్ట్ర కోశాధికారి జి చంద్రయ్య డిమాండ్

ఉమ్మడి వరంగల్ జిల్లా బ్యూరో (తెలంగాణ పత్రిక)2024 25 సంవత్సరంలో ములుగు జిల్లాలో పత్తి పండించిన రైతులను సిసిఐ కొనుగోలు కేంద్రాల్లో మద్దతు ధర రాకుండా ఎం.ఎస్.పి రేటు ?7400 నుండి 7500 వరకు కేంద్ర జౌళి శాఖ సీసీఐ కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేసింది ములుగు జిల్లాలో జిన్నింగ్ మిల్లులు వద్ద కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేసిన సిసిఐ రైతులను నిలువు దోపిడీ చేసింది నేరుగా రైతులు పత్తి తీసుకువస్తే అనేక కోరీలు పెట్టి తేమశాతం ఎక్కువ ఉన్నదని క్వాలిటీ లేదని ఇబ్బందులు పెట్టి ఖరీదు చేయకుండా వారు తీసుకొచ్చినటువంటి బండ్లను వెహికల్స్ లను రోజుల తరబడి అన్లోడ్ కాకుండా ఇబ్బందులకు గురి చేసినారు ఇబ్బందులను తట్టుకోలేక రైతులు సీసీఐ కొనుగోలు కేంద్రాల వద్దకు రైతులు అమ్ముకోవడానికి ఇబ్బంది పడ్డారు ప్రతిని అమ్ముకోలేకపోయినారు మధ్య దళారీలైన గ్రామాల్లో ప్రైవేటు వ్యాపారులను ప్రోత్సహించి మిల్లు యజమానులు వ్యవసాయ శాఖ అధికారులు సీసీఐ అధికారుల కుమ్మక్కై దళారులు గ్రామాల్లో ఇంటింటికి తిరిగి ఇంటి వద్దనే 6000 కింటాకు 6200 కింటాకు రెండు కిలోల కటింగ్ తో పెద్ద ఎత్తున రైతులను దోచుకున్నారు దళారులు తెచ్చిన ప్రత్తిని సీసీఐ అధికారులు ఎటువంటి కొర్రీలు పెట్టకుండా కొనుగోలు చేసినారు దీనికి ప్రతిఫలంగా ఎమ్మెస్పీ ధర 74 నుంచి 7500 కు రేటు పెట్టి సీసీ అధికారులు కొనుగోలు చేసినారు కమిషన్లకు ఆశపడి సీసీఐ అధికారులు వ్యవసాయ శాఖ అధికారులు కౌలు రైతుల పేరుతో ప్రతి అమ్ముకునే విధంగా అనుమతి పత్రాలను జారీ చేసిన వ్యవసాయక అధికారులు జిన్నింగు మిల్లు వ్యవసాయ శాఖ సీసీఐ ప్రైవేటు వ్యాపారులు కుమ్మక్కై పెద్ద ఎత్తున రైతులను దోచుకున్నారు ఆరుగాలం కష్టపడి ఎండనకా వాననకా చీడపీడల బెడద నుండి కూలి రేట్ల బాధ నుండి అనేక ఖర్చులను పెట్టి సేద్యం ఖర్చులు విపరీతంగా పెరిగి కష్టపడ్డ రైతుకు మార్కెట్లో అమ్ముకునేటప్పుడు ఈ విధంగా దోపిడి జరిగినందుకు పత్తి రైతు నిలువు దోపిడీ గురైనారు వ్యవసాయం చేయలేక చేసిన అప్పులు తీర్చలేక ఆత్మహత్యలు చేసుకుంటున్నారు కొంతమంది రైతులు పట్టణాలకు వెళ్లి కూలి పనులు చేసుకుంటున్నారు పత్తి రైతులు ఇంకో విధమైన దోపిడి కూడా ఎదుర్కొన్నారు తన పండించుకున్నటువంటి పంటను ఒక వెహికల్ లో కొనుగోలు కేంద్ర వద్దకు తీసుకు వచ్చినప్పుడు సీసీఐ అధికారులు కొనుగోలు చేసిన తర్వాత మిల్లు గోదాములో అన్లోడ్ సమయంలో పత్తి బాగాలేదని అన్లోడ్ చేయమని బండి రిటర్న్ తీసుకుపోవాలని పత్తి బాగా లేదని భయభ్రాంతులకు గురిచేసి లోడు కాంట వేసినటువంటి వేటును తగ్గించి ఒక వెహికల్ కు 50 కిలోలు డీసీఎం అయితే 100 కిలోలు 20 కి లోల బాట్లు వేసి తూకం తగ్గించి కాంట పట్టి రైతు చేతిలో పెట్టిన సంద ర్భాలు ఎన్నో ఉన్నాయి ఈ రకమైన దోపిడీ అరికట్టడంలో లేకపోవడం ఇష్టానుసారంగా రైతులు దగబడ్డారు



ఇంత దోపిడీ జరిగిందని వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు ఇంక్వియర్ కమిటీ వేసినారు ఆ కమిటీ పారదర్శకంగా విచారణ చేసి దోషులను కఠినంగా శిక్షించాలి అక్రమ సంపాదనకు అలవాటు పడ్డ అధికారులు జిన్నింగు మిల్లు యజమానులపై పీడీ యాక్ట్ పెట్టి తగిన చర్యలు తీసుకోవాలని 2025 26 సంవత్సరానికి పత్తి కొనుగోలు గోల్మాల్ జరగకుండా రాష్ట్ర ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తున్న. అఖిలభారత కిషన్ ఫెడరేషన్ ఏఐకేఎఫ్ రాష్ట్ర కోశాధికారి జి చంద్రయ్య

# శోభాయమానంగా శ్రీవారి వసంతోత్సవం

## - అంగరంగ వైభవంగా జరిగిన శ్రీ వేంకటేశ్వర స్వామి వారి నిత్య కళ్యాణోత్సవం



యాదాద్రి భువనగిరి జిల్లా ప్రతినిధి మే 24 (తెలంగాణ పత్రిక): అఖిలాండకోటి బ్రహ్మాండ నాయకుడైన స్వర్ణగిరి శ్రీ వేంకటేశ్వర స్వామి వారికి ప్రాతః కాలంలో అర్చక స్వాములు సుప్రభాత సేవను విశేషంగా నిర్వహించడం జరిగింది.సుప్రభాతసేవ అనంతరం శ్రీ మహాలక్ష్మి అమ్మవారు, ముప్పది మూడు కోట్ల దేవతలు కొలువుతీరినట్టి గోపృష్ట దర్శనాన్ని చేయించడం జరిగింది.5:45 నిమిషాలకు శ్రీ వేంకటేశ్వర స్వామివారికి నిత్యారాధన నిమిత్తం అర్చక స్వాములు వేదమంత్రోచ్ఛారణలతో సువర్ణ బిందె తీర్థమును బంగారుబావి నుండి తీసుకువచ్చారు.ఉదయం 6 గంటలకు అలంకార ప్రియుడైన స్వర్ణగిరి శ్రీ వేంకటేశ్వర స్వామి వారికి అర్చక స్వాములు మేళతాళ మృదంగ మంగళ ధ్వనుల మధ్య సుగంధ భరితమైన పుష్పమాలలతో తోమాల సేవను నయన మనోహరంగా నిర్వహించారుఉదయం 7 గంటలకు శ్రీ వేంకటేశ్వర స్వామి వారిని మని మయ శోభిత స్వర్ణాభరణాలతో పరిమళభరిత పుష్పమాలలతో శోభాయమానంగా అలంకరించి సహస్ర నామార్చన సేవను ఘనంగా నిర్వహించారు.ఉదయం స్వర్ణగిరి క్షేత్రంలో లోక కళ్యాణం కోసం అర్చక స్వాములు శ్రీ సుదర్శన నారసింహ హవనంను నిర్వహించారు.స్వర్ణగిరి శ్రీ వేంకటేశ్వర స్వామి వారి దివ్యక్షేత్రం లో శ్రీ అష్టలక్ష్మి మండపంలో శ్రీ పద్మావతి గోదాదేవి సమేత శ్రీ వేంకటేశ్వర స్వామి వారికి పంచామృతములు,పసుపు,సుగంధ ద్రవ్యాలతో వేదమంత్రోచ్ఛారణలతో వసంతోత్సవ సేవను శోభాయ మానంగా నిర్వహించడం జరిగింది. అనంతరం అర్చక స్వాములు కర్పూర మంగళహారతులు సమర్పించారు.ఉదయం 10:30 లకు విశ్వేశ్వరుడైన శ్రీ వేంకటేశ్వర స్వామి వారికి పట్టు పీతాంబరాలు ధరింపజేసి మరియు సుగంధ భరిత పుష్పమాలలతో అలంకరించి అర్చక స్వాములు స్వామివారి నిత్య కళ్యాణ మహెూత్సవాన్ని శ్రీవారి వైభవోత్సవ మండపంలో వేదమంత్రాలతో మంగళ ధ్వనుల మధ్య అంగరంగ వైభవంగా నిర్వహించారు.భక్తులు శ్రీ స్వామివారి కల్యాణ మహెూత్సవాన్ని తిలకించి ఆనంద పరవశులైనారు.ప్రతిరోజు స్వర్ణగిరి దివ్య క్షేత్రంలో అఖిలాండకోటి బ్రహ్మాండ నాయకుడి అన్న ప్రసాద వితరణలో భాగంగా ఈరోజు సుమారు 5000 మందికి పైగా భక్తులు నిత్యాన్న ప్రసాదాన్ని స్వీకరించారు.సాయంత్రం 6:30 కు ఆదిమధ్యాంతరహితుడైన స్వర్ణగిరి శ్రీ వేంకటేశ్వర స్వామి వారిని మాడవీధులలో శోభాయ మానంగా ఊరేగిస్తూ భక్తుల గోవింద నామస్మరణలతో మేళతాళ మృదంగ మంగళ ధ్వనుల మధ్య శ్రీ స్వామివారి తిరువీధి ఉత్సవ సేవను ఘనంగా నిర్వహించారు.తిరువీధి ఉత్సవ సేవ అనంతరం శ్రీ వేంకటేశ్వర స్వామి వారు దేదీప్యమానంగా వెలుగుతున్న సహస్రదీప కాంతుల మధ్య ఊయలలో ఆసీనులై భక్తులకు దర్శనమిచ్చారు.అర్చక స్వాములు వేదమంత్రోచ్ఛారణలతో శ్రీ స్వామివారిని అర్చించి కర్పూర మంగళహారతులు సమర్పించారు.భక్తులు నయనానందకరంగా శ్రీవారినీ దర్శించుకున్నారు.స్వర్ణగిరి శ్రీ వెంకటేశ్వర స్వామి వారి దివ్య క్షేత్రంలో శనివారం సందర్భంగా జల నారాయణ స్వామి వారికి మంగళహారతులు సమర్పించారు.స్వర్ణగిరి శ్రీ వేంకటేశ్వర స్వామి వారిని పలువురు ప్రముఖులు దర్శించుకున్నారు.



## మధిర లో పర్యటించిన రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి



(తెలంగాణ పత్రిక ప్రతినిధి ఖమ్మం జిల్లా మే 24). తెలంగాణ రాష్ట్ర రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి మధిర లో పర్యటించారు. పర్యటనలో భాగంగా మొదటిగా రెడ్డి గార్డెన్స్ నందు జరుగుతున్న కోట జయరాజు కుమార్తె డా.కోట వినూత్న, డా. వెంకట్ ల వివాహ వేడుకకు మరియు సాయి నగర్ కాలనీ నందు నల్లగట్ల సాయిప్రణీత్ వివాహ వేడుకకు మరియు కాలనీ నందు అఖిల్ వివాహ వేడుకకు హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించి వారికి నూతన వస్త్రాలను కానుకగా అందించారు. అనంతరం కాంగ్రెస్ పార్టీ నాయకులు యన్నం కోటేశ్వరరావు తండ్రి అనారోగ్యంతో ఉండగా వారిని పరామర్శించారు. ఈ కార్యక్రమాల్లో జిల్లా కాంగ్రెస్ పార్టీ నాయకులు డా.కోట రాంబాబు, దేవిశెట్టి రంగారావు, పాక్స్ చైర్మన్ కటికల సీతారామి రెడ్డి,సభ్యులు అమరవాది సత్యనారాయణరెడ్డి, వేమిరెడ్డి లక్ష్మారెడ్డి, ఎర్రగుంట రమేష్, బండి వెంకటేశ్వర్లు, లక్ష్మారెడ్డి, అక్కినపల్లి నాగేశ్వరరావు, చిలకా సత్యం, సోమ రవికాంత్, తమ్మిశెట్టి బాలకృష్ణ, నరసింహారావు, చిలకా రాజేంద్రప్రసాద్, గద్దల యశోద తదితరులు పాల్గొన్నారు

# పోక్సో చట్టం 12 పై ఉపాధ్యాయులకు అవగాహన



కొమరం భీం ఆసిఫాబాద్ ప్రతినిధి (తెలంగాణ పత్రిక): శిక్షణ ఉపాధ్యాయులకు శనివారం ఆశ్రమ ఉన్నత బాలికల పాఠశాలలో సంరక్షణ అధికారి బూర్ల మహేష్ ఆధ్వర్యంలో ఫోక్సో చట్టం 2012 పైన శిక్షణ ఇచ్చారు. ఈ సందర్భంగా పోక్సో చట్టంలోని అంశాలన్నింటినీ క్లుప్తంగా వివరించి చట్టం అమలులో వారి యొక్క బాధ్యత, రిపోర్టింగ్ విధానం గురించి జాతీయ బాలల హక్కుల కమిషన్ వెబ్సైట్లోనీ ఫోక్సో ఈబి బాక్స్ ద్వారా ఎలా ఫిర్యాదులను నమోదు చేయాలో వివరించారు. లైంగిక దాడులకు గురైనటువంటి బాలలను గుర్తించడానికి అనుసరించాల్సిన విధానాలను పిల్లల పట్ల నమ్మకంతో ఉన్నప్పుడే వారు తమ యొక్క ఇబ్బందులను ఉపాధ్యాయులకు తెలియజేయడానికి అవకాశం ఉంటుంది కాబట్టి వారికి నమ్మకం కలిగించి వారు ఎదుర్కొనే లైంగిక సమస్యలను సంబంధిత అధికారుల దృష్టికి లేదా చైల్డ్ హెల్ప్ లైన్ 1098 కు తెలియజేయడం ద్వారా వారి యొక్క సమస్యల పరిష్కారం, సంబంధిత వ్యక్తులపై కేసులు నమోదుకు అవకాశం ఉంటుందని తెలియజేశారు. ముఖ్యంగా పిల్లలను ఇంటా బయట పాఠశాలల్లో జరిగే లైంగిక వేధింపుల నుండి రక్షించేందుకు వారి వారిని స్వతంత్రులుగా తయారు చేసి వారికున్న సమస్యలను పరిష్కరించుకునేందుకు 1098 హెల్ప్ లైన్ ను వినియోగించుకునేల వారికి మెలుకువలు నేర్పించాలని ఉపాధ్యాయులకు సూచించారు. అదేవిధంగా బాల్య వివాహాల నిర్మూలనకు ఉపాధ్యాయులు తమ వంతు పాత్ర పోషించాలని ఎక్కడైనా బాల్యవివాహాలు జరుగుతున్నట్లు తెలిస్తే వెంటనే తమ దృష్టికి తీసుకురావాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో చైల్డ్ హెల్ప్ లైన్ కోఆర్డినేటర్ ప్రవీణ్ కుమార్, వెంకటేశ్వర్లు పాల్గొన్నారు

# రాహుల్ గాంధీ ఆశయ సాధనకు కృషి చేద్దాం

## - యువజన కాంగ్రెస్ జాతీయ అధ్యక్షులు ఉదయ్ భాను చిబ్ - వైట్ టీ షర్ట్ శిక్షణ శిబిరంలో పాల్గొన్న, భద్రాద్రి జిల్లా అధ్యక్షులు చీకటి కార్తీక్

కొత్తగూడెం ఆర్ సి మే 24 (తెలంగాణ పత్రిక ) కొత్తగూడెం. తెలంగాణ రాష్ట్ర యువజన కాంగ్రెస్ అధ్యక్షులు జక్కిడి శివ చరణ్ రెడ్డి ఆధ్వర్యంలో మేడ్చల్ మల్కాజ్ గిరి జిల్లా కీసర బాలవికాస కేంద్రంలో నిర్వహిస్తున్న వైట్ టీ షర్ట్ 3రోజుల శిక్షణ శిబిరం ముగిసింది. ముగింపు రోజు ముఖ్య అతిథులుగా పాల్గొన్న యువజన కాంగ్రెస్ జాతీయ అధ్యక్షులు ఉదయ్ భాను చిబ్ యువజన కాంగ్రెస్ నాయకులను ఉద్దేశించి మాట్లాడుతు రాహుల్ గాంధీ ప్రతిష్టాత్మకంగా చేపట్టిన వైట్ టీ షర్ట్ ఉద్యమం చాలా గొప్పదని, వైట్ టీ షర్ట్ ఐదు మార్గదర్శక సూత్రాలకు చిహ్నం అన్నారు. కరుణ, ఐక్యత, అహింస, సమానత్వం, అందరికీ పురోగతిని ప్రతిబింబిస్తుందన్నారు. కాంగ్రెస్ పార్టీకి యువజన కాంగ్రెస్ వెన్నెముక లాంటిదని దేశవ్యాప్తంగా పార్టీ అభివృద్ధికి ఇది తోడ్పాటునిస్తుందన్నారు. రాహుల్ గాంధీ ఆలోచన విధానాలను, కాంగ్రెస్ పార్టీ విధివిధానాలను యువజన కాంగ్రెస్ నాయకులు మరింత ముందుకు తీసుకెళ్లి దేశంలో బీజేపీ నియంత పాలనకు చరమగీతం పాడాలని సూచించారు. దేశం కోసం నెహ్రూ, ఇందిరా గాంధీ, రాజీవ్ గాంధీ ఎన్నో త్యాగాలు చేశారని వారి వారసుడిగా రాహుల్ గాంధీ కూడా దేశ ప్రజలకు ఎంతో సేవ చేస్తున్నారని, ఆయన్ని ఆదర్శంగా తీసుకుని కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి చేయాల్సిన యువజన కాంగ్రెస్ నాయకులు కృషి చేయాలన్నారు. సోషల్ మీడియాలో కూడా యువత ముందు ఉండాలని



కాంగ్రెస్ పార్టీ అందిస్తున్న పథకాలను ప్రజల్లోకి విస్తృతంగా తీసుకెళ్ళేందుకు కృషి చేయాలన్నారు. అనంతరం శిక్షణ శిబిరంలో పాల్గొన్న వారికి సర్టిఫికెట్ లను అందించారు. ఈ కార్యక్రమంలో భద్రాద్రి జిల్లా అధ్యక్షులు చీకటి కార్తీక్ బృందం పాల్గొన్నారు.

# అంగడి బజారులో ప్రజలకు అందుబాటులో శౌచాలయాలు

## - దుబ్బాక మున్సిపల్ కమిషనర్ ఎం.శ్రీనివాస్ రెడ్డి



దుబ్బాక ప్రతినిధి, మే24 (తెలంగాణ పత్రిక): దుబ్బాక మున్సిపల్ లోని అంగడి బజార్ లో నూతనంగా ఆధునికరించిన శౌచాలయాలను, ప్రజలంతా సద్వినియోగం చేసుకోవాలని శనివారం దుబ్బాక మున్సిపల్ కమిషనర్ ఎం.శ్రీనివాస్ రెడ్డి తెలిపారు.అంగడి బజార్ లో ఇటీవల మరమ్మత్తులు చేపట్టిన శౌచాలయాలను ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ స్వచ్ఛ దుబ్బాకలో భాగంగా బహిరంగ ప్రాంతాలలో మలమూత్ర విసర్జనలు నిషేధమని తెలిపారు.అంగడి బజార్ లోని శౌచాలయాలు, నిర్వహణ లేక అధ్వాన స్థితిలో ఉండడంతో ఒక ప్రైవేటు ఏజెన్సీ, సహాయంతో మరమ్మత్తులు చేపట్టి, వాటిని బాగుచేయడం జరిగిందన్నారు. ఈ శౌచాలయాల నిర్వహణను ఆ ఏజెన్సీకే అప్పగించినట్లు, శౌచాలయాల మెరుగైన నిర్వహణ కొరకు ప్రజలు కొంత రుసుమును చెల్లించి, వాటిని వినియోగించుకోవాలని సూచించారు. ఈ శౌచాలయాలు అందుబాటులోకి రావడంతో ప్రతి శనివారం అంగడి బజార్ లోకి వచ్చే వ్యాపారులు, వినియోగదారుల ఇబ్బందులు తీరనున్నాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో శానిటరీ ఇన్స్పెక్టర్ దిలీప్, జూనియర్ అసిస్టెంట్ శ్రీకాంత్, మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.

# తెలంగాణ ఎంఆర్ఎఫ్ టైర్ వర్కర్స్ యూనియన్ ఆధ్వర్యంలో గేటు మీటింగ్




సంగారెడ్డి కాంసెన్సీ (తెలంగాణ పత్రిక) మే 24 సదాశివపేట : సదాశివపేట పట్టణం సమీపంలో గల ఎంఆర్ఎఫ్ పరిశ్రమలో ఈనెల 28న జరగబోయే కార్మిక ఎలక్షన్స్ సందర్భంగా తెలంగాణ ఎంఆర్ఎఫ్ టైర్ వర్కర్స్ యూనియన్ అధ్యక్షులు హైకోర్టు సీనియర్ న్యాయవాది వి ప్రకాష్ గేటు మీటింగ్ లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గత కొద్దికాలంగా కంపెనీలో జరుగుతున్న పరిణామాలను సమర్థవంతంగా ఎదుర్కొంటున్న యూనియన్ ఏదైనా ఉంది అని అంటే అది టీం టీ డబ్ల్యూ అని తెలిపారు . టి ఎం టి డబ్ల్యూ యూనియన్ గెలిపిస్తే స్టాండింగ్ ఆర్డర్స్ లో మార్పులు చేస్తామని, చట్టబద్ధమైన ఉద్యోగ భద్రత కల్పిస్తామని, మెరుగైన మెడికల్ పాలసీ, ప్రస్తుతం ఇంగ్లీషులో ఇస్తున్న చార్జ్ షీటును, కార్మికులకు అందరికీ అర్థమయ్యే విధంగా తెలుగు భాషలో సమాచారం అందించడం( చార్జ్ షీట్, వార్నింగ్ లెటర్, వేతన ఒప్పందం కాపీ ) ఇలాంటివి తెలుగులో ఇప్పిస్తామని హామీ ఇచ్చారు. అదేవిధంగా ప్రస్తుతం ఉన్న ఎంప్లాయ్ నెంబర్ కార్మికులకు వెంటనే శాశ్వత ఉద్యోగ హామీ కల్పిస్తామని తెలిపారు. కార్మికులకు రావాల్సిన అలవెన్స్ అన్నింటిని సరైన సమయంలో ఇప్పించడం, ఎల్ టి ఏ 10,000 రూపాయలు మేము అధికారంలోకి వచ్చిన తరువాత 10 రోజులలో ఇప్పిస్తాం అని హామీ ఇచ్చారు. టైర్ క్యూరింగ్–1 లైన్ ఆపరేటర్లను 2019లో తొలగించిన విరామ సమయాలు మళ్ళీ ఏర్పాటు చేస్తామని హామీ ఇచ్చారు. అదేవిధంగా ఈ సందర్భంగా యూనియన్ ఏర్పడిన నాటి నుండి నేటి వరకు అధికారంలో లేకున్నా యూనియన్ సాధించిన ఘనతలను వివరించారు. అదేవిధంగా గత మూడు నెలల క్రితం ఏపీఎల్ ప్లాంట్ లో 350 మంది వర్కర్లను నిర్మానుషంగా కంపెనీ నుండి తొలగించడం యాజమాన్య దుర్మార్గమని తెలిపారు. మేము గెలిచిన వెంటనే ఆ యొక్క కార్మికుల సమస్యను కూడా పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో యూనియన్ వ్యవస్థాపకులు రుద్ర శ్రీనివాస్, ఉపాధ్యక్షులు షబ్బీర్ అలీ, ప్రధాన కార్యదర్శి నరేందర్ గౌడ్, జయరాజ్, శ్రీనివాస్ రెడ్డి, రత్నం, శ్రీనివాస్, సుబుద్ధి, వెంకట్ ఇండస్ట్రియల్ వర్కర్స్ వెల్ఫేర్ రాష్ట్ర అధ్యక్షులు గోవర్ధన్, పరిశ్రమ కార్మికులు తదితరులు పాల్గొన్నారు.

# ఘటనా స్థలాన్ని పరిశీలించిన విద్యుత్ శాఖ అధికారులు...



తల్లాడ, (తెలంగాణ పత్రిక) మే 24 తల్లాడ మే 23న కరెంట్ షాక్ కి వ్యక్తి చనిపోయాడు ఈ ఘటన తల్లాడ మండలం మల్లవరం గ్రామంలో చోటుచేసుకుంది. గ్రామానికి చెందిన కొమ్మిగిరి బలరాం 45 అనే వ్యక్తి ఓ చికెన్ షాప్ వెనక మూత్ర విసర్జనకు వెళ్ళాడు అక్కడ షాప్ కు సంబంధించిన ఎర్త్ వైర్ తగిలి చనిపోయాడని స్థానికులు తెలిపారు బాడీ పోస్టుమార్టం మధిర తరలించారు. మే 24న విద్యుత్ సిబ్బంది డి ఈ . ఏడిఈ. ఏఈ. మరియు సంబంధిత షాపు ఓనర్ మరియు చనిపోయిన వ్యక్తి కుటుంబీకులు ఘటనా స్థలాన్ని పరిశీలించారు విద్యుత్ శాఖ అధికారులు కుటుంబ సభ్యులతో మాట్లాడి పోస్టుమార్టం రిపోర్ట్స్ మరియు ఎంక్వయిరీ నిర్వహించి న్యాయం చేకూరుస్తామని తెలియజేశారు

# “గ్రామ పాలన అధికారుల పరీక్షకు సర్వం సిద్ధం

### జిల్లా కలెక్టర్ క్రాంతి వల్లూరు



సంగారెడ్డి కాంసెన్సీ (తెలంగాణ పత్రిక )మే 24 గ్రామ పాలన అధికారుల పరీక్షకు ఏర్పాట్లు పూర్తి అయినట్లు శనివరం జిల్లా కలెక్టర్ క్రాంతి వల్లూరు ఒక ప్రకటనలో వెల్లడించారు. గ్రామ పాలన అధికారుల నియామకం కోసం స్క్రీనింగ్ టెస్ట్ / అర్హత పరీక్ష నిర్వహణ - ఏర్పాట్లు "గ్రామ పలానా ఆఫీసర్" స్క్రీనింగ్ అర్హత పరీక్ష 25-05-2025న ఉదయం 10:30 నుండి మధ్యాహ్నం 1:30 వరకు సంగారెడ్డిలోని తారా ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో నిర్వహించబడుతుందని తెలిపారు.

అభ్యర్థులు ...

అభ్యర్థి పాస్‌పోర్ట్ ఫోటోను నిర్దేశించిన ప్రదేశంలో అతికించాలి లేకుంటే, పరీక్షకు ప్రవేశం నిరాకరించబడుతుందనీ,హాల్ టికెట్‌ను పరీక్ష కేంద్రం ప్రవేశ ద్వారం వద్ద , పరీక్షా హాలులో కూడా చూపించాలి, లేని పక్షంలో అభ్యర్థులు పరీక్ష రాయడానికి అనుమతించబదన్నారు.నామినల్ రోల్స్‌లో అతికించడానికి అభ్యర్థి పరీక్షా హాలులో ఒక పాస్ పోర్ట్ సైజు ఫోటోను చూపించాలన్నారు అభ్యర్థులు అసలు పరీక్ష తేదీకి ఒక రోజు ముందు తమకు కేటాయించిన పరీక్షా కేంద్రాన్ని సందర్శించి, వారి పరీక్షా కేంద్రం గురించి నిర్ధారించుకోవాలని సూచించారు. పరీక్ష ప్రారంభానికి ఒక గంట ముందు అభ్యర్థులను పరీక్ష హాలులోకి అనుమతిస్తారన్నారు. ఉదయం 10:00 గంటల తర్వాత అభ్యర్థులను పరీక్ష హాలులోకి అనుమతించరు. అభ్యర్థులు ఒక నిమిషం ఆలస్యమైనా పరీక్ష హాలులోకి అనుమతించబదరు, పరీక్ష ముగిసే వరకు బయటకు వెళ్లడానికి అనుమతించబదరు. అభ్యర్థులు మొబైల్ / సెల్యులార్ ఫోన్లు, టాబ్లెట్లు, పెన్ డ్రైవ్లు, బ్లూటూత్ పరికరాలు, మణికట్టు గడియారాలు, వాచ్ కాలిక్యులేటర్లు, లాగ్ టేబుల్స్, వాలెట్లు, పర్సులు, నోట్స్, చార్టులు, వదులుగా ఉన్న షీట్లు లేదా రికార్డింగ్ పరికరాలను శరీరానికి లేదా జేబుల్లో పెట్టుకొని తీసుకెళ్లకుండా తనిఖీ చేయబడతారు. అభ్యర్థులు, ముఖ్యంగా మహిళలు హ్యాండ్‌బ్యాగులు / జోలాస్ / పౌచ్‌లు మొదలైన వాటిని తీసుకొని పరీక్షకు రాకూడదని సూచించారు. అభ్యర్థుల విలువైన వస్తువులు లేదా వస్తువులను భద్రపరచడానికి ఎటువంటి నిల్వ సౌకర్యం పరీక్షా కేంద్రాలలో అందుబాటులో లేదనీ,అభ్యర్థులు పరీక్షా హాలులోకి (1) నలుపు/నీలం బాల్ పాయింట్ పెన్నులు (ii) హాల్ టికెట్ మరియు (iii) ప్రభుత్వం జారీ చేసిన ఏదైనా గుర్తింపు కార్డు, ప్రాధాన్యంగా ఆధార్ మాత్రమే తీసుకెళ్లాలి. ఇతర రంగుల పెన్నులు నిషేధించబడ్డాయి. ఇంక్/జెల్ పెన్నులను ఉపయోగించవద్దనీ ,పరీక్షసమయంలో, అభ్యర్థి ఇన్విజిలేటర్ సమక్షంలో హాల్ టికెట్‌పై తన సంతకం చేయాలన్నారు. హాల్ టికెట్ పై ఉన్న నిబంధనలు పూర్తి గా పాటించాలన్నారు.

# అనాధల ఆత్మ శాంతి కోసం కాశీలోని కర్మ కాండలు నిర్వహించిన:ఇందూరు యువత స్వచ్ఛంద సేవా సంస్థ..



నిజామాబాదు జిల్లా ప్రతినిధి ( తెలంగాణ పత్రిక ) మే 24 ఇందూరు యువత స్వచ్ఛంద సేవా సంస్థ చేసే సేవా కార్యక్రమాల్లో ప్రధానంగా కనబతుండేది మానవత్వం,మంచితనం,కరుణతత్వమే అది వాస్తవ రూపంలో నిరుపిస్తుంది.రోడ్రపై దిక్కులేని అనాధ శవాలుగా తనువు చాలిస్తే మరణిం చింది.మనలాంటి మనుషులేనని భాధ్యతగా భావించి అంతిమ సంస్కారాలను నిర్వహిస్తుంది ఇందూరు యువత స్వచ్ఛంద సేవా సంస్థ.ఇప్పటి వరకు 133 అనాధ శవాలకు అంత్యక్రియలు నిర్వహించారు.అయా మత సంప్రదాయాల ప్రకారం అంతిమ సంస్కారాలు నిర్వహించడం జరుగుతుంది.అనాధ శవానికి సంబంధించి సమాచారం అందుకున్న వెంటనే సర్వం సిద్ధం చేస్తారు.భాధ్యతగా భావిస్తుంటారు.ఇందూరు యువత స్వచ్ఛంద సేవా సంస్థ చనిపోయిన అనాధ శవాలకి శనివారం కాశీలోని మణికర్ణికా ఘాట్ వద్ద కర్మకాండలను నిర్వహించారు.మనిషికీ మనిషి భారమౌతున్న నేటి రోజుల్లో మానవత్వమే నిజమైన దైవత్వంగా భావిస్తు ఇందూరు యువత స్వచ్ఛంద సేవా సంస్థ అందరికి ఆదర్శంగా నిలుస్తుంది. ఈ కార్యక్రమంలో ఇందూరు యువత స్వచ్ఛంద సేవా సంస్థ వ్యవస్థాపక అధ్యక్షుడు మద్దుకూరి సాయిబాబు,ఐలేని సంతోష్,ఇందూరు శేఖర్, విఘ్నేష్,తదితరులు పాల్గొన్నారు.

# విద్య ప్రమాణాలను పెంపొందించాలి

## మొగుళ్ళ పల్లి మండల విద్యాశాఖ అధికారి లింగాల కుమారస్వామి..





జయ శంకర్ భూపాలపల్లి జిల్లా ప్రతినిధి,మే,24 :ప్రభుత్వ పాఠశాలల్లో విద్య ప్రమాణాలు పెంపొందించాలని మండల విద్యాశాఖ అధికారి లింగాల కుమారస్వామి అన్నారు. శనివారం మండలంలోని మొట్లపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో గత ఐదు రోజులుగా నిర్వహించబడుతున్న ఉపాధ్యాయుల వృత్యంతర శిక్షణ ముగింపు సమావేశంలో ఆయన మాట్లాడారు. ఈ శిక్షణలో నూతనంగా పరిసరాల విజ్ఞానాన్ని చేర్చడం వల్ల విద్యార్థుల్లో సృజనాత్మకత మరింతగా పెరుగుతుందన్నారు. కార్పొరేట్ పాఠశాలలకు దీటుగా ప్రభుత్వ పాఠశాలలో కల్పిస్తున్న మౌలిక వసతులను క్షేత్రస్థాయిలో తల్లిదండ్రులకు వివరించి విద్యార్థులు నమోదు పెంచుటకు ప్రతి ఉపాధ్యాయుడు కృషి చేయాలన్నారు. ప్రభుత్వ పాఠశాల విద్యార్థుల సర్వతో ముఖాభివృద్ధికి ఉ పాధ్యాయులు కృషి చేయాలని ఆయన కోరారు. గ్రామ స్థాయిలో స్థానిక ప్రజాప్రతినిధులను, సెల్ఫ్ హెల్ప్ గ్రూపులు, అంగన్వాడి సిబ్బంది, విద్యార్థుల తల్లిదండ్రుల సహకారంతో బడిబాట కార్యక్రమం నిర్వహించి విద్యార్థుల సంఖ్య పెంచడానికి భాగస్వాములను చేయాలన్నారు. విద్యార్థుల తల్లిదండ్రులకు నిర్దిష్టమైన చదువు హామీ ఇచ్చి నెరవేర్చేలా ప్రతి ఉపాధ్యాయుడు కృషి చేయాలన్నారు. ఉపాధ్యాయులు శిక్షణలో పొందిన విధంగా విద్యార్థులను ఆకట్టుకునేలా, ఆసక్తిని పెంచేలా బోధన ప్రక్రియ కొనసాగాలన్నారు. అనంతరం బెస్ట్ ప్రాక్టీస్ అవార్డు పొందిన ఉపాధ్యాయులు కోటేశ్వర్లు, సునీతా దేవినీ ఎమ్మార్పీలు వ్యవహరించిన వేణుమాధవ్, నాగరాజు, రామకృష్ణ, రాజ్ కుమార్, స్వామి, రాము, చంద్రయ్యలకు పుష్పగుచ్చం అందించి, శాలువా కప్పి ఘనంగా సత్కరించారు. కార్యక్రమంలో ఎం ఆర్ సి సిబ్బంది, మండల ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# ఆపరేషన్ సింధూర్ విజయాన్ని శ్లాఘిస్తూ రాయికల్‌లో తిరంగా యాత్ర జాతీయ ఐక్యతకు ప్రతిరూపం.



రాయికల్, మే 24(తెలంగాణ ప్రతిక):భారత త్రివిధ దళాల సాహసోపేత విజయాన్ని చాటి చెప్పిన “ఆపరేషన్ సింధూర్” విజయాన్ని పురస్కరించుకుని, బిజెపి రాయికల్ పట్టణ శాఖ ఆధ్వర్యంలో శనివారం సాయంత్రం పాత బస్టాండ్ నుండి భరత మాత విగ్రహం వరకు తిరంగా యాత్ర ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని బిజెపి జిల్లా అధ్యక్షుడు యాదగిరి బాబు జెండా ఊపి ప్రారంభించారు.ఈ సందర్భంగా బిజేపీ పట్టణ అధ్యక్షుడు కుర్మ మల్లారెడ్డి మాట్లాడుతూ,దేశభక్తి,ఐక్యత, సమైక్యతను ప్రజల్లో మరింత బలపరచాలనే లక్ష్యంతో ఈ తిరంగా యాత్ర రాయికల్ లో చేశామని,త్రివిధ దళాల ధైర్య సాహసాలను స్మరించుకుంటూ,దేశానికి భారతీయుల మద్దతును చాటేందుకు ఇది ఒక గొప్ప అవకాశం అని, భారతదేశం దిక్కు చూడడానికి పాకిస్తాన్ గజగజలాడుతుందని, త్రివిధ దళాల శక్తి ముందు పాకిస్తాన్ తలవంచిందని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధికార ప్రతినిధి వడ్డేపల్లి శ్రీనివాస్, మాజీ ఎంపీటీసీ ఆకుల మహేష్ ,తిప్పిరెడ్డి రాజశేఖర్ రెడ్డి, బన్న సంజీవ్, కునారపు భూమేష్, శ్రీకాంత్ రెడ్డి, సామల్ల సతీష్, సాయి రాజ్ గౌడ్, నరేందర్, సీనియర్ నాయకులు కుర్మ నారాయణరెడ్డి,మల్లారెడ్డి,గాజెంగి అశోక్,ఆసరి మల్లేష్ బొమ్మకంటి రాంగోపాల్, మోటకాడి మోహన్ రెడ్డి, అల్లె నరసయ్య, దాసరి సంతోష్, తొగిటి గోపి, రాజేష్, గంగా రాజం, వెంకటాద్రి,రాజేశం, రాయికల్ సీనియర్ సిటిజన్ బొంగోని భూమా గౌడ్, నాయకులు పట్టణ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# పేదల సంక్షేమానికి ప్రభుత్వం కృషి

### - ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డి



ఇబ్రహీంపట్నం మే 24 (తెలంగాణ పత్రిక): -పేదల సంక్షేమానికి ప్రభుత్వం కృషి చేస్తుందని ఇబ్రహీంపట్నం ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డి అన్నారు.శనివారం బొంగుళూరు సమీపంలోని ప్రమిదా కన్వెన్షన్ లో ఇందిరమ్మ ఇండ్ల కార్యక్రమం నిర్వహించడం జరిగింది.ఆదిభట్ల,తుర్కయంజాల్ మున్సిపాలిటీలకు సంబంధించి ఎంపికైన 822 మంది ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులకు మంజూరు పత్రాలను ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డి అందజేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డి మాట్లాడుతూ ప్రజా పాలనలో రాష్ట్రంలోని నిరుపేదలకు అండగా ఉంటూ,ప్రజల సమస్యలు తెలుసుకొని పరిష్కరించే విధంగా,పేద ప్రజల సంక్షేమానికి ప్రభుత్వం పెద్ద పీఠం వేస్తుందని,తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలో ప్రభుత్వ పథకాలను అమలు చేయడం జరిగింది అన్నారు.ఇబ్రహీంపట్నం నియోజకవర్గంలో మంజూరైన ఇందిరమ్మ ఇళ్లను నిరుపేదలైన ప్రతి ఒక్కరికి అందజేయడం జరుగుతుందని తెలిపారు.ఇల్లు లేని ప్రతి ఒక్కరికి ఇల్లు మంజూరు చేయించి,ఇంటి నిర్మాణం కోసం ఐదు లక్షల రూపాయలు అందజేయడం జరుగుతుందని ఆయన పేర్కొన్నారు.మంజూరైన ప్రతి ఒక్కరూ నిర్ణీత గడువులోపు నిర్మాణాలు పూర్తి చేసుకోవాలని ఆయన లబ్ధిదారులకు సూచించారు.ఈ యొక్క కార్యక్రమంలో ఇబ్రహీంపట్నం ఆర్డిఓ అనంతరెడ్డి,ఇబ్రహీంపట్నం ఏసిపి కెపివి రాజు,హౌసింగ్ అధికారులు,ఆదిభట్ల,తుర్కయంజాల్,మున్సిపల్ కమిషనర్లు అమరేందర్ రెడ్డి,బాలకృష్ణ ఇబ్రహీంపట్నం వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ కంబాలపల్లి గురునాథ్ రెడ్డి,ఉప్పరిగూడ పిఏసిఎస్ చైర్మన్ ఎదుల పాండురంగారెడ్డి,హౌసింగ్ సొసైటీ అధికారులు,రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ నాయకులు ఈసీ శేఖర్ గౌడ్,జిల్లా కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులు ముత్యాల రాజశేఖర్ రావు,ఆదిభట్ల మున్సిపాలిటీ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు బాలరాజ్ గౌడ్,ఆదిభట్ల,తుర్కయంజాల్ మున్సిపాలిటీల మాజీ కౌన్సిలర్లు,పలు శాఖల అధికారులు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## గ్రామ పాలన అధికారుల జిపిఓ

# పరీక్ష నిర్వహణకు అన్ని ఏర్పాట్లు పూర్తి

### కలెక్టర్ డాక్టర్ సత్య శారద




వరంగల్ జిల్లా మే 24 (తెలంగాణ పత్రిక): గ్రామపాలన అధికారులు(జీపీవో) పరీక్ష నిర్వహిణకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేసినట్లు జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద అధికారులను తెలిపారు. వరంగల్ లోని ఇస్లామీయ జూనియర్ కళాశాల పరీక్ష కేంద్రంలో 198 మంది అభ్యర్థులు పరీక్షలు రాయనున్నట్లు తెలిపారు. శనివారం సిసిఎల్ఏ కమిషనర్ నవీన్ మిట్టల్ హైదరాబాద్ నుంచి గ్రామ పాలన అధికారి పరీక్షల నిర్వహణ పై జిల్లా కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష నిర్వహించారు. ఈ సమావేశంలో జిల్లా కలెక్టరేట్ నుంచి జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద పాల్గొన్నారు.ఈ సందర్భంగా సిసిఎల్ఏ కమిషనర్ నవీన్ మిట్టల్ మాట్లాడుతూ, మే 25న ఆదివారం ఉదయం 10 30 నుంచి మధ్యాహ్నం 1.30 వరకు జరిగే గ్రామ పాలన అధికారి పరీక్షలను పకడ్బందీగా నిర్వహించాలని, జిల్లాలో నోడల్ అధికారి ఆధ్వర్యంలో అన్ని ఏర్పాట్లు పూర్తి చేయాలని అన్నారు. పరీక్ష కేంద్రాలకు ఉదయం 8 గంటల వరకు జవాబు పత్రాలను, 9.20 గంటల వరకు ప్రశ్నా పత్రాలను తరలించాలని అన్నారు. పరీక్షలు ముగిసిన తర్వాత జవాబు పత్రాలను సరిగ్గా సీల్ చేసి జేఎన్టియూహెచ్ కు అందించాలని, ఉపయోగించని జవాబు పత్రాలను కూడా తప్పనిసరిగా పరీక్ష కేంద్రాల నుంచి సేకరించాలని అన్నారు. పరీక్షా కేంద్రాల వద్ద సీటింగ్ అరేంజ్మెంట్స్ పక్కాగా ఉండాలని, అభ్యర్థులకు అవసరమైన త్రాగు నీరు, నిరంతరాయంగా విద్యుత్ సరఫరా వంటి సదుపాయాలు కల్పించాలని అన్నారు .పరీక్షా కేంద్రాల వద్ద అవసరమైన మేర ఇన్విజిలేటర్ నియమించాలని,అభ్యర్థులు ఏ విధమైన ఎలక్ట్రానిక్ వాచీలు తీసుకురావద్దని అన్నారు. పరీక్ష కేంద్రాల వద్ద ఫస్ట్ ఎయిడ్ కిట్, ఓఆర్ఎస్ ప్యాకెట్ల తో మెడికల్ టీం ఏర్పాటు చేయాలని, పరిసర ప్రాంతాల్లో పారిశుధ్య నిర్వహణ చర్యలు తీసుకోవాలని, పరీక్ష కేంద్రాల రూట్ లలో బస్సు నడపాలని అన్నారు. పరీక్షా కేంద్రాల చుట్టూ పక్కల జిరాక్స్ షాపులు మూసి వేయాలని, 144 సెక్షన్ అమలు చేయాలని అన్నారు.ఈ సమావేశంలో వరంగల్ నుండి ఆదనపు కలెక్టర్ సంధ్యారాణి, డి ఆర్ ఓ విజయలక్ష్మి, ఏవో విశ్వ ప్రసాద్ , సంబంధిత శాఖల అధికారులు పాల్గొన్నారు.

# ప్రోటోకాల్ నిబంధనల కు విరుద్ధంగా అధికారిక కార్యక్రమాలు నిర్వహిస్తున్న కలెక్టర్

### - చర్యలు తీసుకోవాలని జిల్లా సర్పంచ్ ల ఫోరం డిమాండ్




సిరిసిల్ల టౌన్ మే 24(తెలంగాణ పత్రిక):ఇందిరమ్మ ఇండ్ల మంజూరి పట్టాల పంపిణీ కార్యక్రమాలలో సిరిసిల్ల నియోజకవర్గం ఎమ్మెల్యే కల్వకుంట్ల తారక రామారావును ఆహ్వానించకపోవడం అవమానకరమని జిల్లా సర్పంచుల ఫోరం అధ్యక్షులు మాట్ల మధు కేటీఆర్ సేన రాష్ట్ర అధ్యక్షులు మెంగని మనోహర్ లు విమర్శించారు. సిరిసిల్లలో శనివారం ఏర్పాటు చేసిన ప్రెస్ మీట్ లో ఫోరం అధ్యక్షులు మధు కేటీఆర్ సేన అధ్యక్షులు మనోహర్ లు యూత్ జిల్లా నాయకులు శీలం స్వామి, టిఆర్ఎస్ యూత్ నాయకులు చిలువేరి చిరంజీవి, వేముల నరేష్, మెరుగు తిరుపతి, కిరణ్, బండి జగన్, గుండు ప్రేమ్ కుమార్, భాస్కర్ గౌడ్, ఎండి జహంగీర్, రత్నాకర్, అమర్ రావు, రాజేశ్వరరావు, శేఖర్, చారి, భరత్ లతో కలిసి మాట్లాడారు. సిరిసిల్ల నియోజకవర్గంలో ఇందిరమ్మ ఇండ్ల ఇండ్ల మంజూరి పట్టాల పంపిణీ కార్యక్రమం జరుగుతుండగా స్థానిక ఎమ్మెల్యే కేటీఆర్ ఆహ్వానించలేదని పేర్కొన్నారు. కేటీఆర్ పై ఎమ్మెల్యేగా పోటీ చేసి ఓడిపోయిన కేకే మహేందర్ రెడ్డిని ప్రభుత్వపరంగా ఎలాంటి అధికారాలు లేకున్నా ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా, అధికారికంగా పాల్గొని ప్రభుత్వం అధికారిక కార్యక్రమాలు చేయడం చట్ట విరుద్ధమని పేర్కొన్నారు. ఇలాంటి కార్యక్రమాలు చేయడం వల్ల సిరిసిల్ల నియోజకవర్గంలో బి.ఆర్.ఎస్ నాయకులు కార్యకర్తలకు, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు మధ్య వివాదాలు తలెత్తి గొడవలకు దారి తీస్తున్నాయని పేర్కొన్నారు. ఈ వివాదాలకు ముఖ్య కారకుడు సిరిసిల్ల కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జ్ కేకే మహేందర్ రెడ్డి, రాజన్న సిరిసిల్ల జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా ఆజ్యం పోస్తున్నారని అన్నారు. ఈ విషయాలపై పలుమార్లు ఫిర్యాదు చేసిన ఎలాంటి చర్యలు తీసుకోవడం లేదని ఇకనుంచైనా ప్రభుత్వ అధికార కార్యక్రమాలకు ప్రోటోకాల్ ప్రకారం చేయాలని కోరారు. ప్రోటోకాల్ నిబంధనలకు విరుద్ధంగా అశాంతికి గురి చేస్తూ భారత రాజ్యాంగానికి విరుద్ధంగా వివాదాస్పద కార్యక్రమాలు నిర్వహించిన జిల్లా కలెక్టర్ పై చట్టరీత్యా చర్యలు తీసుకోవాలని కోరారు.

# సమాజ నిర్మాతలు ఉపాధ్యాయులే..



నల్లబెల్లి, మే 24 (తెలంగాణపత్రిక) నల్లబెల్లి మండలం సమాజాన్ని నిర్మించే నిర్మాతలు ఉపాధ్యాయులే అని వరంగల్ డీ ఈ వో మామిడి జ్ఞానేశ్వర్ అన్నారు. నల్లబెల్లి జిల్లా పరిషత్ హై స్కూల్ లో జరుగుతున్న 5 రోజులు ప్రైమరీ ఉపాధ్యాయుల శిక్షణను శనివారం ఆయన సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన ఉపాధ్యాయులను ఉద్దేశించి మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థుల నమోదును పెంచాలని కోరారు. ఐదు రోజులుగా ఇస్తున్న శిక్షణను సద్వినియోగం చేసుకుని ప్రభుత్వ పాఠశాలలను బలోపేతం చేయాలని పిలుపునిచ్చారు. ప్రభుత్వ పాఠశాల గొప్పతనాన్ని గ్రామాల ప్రజలకు వివరించి పిల్లల నమోదును పెంచడానికి ప్రయత్నం చేయాలని అన్నారు. మారుతున్న సాంకేతిక పరిజ్ఞానాన్ని అందిపుచ్చుకుని నూతన సాంకేతిక విజ్ఞానాన్ని విద్యార్థులకు అందించాలని అన్నారు. పాఠశాలల్లో నమోదును ఎలా పెంచాలో ఉపాధ్యాయులను అడిగి తెలుసుకున్నారు. రానున్న కాలంలో విద్యా రంగంలో మార్పులు రానున్న తరుణంలో ఆ దిశగా మన బోధనలో మార్పులు తీసుకురావాలని కోరారు. బెస్ట్ టీచర్స్ యొక్క పని విధానాన్ని అందరికీ వివరించారు. వృత్యుంతర శిక్షణను వినియోగించుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమానికి ఎం ఈ వో అనురాధ అధ్యక్షత వహించారు.విద్యార్థుల స్థాయికి ఎదిగి బోధించాలిఉపాధ్యాయులు విద్యార్థుల స్థాయికి ఎదిగి బోధించాలని డైట్ రిటైర్డ్ లెక్చలర్ సోమయ్య అన్నారు. ఉపాధ్యాయుల శిక్షణలో భాగంగా ఉదయం జరిగిన సెషన్ లో ఆయన పాల్గొని ఉత్తేజిత ప్రసంగం చేశారు. విద్యార్థుల్లో జ్ఞాన నిర్మాణానికి పెద్దపీట వేయాలని కోరారు. విద్యా బోధనలో ఉపాధ్యాయుడు అసలు రాజీ పడొద్దని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో కాంప్లెక్స్ హెచ్ ఎం లు, ఎం ఆర్పిలు, ఎస్ఆర్పీలు, ఉపాధ్యాయ సంఘాల బాధ్యులు, ఉపాధ్యాయులు, ఎం ఆర్సీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# మాజీ ఎం ఎల్ ఏ గండ్ర ఆత్మీయ పరామర్శ....



జయ శంకర్ భూపాలపల్లి జిల్లా ప్రతినిధి,మే,24 (తెలంగాణ పత్రిక):భూపాలపల్లి మున్సిపాలిటీ పరిధిలోని కుందూరు పల్లి వాస్తవ్యులు, సీనియర్ నాయకులు తోకల విజేందర్ రెడ్డి కి మాతృమూర్తి కీ.శే తోకల యశోద మరియు గొర్లవీడు వాస్తవ్యులు, బిఆర్ఎస్ పార్టీ సోషల్ మీడియా కో-ఆర్డినేటర్ మేకల అశోక్ తండ్రి కీ.శే మేకల సమ్మయ్య మరియు కీ.శే వేల్పుల దేవేందర్ , కొంపల్లి వాస్తవ్యులు మూళ్ళ సంపత్ గౌడ్ మాతృమూర్తి వివిధ కారణాల చేత ఇటీవల మరణించగా నేడు వారి ఇంటికి వెళ్ళి, వారి కుటుంబ సభ్యులను పరామర్శించి, తన ప్రగాఢ సానుభూతి తెలియచేసిన భూపాలపల్లి మాజీ ఎమ్మెల్యే గండ్ర వెంకట రమణా రెడ్డి .వారి వెంట బి అర్ ఎస్ పార్టీ పట్టణ మరియు మండల ప్రజా ప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# పాల్వంచ మున్సిపల్ పార్కులో మరుగుదొడ్లకు తాళం



కొత్తగూడెం ఆర్ సి మే 24 (తెలంగాణ పత్రిక )భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పాల్వంచ మున్సిపల్ పార్కు మరుగు దొడ్లకు తాళం పడింది, దీంతో పిల్లలు, వృద్ధులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. దయనందనీయ జీవితంలో ప్రజలు తమ ఆరోగ్యం కాపాడుకునేందుకు యువత, వయోవృద్ధులు నిత్యం పార్కుకు వచ్చి వ్యాయామం చేస్తుంటారు. ఈ క్రమంలో పార్కుకు వచ్చే వారి సౌకర్యం కోసం నిర్మించిన మరుగుదొడ్లకు నిత్యం తాళం వేసి ఉండటంతో పార్కుకు వచ్చే ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. మున్సిపల్ అధికారులు ప్రజల సౌకర్యం కోసం ఏర్పాటు చేసిన మరుగుదొడ్లకు నిత్యం తాళం వేయడంతో తీవ్ర విమర్శలు ఎదురవుతున్నాయి.ఇకనైనా మున్సిపల్ అధికారులు మున్సిపల్ పార్కులో టాయిలెట్స్ తాళం తీసి ప్రజలకు ఉపయోగపడేలాగా చూడాలని స్థానిక ప్రజలు కోరుతున్నారు.

# ముగిసిన ఐదు రోజుల ఉపాధ్యాయ శిక్షణ కార్యక్రమం



తెలంగాణ పత్రిక/కొల్చారం/మండలంలోని ప్రాథమిక పాఠశాల ఉపాధ్యాయులకు 5 రోజుల పాటు కెపాసిటీ బిల్డింగ్ ట్రైనింగ్ (వృత్యంతర శిక్షణ) ను ఈనెల 20వ తేదీ నుండి 24వ తేదీ వరకు ఐదు రోజులపాటు శిక్షణను KGBV Kulcharam నందు నిర్వహించగా ఈరోజు శిక్షణ కార్యక్రమం ముగించడం జరిగింది. ఇట్టి కార్యక్రమంలో కోర్సు డైరెక్టర్ మండల విద్యాధికారి శ్రీ సత్యనారాయణ రావు సార్ గారు వ్యవహరించగా, 8 మంది రిసోర్స్ పర్సన్లు వివిధ అంశాలపై ఉపాధ్యాయులకు ఐదు రోజులపాటు శిక్షణను అందించారు. ఇట్టి కార్యక్రమంలో ఉపాధ్యాయులందరూ కూడా ట్రైనింగ్ లో నేర్చుకున్న వివిధ అంశాలను తప్పనిసరిగా పాఠశాలకు వెళ్లిన అనంతరం ఆచరించాలని విద్యార్థులలో %శ్రీమ్మతీఅఱఅస్త్ర శీబ్షశీఎవం% పెంపొందించాలని మరియు ఈ విద్యా సంవత్సరంలో పాఠశాలల్లో విద్యార్థుల నమోదును పెంపొందించాలని విద్యాధికారి సత్యనారాయణ రావు సార్ గారు ఉపాధ్యాయులను ఉద్దేశించి ప్రసంగించి శిక్షణను ముగించారు. ఇట్టి కార్యక్రమంలో మండలములోని ఎల్ ఎఫ్ ఎల్ ప్రధానోపాధ్యాయులు, అన్ని పాఠశాల ఉపాధ్యాయులు, మండల కోఆర్డినేటర్ సంపత్ కుమార్ మరియు సిఆర్పిలు సాయికుమార్, శ్రీనివాస్, రాములు పాల్గొన్నారు

# గ్రామ పాలన ఆఫీసర్ పరీక్ష అండర్ సెక్షన్ 163 బి.ఎన్.ఎస్.ఎస్ అమలు: పోలీస్ కమిషనర్ వెల్లడి...



నిజామాబాదు జిల్లా ప్రతినిధి ( తెలంగాణ పత్రిక ) మే 24 :గామ పాలన ఆఫీసర్ పరీక్ష నిర్వహణ కోసం నిజామాబాద్ డివిజన్ లోని గిరిరాజ్ ప్రభుత్వ కాలేజీ లో పరీక్ష కోసం తేది : 25-05-2025 నాడు ఉదయం 10:30 గంటల నుండి మధ్యాహ్నం 1:30 గంటల వరకు పరీక్షా కేంద్రాలో వద్ద ఎలాంటి అవంచానియా సంఘటనలు జరగకుండా ముందస్తుగా నిజామాబాదు పోలీస్ కమిషనర్ పి.సాయి చైతన్య నిషేధిత ఆదేశాలు జారీ చేయడం జరిగింది.నిజామాబాద్ డివిజన్ పరిధిలో ఎక్కడ ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ముందస్తుగా నిరోధించాలనే ఉద్దేశ్యంతో నిజామాబాదు పోలీస్ కమీషనర్ పి.సాయి చైతన్య అండర్ సెక్షన్ 163 బి.ఎన్.ఎస్.ఎస్ అమలులో ఉంటుంది అని తెలియజెసారు.అండర్ సెక్షన్ 163 బి.ఎన్.ఎస్.ఎస్ ప్రకారం. 1) ఇద్దరు లేదా అంతకంటే ఎక్కువ మంది వ్యక్తులు పరీక్షకేంద్రాల వద్ద గుమి కూడరాదు. 2) నిషేధిత వస్తువులతో పరీక్షకేంద్రాల వద్ద తిరుగవద్దు. 3) అన్ని పరీక్షా కేంద్ర%శీ% పరిసర ప్రాంతాలలోని అన్ని జిరాక్స్ సెంటర్ లను 25-05-2025 (ఉదయం 07.00 నుండి మధ్యాహ్నం 2:00 గంటల వరకు) మూసివేసి ఉంచాలి. పై నిషేధిత ఉత్తర్వులు 25-05-2025 (ఉదయం 07:00 నుండి మధ్యాహ్నం 2:00 వరకు) అమలులో ఉంటాయని తెలిపారు.

# ఏపీడీ,డీపీఎంలపై చర్యలు తీసుకోవాలని కలెక్టర్ కు ఫిర్యాదు



నిజామాబాదు జిల్లా ప్రతినిధి ( తెలంగాణ పత్రిక ) మే 24:నిజామాబాదు జిల్లా సమాఖ్య ఏపీడీ,డీపీఎంలపై చర్యలు తీసుకోవాలని జిల్లా సమాఖ్య సభ్యులు శనివారం కలెక్టర్ కు ఫిర్యాదు చేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడారు.పీడీకి, మండల అధ్యక్షులకు తెలియకుండానే జిల్లా జనరల్ బాడీ మీటింగ్ లు నిర్వహిస్తున్నారని తెలిపారు.ఈ ఇద్దరే అన్నీ తామే అనే విధంగా వ్యవహరిస్తున్నారని అన్నారు.మండల జనరల్ బాడీ మీటింగులు మండల ఓబీలకు తెలియకుండానే నిర్వహిస్తున్నారని అన్నారు.ఇలా చేయడం తప్పు అన్ని చెబితే ఈసీ మెంబర్లు పీడీకి లెటర్లు ఇస్తున్నారని తెలిపారు. రాజీనామా చేయెద్దని మండల,జిల్లా వ్యాప్తంగా ఏపీఓ,డీపీఓం పెత్తనం చెలాయిస్తున్నారని పేర్కొన్నారు.గత 18 ఏళ్లుగా డీపీఎం పోస్టులో కొనసాగుతన్నాడని తెలిపారు.కమ్యూనిటీని, సిబ్బందితో ఏపీడీ అసభ్యంగా మాట్లాడుతున్నాడని తెలిపారు.ఎపీడీ,డీపఎం చెప్పినట్లే పనులు జరుగుతున్నాయని,వీటిని పీడీకి కూడా తెలియనివ్వడం లేదని పేర్కొన్నారు.పేదరిక నిర్మూలన సంఘాలను తమను నడిపించుకోకుండా వారే నిర్వహిస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు.జిల్లా సమాఖ్య జనరల్ బాడీ మీటింగ్ లో నవీపేట్ మండల సమాఖ్యను బహిష్కరించారని తెలిపారు.జిల్లా అధ్యక్షురాలు చెప్పినా కూడా అదే తప్పు చేస్తున్నారని అన్నారు. సీసీలను ఏపీడీ బెదిరించి తొలగిస్తున్నరనా ఆరోపించారు.తాము మీటింగ్ నిర్వహించిన తరువాత కూడా సీసీలను బెదిరించి మళ్లీ మీటింగ్ నిర్వహిస్తున్నారని అన్నారు.

# మహేష్ కుమార్ గౌడ్ జన్మదినం సందర్భంగా నిరుపేదలకు 12 రకాల నిత్యవసర వస్తువులు పంపిణీ



నిజామాబాదు జిల్లా ప్రతినిధి ( తెలంగాణ పత్రిక ) మే 24: కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర పీసీసీ అధ్యక్షుడు బొమ్మ మహేష్ కుమార్ గౌడ్ జన్మదినాన్ని పురస్కరించుకొని నిజామాబాద్ నగరంలోని అభయహస్తం కాలనీలో మల్యాల గోవర్ధన్ ఆధ్వర్యంలో కాలనీ ప్రజలకు 12 రకాల నిత్యవసర వస్తువులను పంపిణీ చేయడం జరిగింది. ఈ సందర్భంగా కాంగ్రెస్ నాయకులు మల్యాల గోవర్ధన్ మాట్లాడుతూ.. బడుగు బలహీన వర్గాల ప్రతినిధిగా క్రమశిక్షణ కలిగిన కార్యకర్త స్థాయి నుండి కాంగ్రెస్ పార్టీ తెలంగాణ రాష్ట్ర రథసారధిగా ఎదిగిన బొమ్మ మహేష్ కుమార్ గౌడ్ క్రమశిక్షణ కలిగిన కార్యకర్తలకు స్ఫూర్తి దాయకం అన్నారు. ఆయన జన్మదినాన్ని పురస్కరించుకొని అభయ హస్తం కాలనీలో 50 నిరుపేద కుటుంబాలకు సుమారు 1000 రూపాయలు విలువ గలిగిన 12 రకాల నిత్యవసర వస్తువులు, కూరగాయలు,పంపిణీ చేయడం జరిగింది.రాష్ట్ర ప్రభుత్వం ఇప్పటికే నిరుపేద ప్రజలకు సన్నబియ్యం పంపిణీ చేస్తుందని,రాబోయే కాలంలో రేషన్ షాపు ద్వారా నిత్యవసర వస్తువులను పంపిణీ చేయాలని కోరుతూ ఈ విధమైన కార్యక్రమాన్ని చేపట్టడం జరిగిందని అన్నారు.ఈ కార్యక్రమంలో అభయహస్తం కాలనీ ప్రజలు నర్సింగ్,నాగిరెడ్డి, జమీర్,స్వరూప,రాధిక, సంతోష్,రమాదేవి,స్వర్ణ, నసీమ,అంజు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా సాగుతున్న బీరన్న ఉత్సవాలు.. గొల్ల, కురుమల ఇళ్లలో ఉత్సవ సంబరాలు...



వీణవంక ప్రతినిధి, మే 24( తెలంగాణ పత్రిక) వీణవంక మండల కేంద్రంలో అంగరంగ వైభవంగా జరుగుతున్న బీరన్న ఉత్సవాల్లో భాగంగా శనివారం గొల్ల, కురుమ ల ఇండ్లపై సరుకు వేయడం జరిగింది.గొల్ల కులస్తుల పెద్దమనిషి ఇంటి నుండి గంగా దేవి బోనాన్ని అంగరంగ వైభవంగా బీరన్న దేవాలయానికి తీసుకురావడం జరిగింది. అనంతరం పించెరువు సమీపాన ఉన్న బావిలో లింగాలను దాచిపెట్టి, శనివారం సాయం త్రం గొల్ల, కురుమ కుల పెద్దలు, బీరన్న పూజారులు, గొల్ల, కురుమ కులస్తులు అంగరంగ వైభవంగా ఒగ్గుడోల మధ్య ఆనంద ఉత్సవాలతో నృత్యాలు చేస్తూ, బీరన్న,కామరతి, అక్క మహంకాళి విగ్రహాలైన లింగాలను కుండలో పెట్టి, మహిళల మంగళహారతులు నడుమ, టెంకాయలు కొడుతూ, వీణవంక గ్రామ పురవీధుల గుండా భారీ ర్యాలీగా కన్నుల పండుగ గా బీరన్న దేవాలయానికి తీసుకురావడం జరిగింది. ఈ బీరన్న ఉత్సవాల్లో కుల పెద్దలు, గొల్ల, కురుమ కుల బాంధవులు, మహిళలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# రాజీవ్ యువ వికాస పథకంతో నిరుద్యోగ యువతను ఆర్థికంగా బలోపేతం చేయాలి

## అధికారులను ఆదేశించిన జిల్లా కలెక్టర్ హనుమంతరావు.

యాదాద్రి భువనగిరి జిల్లా ప్రతినిధి మే 24 ( తెలంగాణ పత్రిక):శనివారం కలెక్టర్ కార్యాలయంలో రాజీవ్ యువ వికాస పథకం పై భువనగిరి శాసనసభ్యులు కుంభం అనిల్ కుమార్ రెడ్డి తో కలిసి కలెక్టర్ హనుమంతరావు సంబంధిత అధికారులతో సమీక్షించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ... ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన రాజీవ్ యువ వికాస పథకం నిరుద్యోగుల ఆర్థిక ప్రగతిని పెంపొందించే విధంగా యూనిట్ల ఎంపిక జరగాలన్నారు.ఎస్సీ ఎస్టీ బిసి మైనారిటీ ఈ బి సి నిరుద్యోగుల కుటుంబాల జీవన ప్రగతి రాణించే విధంగా రాజీవ్ యువ వికాస పథకం క్రింద యూనిట్లను నెలకొల్పుకునే విధంగా అధికారులు కృషి చేయాలన్నారు.అన్ని కుటుంబాలకు సమన్యాయం జరిగే విధంగా పారదర్శకతతో చేపట్టాలన్నారు. లబ్ధిదారులకు యూనిట్ల ఎంపిక విధానం అవగాహనతో జరగాలన్నారు.



# పహల్గామ్ హత్యలపై పూర్తి స్థాయిలో విచారణ జరపాలి: సిపిఐ ఎంఎల్




నిజామాబాదు జిల్లా ప్రతినిధి ( తెలంగాణ పత్రిక ) మే 24:పహల్గాంలో పర్యాటకుల హత్యలు,ఆపరేషన్ సింధూర్ లో దాగి ఉన్న నిజాలపై సమగ్ర విచారణ జరిపి,భారత ప్రభుత్వం బహిరంగంగా ప్రకటించాలని సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ నిజామాబాద్ జిల్లా కార్యదర్శి ఆకుల పాపయ్య డిమాండ్ చేశారు.సిపిఐ ఎంఎల్ న్యూ డెమోక్రసీ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో నిజామాబాదు నగరంలోని కోటగల్లి నీలం రామచంద్రయ్య భవన్లో శనివారం జిల్లా సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ జిల్లా కార్యదర్శి ఆకుల పాపయ్య మాట్లాడుతూ గత నెలలో కాశ్మీర్ లోయలో ఉగ్ర దాడి జరిగిందని,దాడి చేసిన వారిని ఇప్పటికి వరకు కేంద్ర ప్రభుత్వం గుర్తించి పట్టుకోలేదని,ఆపరేషన్ సింధూర్ లో యుద్ధం అర్ధాంతరంగా ముగింపును అమెరికా అధ్యక్షుడు ట్రంపు ప్రకటించడంలో అంతర్యం ఏమిటని ఆయన ప్రశ్నించారు. అమెరికా సామ్రాజ్యవాద అధినేతకు అధికారం ఎవరిచ్చారని ఆయన నిలదీశారు. ప్రపంచంలో అతి పెద్ద దేశమైన మన దేశ ప్రధాని నరేంద్ర మోడీ భారత పార్లమెంటులో కానీ,దేశములోని విపక్ష రాజకీయ పార్టీల సమావేశం ఏర్పాటు చేసి కానీ,చర్చించకుండా నేరుగా యుద్ధ విరమణ ప్రకటన ట్రంపు చేయడం, నరేంద్ర మోడీ మౌనవ్రతం పాటించడం పరిశీలిస్తే, నరేంద్ర మోడీ ప్రభుత్వం అమెరికా అధ్యక్షుడు ట్రంప్ కు లొంగిపోయి మోకరిల్లినట్లుగా ఉందని ఆయన తెలిపారు.ఆపరేషన్ సింధూర్ పేరుతో భారత ప్రజల దేశభక్తికి పరీక్ష పెట్టిన, నరేంద్ర మోడీ సర్కార్ అనుసరిస్తున్న విధానంపై అనేక అనుమానాలు ఏర్పడుతున్నాయని ఆయన అన్నారు. పాకిస్తాన్ సరిహద్దుకు 180 కిలోమీటర్ల దూరంలో ఉన్న పహల్గాం యాత్రికులపై టెర్రరిస్టులు అతికిరాతంగా దాడి చేసి హత్య చేసి, మాయం కావడం ఆశ్చర్యాన్ని కలిగిస్తుందని ఆయన అన్నారు. పటిష్టమైన నిఘా విభాగం, సైన్యం కలిగి యున్న ఎందుకు ఇలా జరుగుతుందని ఆయన అన్నారు.ఈ కార్యక్రమంలో న్యూ డెమోక్రసీ నాయకులు పరుచూరి శ్రీధర్,బి. భూమన్నా ,నీలం సాయిబాబా,సూర్య శివాజీ,గౌతం కుమార్, శివకుమార్, సత్యం,మార్క్స్, బాలయ్య,మల్లికార్జున్, సాయినాథ్,లక్ష్మి,సంజన, గోపాల్,సంజీవ్,ఏళ్ళన్న, మోహన్,నర్సింగరావు తదితరులు పాల్గొన్నారు.

# గోవు రక్షణ చట్టం అమలు చేయాలని ఆర్డీవోకు, ఎం.ఆర్.ఓ కు, సిఐ లకు వినతి పత్రం అందజేసిన విశ్వహిందూ పరిషత్ మెట్పల్లి శాఖ



మెట్టుపల్లి, మే, 24,( తెలంగాణ పత్రిక )మెట్ పల్లి విశ్వహిందూ పరిషత్ ఆధ్వర్యంలో సబ్ కలెక్టర్ కు, ఎమ్మార్వో కు, మెట్టుపల్లి సిఐ లకు బక్రీద్ సందర్భంగా గోవుల అక్రమ రవాణానీ నియంత్రించడానికి వినతి పత్రం ఇవ్వడం జరిగింది .గోరక్ష చట్టం అమలు చేయాలని కోరుతూ సకల దేవత స్వరూపం గోమాత హిందువుల ఆరాధ్య దేవతగా పూజిస్తున్నాం వాటిని విచ్చలవిడిగా వధించి వ్యాపారం చేస్తున్నారని దీనిని వెంటనే నియంత్రించాలని హిందువుల మనోభావాలు కాపాడాలని వినతిపత్రం ఇవ్వడం జరిగిందని నిర్వాహకులు తెలిపారు.ఈ కార్యక్రమంలో విహెచ్పి ప్రఖండ కార్యదర్శి మర్రి భాస్కర్ జిల్లా ఉపాధ్యక్షులు పోహార్ తుకారాం నగర అధ్యక్షుడు అరిగేల సత్యనారాయణ,నగర ఉపాధ్యక్షులు గుండు ప్రభాకర్, నగర కర్యదర్శి వేములవాడ రాజశేఖర్,గో రక్షక్ర ప్రముఖ్ బోండ్ల రమేష్,గొనె వినయ్,వాగిలే వంశీ,ఇతర కార్యకర్తలు పాల్గొన్నా రు.

# నిజామాబాద్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో పిసిసి అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్ జన్మదిన వేడుకలు



నిజామాబాదు జిల్లా ప్రతినిధి ( తెలంగాణ పత్రిక ) మే 24: రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు,ఎమ్మెల్సీ మహేష్ కుమార్ గౌడ్ పుట్టినరోజు వేడుకలు శనివారం కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమాన్ని నగర కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు కేశ వేణు ఆధ్వర్యంలో కేక్ కట్ చేసి వేడుకలు నిర్వహించారు.ఈ సందర్భంగా నిజామాబాద్ నగరంలో పలు సేవా సంస్థలలో సేవక్రమాలు,ఆలయాలలో ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా రాష్ట్ర ఉర్దూ అకాడమీ చైర్మన్ తాహెర్ బిన్ హందాన్ పాల్గొన్నారు.ఈ సందర్భంగా రాష్ట్ర ఉర్దూ అకాడమీ చైర్మన్ తాహెర్ బిన్ హందాన్ మహేష్ కుమార్ గౌడ్ కు పుట్టినరోజు కానుకగా రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో,కార్పొరేషన్ ఎన్నికల్లో విజయం సాధించి ఆయనకు బహుమతిగా ఇవ్వాలని కార్యకర్తలకు పిలుపునిచ్చారు. ప్రభుత్వం చేస్తున్న సంక్షేమ పథకాలను ప్రజలకు చేరవేస్తూనే పార్టీని క్షేత్రస్థాయిలో బలోపేతం చేయడానికి మహేష్ కుమార్ గౌడ్ చేస్తున్న కృషిని విజయవంతం చేస్తూ పార్టీని బలోపేతం చేయాల్సిన బాధ్యత మన పైన ఉంది అని తెలిపారు. నగర కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు కేశ వేణు మాట్లాడుతూ... మహేష్ కుమార్ గౌడ్ బీసీ నాయకుడిగా ఎంతో ఎత్తుకు ఎదిగి అన్ని వర్గాల ప్రజల అభివృద్ధి కొరకు కృషి చేస్తూనే అన్ని వర్గాలను సమానంగా చూస్తున్న నాయకుడు అని తెలిపారు.ఈ కార్యక్రమంలో పిసిసి డెలిగేట్ శేఖర్ గౌడ్,జిల్లా గ్రంథాలయ చైర్మన్ అంతా రెడ్డి రాజారెడ్డి, రాష్ట్ర ఎన్ఎస్యుఐ ప్రధాన కార్యదర్శి వేణు రాజ్, సీనియర్ కాంగ్రెస్ నాయకులు రత్నాకర్, పిసిసి ప్రచార కమిటీ మెంబర్ జావిద్ అక్రమ్, పిసిసి మాజీ కార్యదర్శి రాంభూపాల్,జిల్లా కాంగ్రెస్ ఉపాధ్యక్షులు దయాకర్ గౌడ్,మార్కెట్ కమిటీ డైరెక్టర్ ఈసా,పార్లమెంట్ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు బొబ్బిలి రామకృష్ణ,జిల్లా సేవల అధ్యక్షులు సంతోష్,జిల్లా ఓబీసీ అధ్యక్షులు నరేందర్ గౌడ్,మహిళా కాంగ్రెస్ నాయకులు మఠం రేవతి, సుజాత,పోల ఉష, విజయలక్ష్మి,విజయ, అపర్ణ,అవిన్ రాజేష్,సిరికొండ గంగారెడ్డి పాల్గొన్నారు.

# సహారా ఇండియా బాధితుల సమావేశం




మందమర్రి టౌన్ మే 24 (తెలంగాణ పత్రిక ) తేదీ 25-05-2025 ఆదివారం రోజున ఉదయం 10:00 గంటలకు మందమర్రి లోని సింగరేణి హై స్కూల్ గ్రౌండులో సహారా ఇండియా బాధితుల సమావేశాన్ని ఏర్పాటు చేయనైనది . ఈ సమావేశంలో సహారా ఇండియా సంస్థలో మనం రాత్రనక పగలనకా కష్టపడి పైసా పైసా కూడా పెట్టుకున్న లక్షలాది రూపాయల డబ్బులను సహారా ఇండియా సంస్థలో డిపాజిట్ చేసిన బాధితులు కాల పరిమితి దాటి పోయి సంవత్సరాలు గడుస్తున్న ఈ సహారా ఆఫీసుల చుట్టూ చెప్పులు అరిగేలా తిరుగుతున్న సహారా ఖాతాదారులకు సహారా సంస్థ మన డబ్బులను చెల్లిస్తేరు.సహారా లో డిపాజిట్ చేసిన సింగరేణి విశ్రాంత ఉద్యోగులు, వయోవృద్ధులు ఒంటరి మహిళలు మరియు సీనియర్ సిటిజన్స్ ఇతరులు చాలా ఆర్థిక ఇబ్బందులు పడుతున్నారు. పై విషయాలపై సమావేశంలో చర్చించి డిపాజిట్ దారులకు సహారా సంస్థ నుండి మనం డిపాజిట్ చేసిన లక్షలాది రూపాయల డబ్బులను ఏ విధంగా రాబట్టుకోవాలని ఎవరెవరిని కలవాలి , మన ఎంపీ మన జిల్లా ఎమ్మెల్యే ను మనమందరము కలిసి వినతి పత్రాలు ఇచ్చి లక్షలాది మంది సహారా బాధితులకు న్యాయం చేసే విధంగా కృషి చేయగలరని విజ్ఞప్తి చేస్తే బాగుంటుందని నేను భావిస్తున్నాను. కావున సహారా బాధితులు అందరూ హాజరై తమ తమ అభిప్రాయాలు తెలియజేసి ఈ సమావేశాన్ని జయప్రదం చేయగలరని ప్రార్థన

# లారీ డ్రైవర్ అతివేగానికి నిండులిప్రాణం బలి



నల్లబెల్లి మే 24 (తెలంగాణపత్రిక)నల్లబెల్లి మండలంలోని జాతీయ రహదారి 365 పై లారీ డ్రైవర్ అతివేగానికి నిండు ప్రాణం బలి మరొకరు ప్రాణాపాయ స్థితిలో వివరాల్లోకి వెళితే హనుమకొండ జిల్లా ఆత్మకూరు మండలం సీతారాంపురం గ్రామానికి చెందిన బూస కుమార్ (35) పెండ్లి రాజులు శనివారం ద్విచక్ర వాహనం పై వరంగల్ జిల్లా నల్లబెల్లి మండలం వల్ల నరసయ్య పల్లి గ్రామంలో బంధువుల పెళ్లికి వెళ్తున్నారు. మండలంలోని రుద్రగూడెం జాతీయ రహదారి 365 పై వల్లే నరసయ్య పల్లి క్రాస్ వద్ద ద్విచక్ర వాహనాన్ని వెనుక నుండి అతివేగంగా వచ్చిన లారీ ఢీ కొట్టి ఈడ్చుకు వెళ్ళింది. ఈ ఘటనలో కుమార్ లారీ కింద బైక్ తో సహ ఇరుక్కొని అక్కడికక్కడే ప్రాణాలు వదిలాడు. తీవ్రగాయాల పాలైన రాజును స్థానికులు 108 వాహనంలో నర్సంపేట ఏరియా ఆసుపత్రికి తరలించారు. రాజు పరిస్థితి విషమంగా ఉన్నట్లు సమాచారం.



# 60 లక్షలు విలువ చేసే 20 క్వింటాళ్ల ప్రభుత్వ నిషేధిత నకిలీ పత్తి విత్తనాలు స్వాధీనం

## జిల్లాలో నకిలీ పత్తి విత్తనాలు విక్రయించిన, సరఫరా చేసిన కఠినచర్యలు :జిల్లా ఎస్పీ డివి శ్రీనివాసరావు

కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లా ప్రతినిధి (తెలంగాణ పత్రిక): కొమరం భీం ఆసిఫాబాద్ జిల్లా కాగజ్నగర్ రూరల్ పోలీస్ స్టేషన్ పరిధిలో 60 లక్షల విలువచేసే 20 క్వింటల్లా నకిలీ పత్తి విత్తనాలు జిల్లా టాస్క్ ఫోర్స్ టీమ్ స్వాధీన పరుచుకున్నట్లు జిల్లా ఎస్పీ డివి శ్రీనివాసరావు కాగజ్నగర్ రూరల్ పోలీస్ స్టేషన్ లో ఏర్పాటు చేసిన ప్రెస్ మీట్ నందు తెలిపారు. కొమురం భీమ్ ఆసిఫాబాద్ జిల్లా టాస్క్ ఫోర్స్ పోలీసులు నమ్మదగిన సమాచారం మేరకు శనివారం కాగాజ్నగర్ లో నివాసం ఉండే కొత్తపల్లి సదాశివ అనే వ్యక్తి నకిలీ బీటీ విత్తనాలను జిల్లాలో అమ్ముతున్నడన్న సమాచారం మేరకు శనివారం ఉదయం పెద్దవాగు దగ్గర అనుమానంగా వెళ్తున్న ఐచెర్ వ్యాన్ ఏ పి 39 టి వై 9741 ను ఆపి తనిఖీ చేయగా అందులో 20 క్వింటాళ్ల (సుమారు 60 లక్షలు విలువ )ప్రభుత్వ నిషేధిత నకిలీ బీటీ 3 రకం విత్తనాలను పట్టుకోవడం జరిగింది. కొత్తపల్లి సదశివ్ ను పట్టుకొని విచారించగా కరీంనగర్ జిల్లా మల్రిగడ్డ కి చెందిన వేణుగోపాల్ రెడ్డి అనే అతను సంతోష్ ద్వారా ఒక వాహనం లో వస్తున్నాయని చెప్పినాడు. సదశివ్ నకిలీ విత్తనాలను తీసుకోవడానికి వెళ్ళనప్పుడు టాస్క్ ఫోర్స్ సీఐ రాణా ప్రతాప్, ఎస్ఐ వెంకటేష్ తమ సిబ్బంది తో ఐచేర్ వ్యాన్ ను ఆపి తనిఖీ చేయగా అందులో ప్రభుత్వ నిషేధిత నకిలీ బీటీ విత్తనాలను పట్టుకోవడం జరిగింది అందులో ఉన్న డ్రైవర్ పుప్పాల లక్ష్మన్ (కర్నూల్ జిల్లా), వేణుగోపాల్ రెడ్డి ఆదేశాల మేరకు సంతోష్ తో కలసి కాగాజ్ నగర్ లో తీసుకొని వస్తున్న సమయం లో జిల్లా టాస్క్ ఫోర్స్ టీమ్ వారిని అదుపులోకి తీసుకున్నారు. 1: కొత్తపల్లి సదశివ్, కాగజ్ నగర్,



కాపు వాడ 2: పుప్పాల లక్ష్మణ్ ( డ్రైవర్), ఆంధ్ర ప్రదేశ్,కర్నూల్ జిల్లా, ఆదోని 3 : సంతోష్ కిషోర్, మహారాష్ట్ర, ఆహేరి .., పై ముగ్గురిని అరెస్టు చేయటం జరిగింది. 4: వేణుగోపాల్ రెడ్డి, (రాజన్న సిరిసిల్ల జిల్లా, చందుర్తి మండలం, మల్రిగడ్డ) పరారి లో ఉన్నట్లు, త్వరలో పట్టుకుంటామని ఎస్పి తెలిపారు. ఇంతటి భారీ మొత్తంలో నకిలీ పత్తి విత్తనాలు స్వాధీన పరుచుకోవడంలో ముఖ్యపాత్ర పోషించిన జిల్లా టాస్క్ ఫోర్స్ అధికారులు, సిబ్బందిని జిల్లా ఎస్పీ ప్రత్యేకంగా అభినందించారు. జిల్లాలో నకిలీ పత్తి విత్తనాలు గాని, నకిలీ ఏ విత్తనాలైనా సరఫరా చేసే వారిపై జిల్లా పోలీస్ శాఖ కఠిన చర్యలు తీసుకుంటుందని ఎస్పీ హెచ్చరించారు. కాగజ్నగర్ డిఎస్పి రామానుజం, టాస్క్ ఫోర్స్ ఇన్స్పెక్టర్ రాణా ప్రతాప్, కాగజ్నగర్ రూరల్ సిఐ శ్రీనివాసరావు, టాస్క్ ఫోర్స్ ఎస్. ఐ వెంకటేష్, కాగజ్నగర్ రూరల్ ఎస్సై సందీప్, టాస్క్ ఫోర్స్ సిబ్బంది మధు, రమేష్, మహమ్మద్, దేవేందర్, సంజీవ్, హోంగార్డ్ శేఖర్ , ఇతర పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

# మున్సిపల్ ఎన్నికల్లో కాంగ్రెస్ సత్తా చాటాలి

## - ఎం ఎల్ ఏ గండ్ర సత్యనారాయణ రావు..



జయ శంకర్ భూపాలపల్లి జిల్లా ప్రతినిధి,మే,24 (తెలంగాణ పత్రిక): త్వరలో జరగనున్న మున్సిపల్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ బలపరిచిన అభ్యర్థులను గెలిపించుకోవాలని, ప్రజల్లో మంచితనం ఉన్నవారికే అవకాశాలు ఉంటాయని, 30 వార్డుల్లో కాంగ్రెస్ నేతలు గెలుపొందాలని భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు అన్నారు. శనివారం భూపాలపల్లి జిల్లా కేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు ఇస్లావత్ దేవన్ అధ్యక్షతన పట్టణంలోని మొత్తం 30 వార్డుల ముఖ్య నేతలతో ఎన్నికల నిర్మాణ సన్నాహక సమావేశం జరిగింది. ఈ సమావేశానికి ముఖ్య అతిథులుగా కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు, ట్రేడ్ ప్రమోషన్ కార్పొరేషన్ చైర్మన్ అయిత ప్రకాష్ రెడ్డి, జిల్లా పరిశీలకులు మాసంపెల్లి లింగాజి తో కలిసి భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. క్షేత్ర స్థాయి నుండి పార్టీ నిర్మాణంలో సామాజిక న్యాయం పాటిం ద్వారా ఇతర రాష్ట్రాలకు ఆదర్శంగా నిలుద్దామని కాంగ్రెస్ రాష్ట్ర వ్యవహారాల ఇన్చార్జి మీనాక్షి నటరాజన్ అన్నారని గుర్తు చేశారు గ్రామస్థాయి నుండి జిల్లా స్థాయి వరకు పార్టీ ప్రక్షాళనలో పీసీసీ పరిశీలకుల బాధ్యత అత్యంత కీలకమైంది అన్నారు రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో గెలుపే లక్ష్యంగా పనిచేయాలని ఎమ్మెల్యే సూచించారు. త్వరలో జరగనున్న మున్సిపాలిటీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ బలపరిచిన అభ్యర్థులను గెలిపించుకోవాలన్నారు.

# నిజామాబాదు ప్రభుత్వ ఆసుపత్రి లో పండ్లు పంపిణి చేసిన కోనేరు సాయి కుమార్

నిజామాబాదు జిల్లా ప్రతినిధి ( తెలంగాణ పత్రిక ) మే 24 :తెలంగాణ రాష్ట్ర పిసిసి అధ్యక్షులు బొమ్మ మహేష్ కుమార్ గౌడ్ జన్మదిన సందర్భంగా నిజామాబాద్ ప్రభుత్వాసుపత్రిలో శనివారం పండ్ల పంపిణీ కార్యక్రమం కోనేరు సాయికుమార్,మాజీ విద్యార్థి నాయకులు మాజీ కౌన్సిలర్ కుర్రో రాష్ట్ర అధ్యక్షులు చేతుల మీదుగా పంపిణీ చేశారు. నిరుపేద ప్రజలు అందరికీ అరటి పండ్లు,మోసంబి, సేపులు,వైద్యం తీసుకుంటున్న ప్రజలకు బెడ్డు వద్ద అందజేసి, మహేష్ కుమార్ గౌడ్ జన్మదిన సందర్భంగా మీరు త్వరగా కోలుకోవాలని మహేష్ కుమార్ గౌడ్ ఆశిస్తున్నారని తెలిపారు. ఈ కార్యక్రమం కోనేరు సాయికుమార్,మాజీ విద్యార్థి నాయకులు మాట్లాడుతూ నిరుపేద కుటుంబంలో పుట్టినటువంటి బడుగు బల హీనవర్గాల ముద్దుబిడ్డ నిజామాబాద్ జిల్లా ముద్దుబిడ్డ బొమ్మ మహేష్ కుమార్ గౌడ్ ఇంకా ఎన్నో ఉన్నత పదవులు అధిరోహించాలని,నిండు నూరేళ్లు వారికి భగవంతుడు ఆయురారోగ్యాలు ప్రసాదించాలని,రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సారధ్యంలో జాతీయ కాంగ్రెస్ పార్టీ నాయకులు రాహుల్ గాంధీ నేతృత్వంలో,సోనియా గాంధీ ఆశయాల మేరకు రాష్ట్రంలో రేవంత్ రెడ్డి మహేష్ కుమార్ గౌడ్ నిరుపేదలకు రాజు ఆరోగ్యశ్రీ 10 లక్షలు మంజూరు చేయడం, ప్రమాణ స్వీకారం చేసిన తెల్లారితే రేవంత్ రెడ్డి మహిళలకు ఉచితంగా ఆర్టీసీ బస్సు ప్రయాణం కల్పించడం,200 యూనిట్ల వరకు కరెంటు ఫ్రీగా నిరుపేదలకు ఇవ్వడం,500 కే గ్యాస్ సిలిండర్లు అందివ్వడం, ఇల్లు



లేని నిరుపేదలకు ఇందిరమ్మండ్ల పథకాన్ని ప్రారంభించడం,ఇలాంటి అనేక కార్యక్రమాలు తెలంగాణ రాష్ట్రంలో బీసీ కులగలను తో పాటు ఎస్సీ, ఎస్టీల యొక్క కులగనాన్ని కూడా నిర్వహించి,ప్రతి నిరుపేదకు అభివృద్ధి పొలాలు అందే విధంగా దూసుకుపోతున్న కాంగ్రెస్ పార్టీ సారధ్య నాయకుడు మహేష్ కుమార్ గౌడ్ కి శుభాకాంక్షలు తెలిపారు. ఇక ఇంకా ఈ కార్యక్రమంలో సీతయ్య డీసీఈఓ కార్యదర్శి నాయక్,నటరాజ్ గౌడ్ బీసీ నాయకులు రవి రాము తదితరులు పాల్గొన్నారు.

# పబ్లిక్ ప్రాసిక్యూటర్స్, కోర్టు డ్యూటి అధికారులతో కో-ఆర్డినేషన్ మీటింగ్



:సంగారెడ్డి కాంసెస్సీ (తెలంగాణ పత్రిక) మే 24: వీలైనన్ని ఎక్కువ కేసులలో దోషులకు శిక్ష పడేలా చూడాలి.. మర్డర్, పోక్సో, అత్యాచార మరియు మాదక ద్రవ్యాల కేసులలో దోషులు తప్పించుకోవడానికి వీలులేదు.చట్టం ముందు దోషులకు శిక్ష పడినప్పుడే తిరిగి నేరం చేయడానికి వెనకడుగు వేస్తారు.., ప్రజలలో పోలీసుల పై నమ్మకం పెరుగుతుంది. : జిల్లా ఎస్పీ పరితోష్ పంకజ్ ఐపిఎస్. శనివారం నాడు జిల్లా పోలీసు కార్యాలయంలో పబ్లిక్ ప్రాసిక్యూటర్స్, కోర్టు డ్యూటి అధికారులతో కో–ఆర్డినేషన్ మీటింగ్ ఏర్పాటు చేయడం జరిగిందని జిల్లా ఎస్పీ తెలియజేశారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ.. ప్రతి కేసులో నాణ్యమైన ఇన్వెస్టిగేషన్ను త్వరితగతిన పూర్తి చేసి, నిర్ణీత సమయంలో కేస్ ఫైల్ కోర్టు కు పంపేవిధంగా చూడాలని డియస్పీలకు సూచించారు. కోర్ట్ డ్యూటి అధికారులు చార్జ్ షీట్ దాకలు మొదలుకొని, తీర్పు వెలువడే వరకు ఫిర్యాది, బాదితులకు అండగా ఉంటూ, నిందితులు సాక్షులను ఇబ్బందులు కలిగించకుండా చూడాలన్నారు. వీలైనన్ని ఎక్కువ కేసులో దోషులకు శిక్ష పడేలా చూడాలని, పోక్సో, అత్యాచార కేసులలో దోషులు తప్పించుకోవడానికి వీలులేదు అన్నారు. చట్టం ముందు దోషులకు శిక్ష పడినప్పుడే తిరిగి నేరం చేయడానికి వెనకడుగు వేస్తారని, ప్రజలలో పోలీసుల పై నమ్మకం పెరుగుతుందని అన్నారు. కోర్ట్ డ్యూటి అధికారులు కోర్ట్ అధికారులతో మంచి కమ్యూనికేషన్ కలిగి వివిధ కేసులలో ఎలాంటి పెండింగ్ లేకుండా చూడాలని, శిక్ష పడేలా ఫిర్యాది, సాక్షులకు గైడ్ చేయాలని అన్నారు. అనంతరం సిబ్బందిని ఉద్దేశించి మాట్లాడుతూ.. కోర్ట్ డ్యూటి పోలీసు అధికారులు వారానికి ఒక్కసారి సంభందిత యస్.హెచ్.ఓ లతో కో–ఆర్డినేషన్ మీటింగ్ పెట్టుకొని, వివిధ కేసులల్లో సమన్స్, కేసు ప్రాపర్టీ వంటి అంశాల గురించి చర్చించాలని అన్నారు. డ్యూటి పరంగా ఎలాంటి సమస్యలున్న నేరుగా నా దృష్టికి తీసుకురావాలని సూచిస్తూ.., విధి నిర్వహణలో అలసత్వం చూపరాదని అన్నారు. అనంతరం అదనపు పబ్లిక్ ప్రాసిక్యూటర్ యం.సత్యనారాయణ మాట్లాడుతూ.. వివిధ కేసులలో సైంటిఫిక్, ఎలక్ట్రానిక్ సాక్షాదారాలు చాలా కీలకం అని, ఈ సాక్షాదారాల వలన నిందితులు తప్పించుకోవడానికి అవకాశం లేదని ప్రతి కేసులో సైంటిఫిక్, వీడియో, ఫోటో గ్రాఫి, చాలా కీలకం అన్నారు. వివిధ కేసులలో యస్.హెచ్.ఓ లకు తగు సలహాలు సూచనలు చేసు, ఎల్లవేళలా సహాయకారిగా ఉంటామని ఆయన తెలియజేశారు. ఈ కార్యక్రమంలో డీటీసీ అదనపు శ్రీనివాస్ రావ్, సంగారెడ్డి డియస్పి సత్యయ్య గౌడ్, పటాన్ చెర్వు డియస్పి ప్రభాకర్, నారాయణఖేడ్ డియస్పి వెంకట్ రెడ్డి, అదనపు పబ్లిక్ ప్రాసిక్యూటర్ యం. సత్యనారాయణ, రాజేశ్వర్, సూర్ రెడ్డి, విజయ్ శంకర్ రెడ్డి, స్వాతి, లతీఫ్ ఉర్ రహమాన్, రజిత రథోడ్, స్వాతి గౌడ్, సుభాష్, డీసీఆర్బీ ఇన్స్పెక్టర్ రమేష్, కోర్ట్లైజనింగ్ అధికారి సత్యనారాయణ కోర్ట్ డ్యూటి అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# భారీగా నిషేదిత గంజాయిని పట్టుకున్న జిల్లా పోలీసులు

## వాహన తనిఖీలలో మూడు కోట్ల నలభై తొమ్మిది లక్షల రూపాయల విలువ చేసే నిషేదిత గంజాయిని స్వాదీనం చేసుకున్న పోలీసులు







కొత్తగూడెం ఆర్ సి మే 24 (తెలంగాణ పత్రిక ) భద్రాద్రి కొత్తగూడెం జిల్లా. ఈ రోజు అనగా 24.05.2025 ఉదయం 11:30 గంటలకు విశ్వసనీయ సమాచారం మేరకు టేకులపల్లి పోలీసులు మరియు సీసీఎస్ పోలీసులు సంయుక్తంగా టేకులపల్లి పోలీస్ స్టేషన్ పరిధిలోని ముత్యాలంపాడు క్రాస్ రోడ్ సమీపంలో గల ఏ సి ఏ ,సులానగర్ మినిస్ట్రీ చర్చ్ వద్ద నిర్వహించిన వాహన తనిఖీలలో ఎస్కార్ట్ గా వస్తున్న కారు నెంబర్ %ఎ=05దీఖ%6032 మరియు %ఎ=63జు%7315 అను నంబరు గల ఐచర్ వ్యాన్ ను ఆపి తనిఖీ చేయగా 698 కిలోల ప్రభుత్వ నిషేదిత గంజాయిని గుర్తించడం జరిగింది.సుమారుగా 3,49,00,000/– రూపాయల విలువ గల ఇట్టి గంజాయిని పోలీసులు స్వాదీనం చేసుకోవడమైనది. ఐచర్ వ్యానులో ఉన్న ముగ్గురు వ్యక్తులను కారులో ఉన్న ముగ్గురు వ్యక్తులను అదుపులోకి తీసుకొని విచారణ చేపట్టడం జరిగింది.ఇట్టి నిషేధిత గంజాయిని అమ్మిన వ్యక్తులపైన,కొనుగోలు చేసిన వ్యక్తులు మరియు రవాణా చేస్తున్న వ్యక్తులందరిపై కేసు నమోదు చేసి అట్టి రవాణాకు ఉపయోగించిన ఐచర్ మరియు కారు ను మరియు 5 మొబైల్ ఫోన్లను కూడా సీజ్ చేయడం జరిగినది. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం సీలేరు అటవీ ప్రాంతం నుండి హర్యానా రాష్ట్రం,కురుక్షేత్ర ప్రాంతానికి అక్రమంగా ఇట్టి గంజాయిని రవాణా చేస్తున్నట్లు విచారణలో తేలింది.పట్టుబడిన నిందితులందరూ కురుక్షేత్ర జిల్లాకు చెందిన ప్రిన్స్ కుమార్ ఆదేశాలతో పార్సిల్ సర్వీస్ మాటున ఇట్టి గంజాయిని రవాణా చేస్తూ పట్టుబడ్డారు. పట్టుబడిన ఆరుగురు వ్యక్తుల వివరాలు. ఏ 1). సందీప్ కుమార్ ఏ తండ్రి రింకు .బల్వీర్ సింగ్, 35 సం , కశ్యప్, డ్రైవర్ ఆర్ ఓ .జెగ్నకేర,కురుక్శ్హేత్ర జిల్లా,హర్యానా రాష్ట్రం. ఏ 2). లక్వీందర్ తండ్రి. పప్పు, 21 సం , చిర్నర్ (హరిజన్), వృతి : ఐచెర్ క్లీనర్, ఆర్ ఓ. సప్లి గాడి (వి ), కౌతాన్ జిల్లా , హర్యానా రాష్ట్రం. ఏ 3).అమర్ నాథ్ కుమార్ ఏ అమర్ నాథ్ తండ్రి. సంశేరు సింగ్,26 సం ,వృత్తి: ఎలక్ట్రీషియన్ ఆర్ ఓ ,.కురుక్షేత్ర జిల్లా,హర్యానా రాష్ట్రం. ఏ 4).పవన్ కుమార్ తండ్రి. అశోక్ కుమార్, 34 సం శర్మ, వృతి: కార్ డ్రైవర్ ఆర్ ఓ. పానిపట్ జిల్లా, హర్యానా రాష్ట్రం. ఏ 5).రాజ్ కుమార్ ఏ వినోద్ తండ్రి, దిల్ రామ్, 33 సం %ం%,రాడ్ బెండింగ్ వర్కర్, ఆర్వో .జోగ్నకేర,కురుక్శ్హేత్ర జిల్లా, హర్యానా రాష్ట్రం. ఏ 6). కృషన్ కుమార్ ఏ కాలే తండ్రి.జిలే సింగ్, 35 సం వృత్తి: కార్ డ్రైవర్ ఆర్ ఓ..గోహన,సోనిపత్ జిల్లా, హర్యానా రాష్ట్రం. అమ్మిన వ్యక్తి వివరాలు: ఏ 7) హరి ఖారా ఏ 8) ప్రిన్స్ కుమార్ ఆర్ ఓ. హర్యానా రాష్ట్రం ( రిసీవర్ ). ఈ రోజు పట్టుబడిన ఇద్దరు వ్యక్తులను జ్యుడిషియల్ రిమాండ్ నిమిత్తం కోర్టునకు తరలించడం జరిగినది.నిషేధిత గంజాయి అక్రమ రవాణాను సమర్థవంతంగా అడ్డుకుని నిందితులను చాకచక్యంగా పట్టుకున్న టేకులపల్లి సిఐ టి.సురేష్,ఎస్సై ఏ .రాజేందర్,సిసిఎస్ ఇన్స్పెక్టర్ రమాకాంత్,ఎస్సైలు ప్రవీణ్,రామారావు మరియు సిబ్బందిని ఎస్పి రోహిత్ రాజు ఐపిఎస్ ప్రత్యేకంగా అభినందించారు.

# ఇంటి పన్ను వసూళ్లపై విచారణ

## - గట్లమల్యాల పంచాయితీ రికార్డుల స్వాధీనం
## - గ్రామస్తులను వివరాలు అడిగి తెలుసుకున్న డీఎల్పీవో

నంగునూరు, మే 24 (తెలంగాణ పత్రిక): సిద్దిపేట జిల్లా నంగునూరు మండలం గట్ల మల్యాల గ్రామ పంచాయతీ రికార్డులను డివిజనల్ పంచాయతీ అధికారి మల్లికార్జున్ రెడ్డి శుక్రవారం తనిఖీ చేశారు. గ్రామంలో వసూలు చేస్తున్న ఇంటి పన్నులకు ఇస్తున్న రసీదులకు, ఆన్లైన్లో జమ చేస్తున్న డబ్బులకు పొంతన కుదరడం లేదని ఇటీవల జిల్లా అదనపు కలెక్టర్ కు గ్రామానికి చెందిన వనపర్తి శివకుమార్ అనే యువకుడు ఫిర్యాదు చేశారు. ఒక ఇంటి పన్ను రూ.1000 లకు రసీదు ఇవ్వగా, ఆన్లైన్లో చూస్తే రూ.577 లు మాత్రమే జమ చేసినట్లు చూపిస్తోందని ఫిర్యాదులో పేర్కొన్నాడు. విచారణ జరిపి తగు చర్యలు తీసుకోవాలని కోరాడు. ఈ ఫిర్యాదుకు స్పందించిన జిల్లా అదనపు కలెక్టర్ ఆదేశాల మేరకు డీఎల్పీవో మల్లికార్జున్ రెడ్డి శుక్రవారం గట్ల మల్యాల గ్రామపంచాయతీకి వెళ్లి విచారణ జరిపారు. గ్రామస్తులను అడిగి వివరాలను తెలుసుకున్నారు. ఈ సందర్భంగా గ్రామస్తులు డీఎల్పీఓతో మాట్లాడుతూ ఉపాధి హామీ పనులు నిర్వహించిన బృందంలోని ఎవరైనా ఒక సభ్యుడు ఇంటి పన్ను చెల్లించడం ఆలస్యం అయితే ఆ బృందం మొత్తానికి ఉపాధి హామీ పనులను పంచాయితీ కార్యదర్శి ఆపివేస్తున్నారని చెప్పారు. వీధి దీపాలు బిగించాలని అడిగినా, మురికి కాలువలను శుభ్రం



చేయాలని చెప్పినా ఇంటి పన్ను చెల్లిస్తేనే ఆ పనులు చేస్తామంటూ సతాయిస్తున్నారని ఆరోపించారు. ఈ సందర్భంగా డీఎల్పీవో మల్లికార్జున్ రెడ్డి గ్రామంలోని మురికి కాలువలను, వీధులను పరిశీలించారు. పూర్తి విచారణ నిమిత్తం పంచాయితీ అధికారులను స్వాధీనం చేసుకున్నారు. డీఎల్పీవో వెంట ఇన్చార్జి ఏపీవో ప్రభాకరరావు ఉన్నారు.

# భారీ వర్షాలతో వరి కొనుగోలు కేంద్రాలను తనిఖీ చేసిన తాసిల్దార్ శ్రీనివాస్ రావు

మామడ మండల్ రిపోర్టర్ మే 24( తెలంగాణ పత్రిక): మామడ మండలంలో పొన్కల్ గ్రామం వరి కొనుగోలు కేంద్రాన్ని శనివారం రోజున మామడ తాసిల్దార్ శ్రీనివాస్ రావు తనిఖీ చేశారు తనకి చేసిన అనంతరం అక్కడే ఉన్న కొనుగోలు సెంటర్ సిబ్బందిని ఇదివరకు జరిగిన కొనుగోలు వివరాలను అడిగి తెలుసుకున్నారు ధాన్యం కొనుగోలను వేగవంతం చేయాలని అక్కడి సిబ్బందిని తాసిల్దార్ శ్రీ శ్రీనివాస్ రావు సూచించారు అక్కడే ఉన్న రైతులతో వారు మాట్లాడుతూ ఈ గ్రామంతో పాటుగా ఈ మండలంలో కొనుగోలు కేంద్రంలో ఉన్నటువంటి వరి ధాన్యాన్ని రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ప్రభుత్వం తరపున చర్యలు తీసుకుంటామని మామడ తాసిల్దార్ శ్రీనివాసరావు అన్నారు వీరితో పాటుగా ఆత్మ డైరెక్టర్ నర్సారెడ్డి సిసి సవిత రైతులు తదితరులు ఉన్నారు



# రోడ్డు నిర్మాణ పనులు పూర్తి చేయాలి

## సిపిఎం కొండపాక మండల కమిటీ డిమాండ్

కొండపాక, మే 24,(తెలంగాణ పత్రిక):కొండపాక మండలంలోని వివిధ గ్రామాలలో అసంతృప్తిగా ఉన్నటువంటి రోడ్లను వర్షాకాలం దృష్టిలో పెట్టుకొని రోడ్లన్నీ బీటీ రోడ్లుగా మార్చి బ్రిడ్జిలు నిర్మించాలని సిపిఎం కొండపాక మండల కమిటీ డిమాండ్ చేసింది. శనివారం రవీంద్ర నగర్ ప్రజాసంఘాల ఆఫీసు వద్ద సిపిఎం మండల కమిటీ సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ సమావేశానికి సిపిఎం పార్టీ జిల్లా కమిటీ సభ్యులు అమ్ముల బాల్ నర్సయ్య ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడుతూ దుద్దెడ నుండి అంకిరెడ్డిపల్లి, బందారం రైల్వే బ్రిడ్జి వద్ద కల్వర్టు నిర్మాణం చేపట్టి పూర్తి చేయాలని డిమాండ్ చేశారు. ఈ వర్షాకాలన్ని దృష్టిలో పెట్టుకొని వెంటనే పూర్తి చేయాలని అన్నారు. వర్షం పడితే అంకిరెడ్డిపల్లి, బందారం ప్రజలకు ఇబ్బందులు ఏర్పడతాయన్నారు. బందారం గ్రామంలో ఉన్నటువంటి రోడ్డును వెంటనే పూర్తి చేయాలని డిమాండ్ చేశారు. జనగామ రోడ్డు నుండి వెలికట్ట ఆరేపల్లి మీదుగా హైదరాబాద్ రోడ్డు వరకు బీటి రోడ్డు నిర్మాణం చేపట్టాలని అనేకసార్లు ప్రభుత్వం, అధికారుల దృష్టి తీసుకుపోయిన ఎలాంటి ఫలితం లేదన్నారు. వెంటనే రోడ్డు నిర్మాణం చేపట్టి ప్రజలకు అందుబాటులోకి తేవాలని కోరారు. విశ్వనాథ్ పల్లి, రవీంద్ర నగర్ గ్రామపంచాయతీ పరిధిలో ఇంకుడు గుంతల పేరుతో డ్రైనేజీని మూసివేయడంతో వర్షం పడిందంటే నీరు బయటకు వెళ్లే పరిస్థితి లేక దోమల బెడదతో ప్రజలకు అనేక రకాల రోగాలు వస్తున్నాయని వెంటనే గ్రానేజీని నిర్మాణం చేపట్టాలని డిమాండ్



చేశారు. మండలంలో వ్యవసాయ వడ్ల శాశ్విత మార్కెట్ కేంద్రాలు లేక రైతులు అనేక ఇబ్బందులు పడుతున్నారని, ఆర్ అండ్ బి రోడ్లపై వడ్లు ఆరబోస్తే ప్రమాదాలు జరిగి ప్రాణాలు పోయే పరిస్థితి ఏర్పడిందన్నారు. వెంటనే గ్రామాలలో వ్యవసాయ మార్కెట్ కేంద్రాలను ఏర్పాటు చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. కొన్ని గ్రామాలలో ప్రభుత్వ భూములు ఉన్న వాటిని వినియోగంలోకి తేవడంలో నిర్లక్ష్యం వహిస్తున్నారని మండిపడ్డారు. వెంటనే ప్రభుత్వ భూములను, దేవాదాయ భూములను ప్రభుత్వం స్వాధీనం చేసుకొని వ్యవసాయ మార్కెట్లు లేక ప్రజా సౌకర్యార్థం ఫంక్షన్ హాల్స్, ఇందిరమ్మ ఇండ్ల స్థలాలకు ఇవ్వాలని కోరారు. లేనిపక్షంలో మండలంలోని గ్రామాల ప్రజలను సమీకరించి ఆందోళన చేపట్టవలసి వస్తుందని హెచ్చరించారు. ఈ కార్యక్రమానికి సిపిఎం మండల కమిటీ సభ్యులు మూడోజు కనకాచారి అధ్యక్షత వహించారు. మండల కమిటీ సభ్యులు జగపతి నాగరాజు, తటోజు రవీంద్ర చారి, ప్రభాకర్, నర్ర ప్రతాపరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# రెండు నిరుపేద కుటుంబాలకు అల్లం బాలకిషోర్ రెడ్డి ఆర్థిక సహాయం

**- అందించిన కాంగ్రెస్ పార్టీ నాయకులు....**

పరకాల నియోజకవర్గం మే 24 (తెలంగాణ పత్రిక) గంగాదేవి పల్లి మచ్చాపూర్ గ్రామాలకు చెందిన ఇట్ట నాగరాజు గొడుగు హనుమంతు ఇటీవల అనారోగ్యంతో మరణించిన విషయం తెలుసుకొని వారి కుటుంబాలను పరామర్శించి, ప్రగాఢ సానుభూతి తెలియజేసి, ప్రముఖ పారిశ్రామికవేత్త,ప్రజా సేవకులు అల్లం బాలకిషోర్ రెడ్డి ఆర్థిక సహాయం 10000/- పదివేల రూపాయలు వారి కుటుంబాలకు అందజేసిన మండల నాయకులు అల్లం మర్రెడ్డి జిల్లా కాంగ్రెస్ నాయకులు వీరగోని రాజ్ కుమార్ ..ఈ కార్యక్రమంలో పాల్గొన్న గంగాదేవి పల్లి (తాజా మాజీ) సర్పంచ్ మల్లారెడ్డి ,మాజీ సర్పంచ్ ఇట్టా శాంతి, పెండ్లి లింగమూర్తి, మేడిద ప్రవీణ్, మేడిద కృష్ణ, ఎరుకల రాజయ్య, పెండ్లి కొమురెల్లి, కడ్దూరి రాజిరెడ్డి, కడ్దూరి మల్లారెడ్డి, మామిండ్ల లింగమూర్తి, చల్ల రాజు, సింగిరెడ్డి రమేష్,మంద రమేష్, బత్తిని భాస్కర్, గటికె అశోక్, వీరభద్రయ్య, బోడకుంట్ల మహేందర్, నమిండ్ల రవి, నమిండ్ల ప్రసాద్, గొడుగు కర్ణాకర్, గొడుగు మహేష్ మరియు తదితరులు పాల్గొన్నారు......





# పార్థివదేహానికి నివాళులర్పించిన బిఆర్ఎస్ పార్టీ డివిజన్ నాయకులు

నర్సంపేట మే 24 (తెలంగాణ పత్రిక) నర్సంపేట నియోజకవర్గ%శీ% నమస్తే తెలంగాణ నర్సంపేట సీనియర్ రిపోర్టర్ పిట్టల కుమార్ తల్లి పిట్టల విజయ ఈరోజు ఉదయం మరణించగా వారి మృతదేహానికి పూలమాల వేసి నివాళులర్పించిన జిల్లా నాయకులు డాక్టర్ లెక్కల విద్యాసాగర్ రెడ్డి , పట్టణ పార్టీ అధ్యక్షులు, నాగేల్లి వెంకటనారాయణ గౌడ్, మండల పార్టీ అధ్యక్షులు నామాల సత్యనారాయణ, బి ఆర్ టి యు జిల్లా అధ్యక్షులు గోనే యువరాజు, మాజీ జడ్పీ కో ఆప్షన్ నెంబర్ మహమ్మద్ రఫీ ,కుసుమ నరేందర్...



# చనిపోయిన నిరుపేద వ్యక్తి కుటుంబానికి 50 కిలోల అందజేసిన చౌదరి శ్రీనివాస్

మెదక్ జిల్లా చేగుంట మండల్ మే 24(తెలంగాణ పత్రిక) దుబ్బాక నియోజకవర్గం కాంగ్రెస్ ఇన్చార్జి చెరుకు శ్రీనివాస్ రెడ్డి ఆదేశాల మేరకు చేగుంట మండలం ఇబ్రహీంపూర్ గ్రామంలో మొయ్య నర్సవ్వ. చనిపోయిన విషయం తెలుసుకొని. చేగుంట మండల్. కిసాన్ సెల్ అధ్యక్షులు చౌదరి శ్రీనివాస్ ఈరోజు 50కిలోల బియ్యం ఇవ్వడం జరిగిందిఈ కార్యక్రమం లో ఎగ్గడి శేఖర్ కొమ్ము శ్రీనివాస్ మొయ్య రాజు ఎగ్గడి నర్సింలు మోడమైన బాలేల్లం ఎగ్గడి వెంకటి వాళ్ళు పాల్గొన్నారులి



# మహిళా శక్తికి నిదర్శనం అహల్య భాయ్ హెూల్కర్

**- అర్బన్ ఎమ్మెల్యే ధన్ పాల్**



నిజామాబాద్ జిల్లా ప్రతినిధి ( తెలంగాణ పత్రిక ) మే 24: అహల్య భాయ్ హోల్కర్ 300వ జయంతి ఉత్సవాల సందర్భంగా నీలకంఠేశ్వర ఆలయంలో ప్రత్యేక పూజ %ఽ% హారతి కార్యక్రమాలు నిర్వహించడం జరిగింది ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఇందూర్ అర్బన్ శాసనసభ్యులు ధన్ పాల్ సూర్యనారాయణ హాజరయ్యారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతు... మహారాణి అహల్యాబాయి హోల్కర్ హిందూ దేవాలయాలకు గొప్ప మార్గదర్శకురాలు మరియు నిర్మాణకర్త అన్నారు.ఆమె భారతదేశం అంతటా వందలాది దేవాలయాలు మరియు ద్వారక నుంచి మొదలుకొని వారణాసి, ఉజ్జయిని, నాసిక్, గయ, వైద్యనాథ్ ఆలయం (మహారాష్ట్ర) వంటి ప్రాంతాల్లో ధర్మశాలలు నిర్మాణం చేశారన్నారు.1780లో ప్రసిద్ధ కాశీ విశ్వనాథ ఆలయ పునరుద్ధరణ మరియు మరమ్మత్తు ఆమె అత్యంత ముఖ్యమైన కృషి ఉందని తెలియజేసారు.అహల్య భాయ్ పాలనలో పక్షపాతం లేకుండా న్యాయ పరిపాలన నిర్వహించడంలో ఖ్యాతిని సంపాదించిందని దానికి ఉదా: ఆమె తన ఏకైక కుమారుడిని ఏనుగుతో చితకబాది మరణశిక్ష విధించిందం అన్నారుఆమె తన పాలనలో పిల్లలు లేని వితంతువు ఆస్తిని జప్తు చేసే సాంప్రదాయ చట్టాన్ని తొలగించడంతో సహా కొన్ని మైలురాయి నిర్ణయాలు కూడా తీసుకుందన్నారు.ఈ దేశ ప్రజలు ఎమర్జెన్సీ విధించి, హిందువులకు బలవంతంగా కుటుంబ నియంత్రణ ఆపరేషన్ చేయించి ఈ దేశాన్ని విచ్ఛిన్నం చేసిన ఇందిరా చరిత్ర కాదు తెలుసుకోవాలిందని. అహల్య భాయ్, ఝాన్సీ లక్ష్మి భాయ్, రాణి రుద్రమ్మ, ఛత్రపతి శివాజిని తయారు చేసిన జిజియా భాయ్ లాంటి ధీర వనితల చరిత్ర తెలుసుకోవాలని,వారిని ఆదర్శంగా తీసుకోవాలన్నారు.నేడు సమాజంలో హిందువులపైన జరుగుతున్నా దాడులు, హిందూ దేవాలయాలపైన జరుగుతున్నా దాడులను హిందువులుగా అందరం సంఘటితం అయి ప్రతిఘటించాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో నాగోళ్ళ లక్ష్మీనారాయణ, ప్రోగ్రాం కన్వినర్ పోతంకర్ లక్ష్మినారాయణ, కో కన్వినర్ ప్రవళిక, శ్రవంతి, జ్యోతి బిజెపి మండల అధ్యక్షులు, కార్పొరేటర్లు, నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# మల్లాపూర్ మండలంలో ఆర్టీసీ రవాణా సౌకర్యాలు మెరుగుపరచండి

**- నియోజకవర్గ సమస్యలపై మంత్రి పొన్నం ని కలిసిన జువ్వాడి నర్సింగరావు**



మల్లాపూర్ మే 24 (తెలంగాణ పత్రిక) హైదరాబాద్ లో మంత్రి పొన్నం ప్రభాకర్ గౌడ్ ఇంటి వద్ద కోరుట్ల నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి జువ్వాడి నర్సింగరావుతో పాటు కిసాన్ సెల్ జిల్లా అధ్యక్షులు ఏలాల జలపతి రెడ్డి రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ గౌడ్ ను కలవడం జరిగింది. మంత్రితో మాట్లాడుతూ మల్లాపూర్ మండలం యొక్క వివిధ అభివృద్ధి పనుల గురించి మాట్లాడడం జరిగింది. రవాణా వ్యవస్థలోని మల్లాపూర్ మండల కేంద్రంలోని ప్రజలు చాలా ఇబ్బందులు పడుతున్నారని మండల కేంద్రానికి కోరుట్ల డిపో నుండి ఒక బస్సు కూడా లేకపోవడం మెట్పల్లి డిపో ఒక బస్ మాత్రమే నడవడం ద్వారా మండల కేంద్రంతో పాటు మండల ప్రజలకు రవాణా సౌకర్యం తక్కువగా ఉండి దాని కొరకై కోరుట్ల డిపో నుండి గుండంపల్లి మల్లాపూర్ ఖానాపూర్ ప్రత్యేక బస్సు నడిపించాలని అలాగే మెట్పల్లి డిపో నుండి మల్లాపూర్ దామరస్ పెళ్లి వాల్గొండకు ప్రత్యేక బస్సు నడిపించాలని గురించి చర్చించడం జరిగింది. స్పందించిన మంత్రి నెరవేరుస్తారని మాట ఇవ్వడం జరిగింది. దీనికి కోరుట్ల ఇన్చార్జి నర్సింగరావు, జలపతి రెడ్డి కృతజ్ఞత తెలపడం జరిగింది.

# పరీక్షా కేంద్రాన్ని పరిశీలించిన కలెక్టర్

**- జిల్లా కలెక్టర్ ఎం. మనుచౌదరి**



సిద్దిపేట జిల్లా ప్రతినిధి, మే 24 (తెలంగాణ పత్రిక):సిద్దిపేట ప్రభుత్వ డిగ్రీ కళాశాలను జిల్లా కలెక్టర్ ఎం.మనుచౌదరి శనివారం సందర్శించారు. ఈనెల 25న ఆదివారం డిగ్రీ కాలేజీలో నిర్వహించనున్న గ్రామ పాలన అధికారుల పరీక్ష ఏర్పాట్లను పరిశీలించారు. ఈ సందర్భంగా పరీక్ష నిర్వహించే గదులను పరిశీలించి గాలి, వెలుతురు సరిగా వచ్చేలా చూడాలని, గోడ గడియారం ఏర్పాటు చేయాలని, త్రాగునీరు అందుబాటులో ఉంచాలని, ఎలాంటి అవాంఛనీయ సంఘటన జరగకుండా పోలీస్ .బందోబస్తు ఏర్పాటు చేయాలని అన్నారు. పరీక్ష రాసే అభ్యర్థులను ఉదయం 9:30 కు పరీక్ష హాల్లోకి అనుమతించి పరీక్ష పూర్తయ్యే 1:30 గంటల వరకు బయటకు పంపరాదని అన్నారు. ఇన్విజిలేటర్లతో మాట్లాడుతూ పరీక్షకు 142 మంది అభ్యర్థులు హాజరవుతారని ఉదయం 10:30 నుంచి మధ్యాహ్నం 1:30 గంటల వరకు పరీక్ష నిర్వహించడం జరుగుతుందని ప్రతి ఒక్కటి నిబంధనల ప్రకారం టైం టు టైం పరీక్ష రాసే అభ్యర్థులకు తెలియజేయాలని అన్నారు. అలాగే పరీక్ష రాసే అభ్యర్థులు వారి వెంట హాల్ టికెట్ తో పాటు 2 పాస్పోర్ట్ సైజ్ ఫోటోలు, బ్లాక్ లేదా బ్లూ బాల్ పాయింట్ పెన్ను, గుర్తింపు కార్డును మాత్రమే తీసుకుని ఉదయం 9:30 గంటలలోపు పరీక్ష కేంద్రానికి చేరుకోవాలని జిల్లా కలెక్టర్ సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్ రెవెన్యూ అబ్దుల్ హమీద్, డిగ్రీ కాలేజ్ ప్రిన్సిపాల్ సునీత, డిఆర్డిఓ జయదేవ్ ఆర్య, కలెక్టరేట్ ఏఓ అబ్దుల్ రెహమాన్, తహసిల్దార్ సలీమ్ మియా, అసోసియేట్ ప్రొఫెసర్ అయోధ్య రెడ్డి తదితరులు ఉన్నారు.

# రాయికల్ త్రికూటాలయంలో ప్రత్యేక పూజలు చేసిన డి.ఈ.వో.



రాయికల్ మే 24(తెలంగాణ ప్రతిక): మన దేశ చారిత్రక వైభవాన్ని భావితరాలకు అందించాల్సిన గురుతర బాధ్యత ఉపాధ్యాయుల పైన ఉందని జిల్లా విద్యాధికారి కే రాము అన్నారు. జగిత్యాల జిల్లా రాయికల్ పట్టణ కేంద్రంలోని జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాల లో జరుగుతున్న ఉపాధ్యాయుల శిక్షణ కార్యక్రమాన్ని ఆయన పర్యవేక్షణ చేశారు. అనంతరం పట్టణంలోని చారిత్రక కట్టడమైన త్రికూట ఆలయాన్ని ఆయన సందర్శించి, దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మన దేశ సాంస్కృతిక చారిత్రక వైభవానికిఆలయాలు ప్రతీక అని, ఆధ్యాత్మికత తో మానసిక ప్రశాంతత, సానుకూల దృక్పోణం అలవడుతుందని, భారతీయ సంస్కృతి సాంప్రదాయాలు ప్రపంచానికే ఆదర్శం అని అన్నారు. ఆయనకు ఆలయ కమిటీ పక్షాన ఆలయ కమిటీ చైర్మన్ మచ్చ శ్రీధర్, ప్రధాన అర్చకులు యం.సతీష్ శర్మ లు, ఉపాధ్యాయ సంఘాల పక్షాన టి.పి.ఎం.ఎస్.ఈ.యు. రాష్ట్ర శాఖ అధ్యక్షులు వేల్పుల స్వామి యాదవ్, తపస్ జిల్లా బాధ్యులు చెరుకు మహేశ్వర శర్మ, పి.ఆర్.టియు రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షులు పొన్నం రమేష్ గౌడ్, రాష్ట్ర కార్యదర్శి గాజెంగి రాజేశం, హిందూ ఉపాధ్యాయ సమితి జిల్లా బాధ్యులు డి జితేందర్ రెడ్డి, అక్కినపెల్లి సతీష్ , రాచర్ల శ్రీనివాస్, తదితరులు స్వామి వారి శేష వస్త్రాలు అందజేసి ఘనంగా సన్మానించారు.

# జీవన్ రెడ్డి ఆధ్వర్యంలో ఘనంగా పిసిసి అధ్యక్షుడి జన్మదిన వేడుకలు



మే 24 (తెలంగాణ పత్రిక) జగిత్యాల పట్టణంఅనంతరం మాజీ మంత్రి జీవన్ రెడ్డి మాట్లాడుతూ మహేష్ కుమార్ గౌడ్ క్రమశిక్షణకు మారు పేరు అని మహేష్ కుమార్ తో సుదీర్ఘ అనుబంధం ఉంది అని అన్నారు.కాంగ్రెస్ పార్టీ కార్యకర్తగా, ఎన్ ఎస్ యు ఐ నాయకుడిగా కాంగ్రెస్ పార్టీకి సేవలు అందించారు.అసెంబ్లీ ఎన్నికల్లో అందర్నీ సమన్వయం చేసి, రేవంత్ రెడ్డి కి అండగా నిల్చి రాష్ట్రంలో ప్రభుత్వం ఏర్పాటులో కీలక పాత్ర పోషించారు.మహేష్ కుమార్ సేవలను అధిష్టానం గుర్తించింది.గత ప్రభుత్వ పథకాలకు తోడు, రాష్ట్ర ప్రభుత్వం మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, గృహ జ్యోతి, రూ.500 లకే సిలిండర్ అందజేస్తోంది.ఎన్నికల ప్రణాళికలకు అమలు చేస్తున్నాం.దేశంలో రుణ మాఫీ చేస్తున్న రాష్ట్రం తెలంగాణ మాత్రమేనని స్పష్టం చేశారు.రుణ మాఫీ చేయలేక బీ ఆర్ ఎస్ ప్రభుత్వం చేతులు ఎత్తేసింది.గత ప్రభుత్వం రేషన్ కార్డులు జారీ చేయలేదు రైతులకు అండగా నిలిచేందుకు కాంగ్రెస్ ప్రభుత్వం రుణ మాఫీ చేసింది.సన్న రకాలకు రూ.500బోనస్.అందిస్తున్నాం.నిరుపేదలందరి కడుపు నింపాలని సన్న బియ్యం పంపిణీ చేస్తున్నామని అన్నారు.కాంగ్రెస్ పార్టీ నూరుశాతం అర్హతకు అనుగుణంగా రేషన్ కార్డులు జారి చేస్తోంది.అన్ని రాజకీయ పార్టీల సమన్వయం తో బీ సి లకు 42 శాతం రిజర్వేషన్ కోసం ఏకగ్రీవ తీర్మానం చేసి, కేంద్రానికి పంపించారు.బీసీ రిజర్వేషన్ ల పెంపు లో మహేష్ కుమార్ పాత్ర ఎనలేనిది.స్థానిక సంస్థల ఎన్నికల్లో మహేష్ కుమార్ ఆధ్వర్యంలో విజయం సాధిస్తాం.మహేష్ కుమార్ ను ప్రతి కార్యకర్త ఆదర్శంగా తీసుకోవాలి. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# అమరజీవి కుమారికి నివాళులు అర్పించిన కొలహలం

మఠంపల్లి, మే 24(తెలంగాణ పత్రిక ) సూర్యాపేట జిల్లా సి పి ఎం పార్టీ కార్యదర్శి వర్గసభ్యులు మునగాల మండల మాజీ ఎం పి పి, మాజీ జడ్పీటిసి ములకలపల్లి రాములు సతీమణి కామ్రేడ్ కుమారి అకాల మరణం చెందడంతో కామ్రేడ్ రాములును శనివారం ఆయన స్వగృహంలో పరామర్శించడం జరిగింది.ఈ కార్యక్రమంలో యాతవాకిళ్ల మాజీ సర్పంచ్, బి ఆర్ ఎస్ మండల పార్టీ మాజీ అధ్యక్షులు కొలహలం కృష్ణంరాజు, మేళ్లచెర్వు సి పి ఎం పార్టీ మండల కార్యదర్శి పట్టేపు సైదులు ఉన్నారు.



# వృత్తి నైపుణ్య శిక్షణను వినియోగించుకోవాలి

**- ప్రిన్సిపల్ డాక్టర్ శారద వెంకటేష్.**



దుబ్బాక ప్రతినిధి, మే24తెలంగాణ పత్రిక):దుబ్బాక మండలం రామక్కపేటలో గల గురుకుల పాఠశాలలో 2017 సం.కు ముందు చదువుకున్న విద్యార్థిని, విద్యార్థులు వృత్తి నైపుణ్య శిక్షణను వినియోగించుకోవాలని శనివారం సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాల ప్రిన్సిపాల్ డాక్టర్ శారద వెంకటేష్ తెలిపారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ మాట్లాడుతూ "ఉన్నతి ఫౌండేషన్" ఆధ్వర్యంలో ప్రభుత్వ సహకారంతో వృత్తి నైపుణ్య శిక్షణను అందిస్తున్నారన్నారు.2017కు ముందు గురుకుల పాఠశాలలో చదివిన విద్యార్థిని, విద్యార్థులు నిరుద్యోగులుగా ఉన్న యువతకు నెల రోజులపాటు శిక్షణ ఇచ్చి తదుపరి ఉద్యోగ అవకాశాలు కల్పిస్తారని, ఈ అవకాశాన్ని 18 నుండి 25 సంవత్సరాల వయసు లోపు వారు రామక్కపేట గురుకుల పాఠశాలలో చదివిన ఇంటర్, డిగ్రీ చదివిన పూర్వ విద్యార్థిని, విద్యార్థులు వినియోగించుకోవాలని ఈనెల 30 లోగా పాఠశాలలో దరఖాస్తు చేసుకోవాలని తెలిపారు.

# వేములవాడ పట్టణంలో దొంగలు బీభత్సం





వేములవాడ, మే,24, తెలంగాణ పత్రిక. వేములవాడ పట్టణంలో దొంగలు బీభత్స%శీ% సృష్టించారు. శుక్రవారం రాత్రి సుమారు 12 గంటల నుంచి 2 గంటల మధ్య లో పట్టణంలో సాయి నగర్ లో కిరాణా షాపు యజమాని ఎండి. మమ్మద్ ఖాదర్, దుకాణంలో తాళం పగలగొట్టి పదివేల వరకు దొంగలు ఎత్తుకు వెళ్లారు, ఓ బ్యాంకు మేనేజర్, టీచర్ తో పాటు, గాజర్ల లాస్య, భర్త, శ్రీనివాస్, ఊరికి వెళ్లగా తాళం పగలగొట్టి రెండు తులాల నెక్లెస్, పావులెత్తు కమ్మలు , దొంగలు ఎత్తుకెళ్లారు. ఇండ్ల తాళాలు పగలగొట్టి దొంగతనానికి పాల్పడినట్లు సమాచారం. విషయం తెలుసుకున్న స్థానిక పోలీసులు సంఘట స్థలానికి చేరుకుని దొంగతనం జరిగిన తీరును పరిశీలిస్తున్నారు. ఇది అలా ఉండగా దొంగలు ఇండ్ల తాళాలు పగలగొట్టిన ప్రాంతంలో చుట్టూ సీసీ కెమెరాలు, ఉన్న చోటే దొంగలు పడటం పట్టణ ప్రజలను కలవరపెడుతుంది. ఇప్పుడు ఈ అంశం స్థానికంగా తీవ్ర చర్చనీయసంగా మారింది. చుట్టుపక్క వాళు ్ల భయం భ్రాంతులకు గురవుతున్నారు.

# వేములవాడ రాజన్న సేవలో కరీంనగర్ ఏసిపి



వేములవాడ, మే,24, తెలంగాణ పత్రిక. వేములవాడ శ్రీ పార్వతి రాజరాజేశ్వర స్వామివారిని కరీంనగర్ ఏసిపి వెంకటస్వామి కుటుంబ సమేతంగా దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. స్వామివారి దర్శనం అనంతరం అర్చకులు వారిని ఆశీర్వదించి తీర్థ ప్రసాదాలు అందజేశారు. గతంలో వేములవాడ టౌన్ సీఐగా పని చేశారు.


# ప్రమాదకరంగా మర్రిపెల్లి బ్రిడ్జి పరిసరాలు ప్రయాణికులకు తప్పని తిప్పలు





వేములవాడ రూరల్, మే,24, తెలంగాణ పత్రిక. రెండు రోజులుగా కురుస్తున్న వర్షాలకు మర్రిపెల్లి బ్రిడ్జి కి రెండు వైపులా ప్రమాదకరంగా గుంతలు ఏర్పాడి వాహనదారులకు పరీక్ష పెడుతున్నాయి. బ్రిడ్జి పూర్తయి సంవత్సరకాలం అయినప్పటికీ రోడ్డు వేయకుండా వదిలి వేయడంతో ప్రయాణికులు నిత్యం నరకం చూస్తున్నారు. వర్షం కురవడంతో గుంతలలో వాన నీరు నిలిచి బురదమయం తో రోడ్డు అధ్వానంగా మారీ వాహన దారులకు చుక్కలు చూపెడుతున్నాయి ఈ సందర్భంగా ప్రజలు మాట్లాడుతూ ఉదయమే ఇలా ఉంటే రాత్రిపూట అటు ప్రయాణికులతో పాటు బస్సు డ్రైవర్లూ ఇబ్బంది పడుతున్నారు. నిత్యం ప్రయాణికులతో రద్దీగా ఉండే రోడ్డు నిర్మాణ పనులు పూర్తిచేసి ఈ దుస్థితిని మార్చాలని ప్రజలు కోరుతున్నారు.

# రోడ్డు పైకి వచ్చిన చెట్లు వాహనదారులకు ఇక్కట్లు



గంగాధర మే 24 (తెలంగాణ పత్రిక) :గంగాధర మండలంలోని గట్టుభూత్కూర్ గ్రామం నుండి కొండన్న పల్లి వెళ్ళే రోడ్డుకు ఇరువైపులా సర్కారు తుమ్మ చెట్లు, పిచ్చి మొక్కలు పెరిగి రోడ్డు పైకి వచ్చి వాహన దారుల రాకపోకలకు ఇబ్బంది కారంగా మారాయి. రాత్రి సమయంలో ఎదురెదురుగా వాహనాలు రావడం వల్ల రోడ్డు కనబడక ఇబ్బందులకు గురి అవుతున్నాం అని వాహనదారులు చెప్తున్నారు. వివిధ అవసరాల నిమిత్తం ప్రతి రోజు గ్రామస్తులు మండల కేంద్రానికి వెళ్తూ ఉంటారు. సంబంధిత శాఖ అధికారులు చెట్ల కొమ్మలు, పిచ్చి మొక్కలను తొలగించకపోవ డంతో రోడ్డుపైకి వస్తున్నాయని ఇప్పటికైన అధికారులు స్పందించి చెట్లకొమ్మలు, పిచ్చిమొక్కలు తొలగించాలని కోరుతున్నారు.

# పాలీసెట్ లో స్టేట్ 3వ ర్యాంకుతో జయ ప్రభంజనం



కోదాడ : మే 24 ( తెలంగాణ పత్రిక ) తెలంగాణ ప్రభుత్వం నిర్వహించిన పాలిటెక్నిక్ కామన్ ఎంట్రన్స్ టెస్ట్ 2025 పరీక్ష లో కోదాడ జయ స్కూల్ విద్యార్థి ఎస్ కె ఇఫ్రా తస్లీమ్ రాష్ట్రంలో మూడవ ర్యాంకు సాధించి రాష్ట్రస్థాయిలో ప్రభంజనం సృష్టించారు. ఈ సందర్భంగా స్కూల్ కరస్పాండెంట్ మాట్లాడుతూ పాఠశాల రాష్ట్ర స్థాయిలో జరిగే అత్యుత్తమ ఫౌండేషన్ విద్య ద్వారా అన్ని పోటీ పరీక్షలలో విజయం సాధించగలుగుతున్నారని తెలిపారు. ఈ విజయానికి తోడ్పడిన ఉపాధ్యాయులకు సహకరించిన తల్లిదండ్రులకు కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ సందర్భంగా కరస్పాండెంట్ జయ వేణుగోపాల్, డైరెక్టర్లు బింగి జ్యోతి, జేల్లా పద్మ, పాల్గొని అభినందించారు.

# ఆపరేషన్ సిదూర్‌కి సంఘీభావ ర్యాలీ...





సిద్దిపేట, మే 24 (తెలంగాణ పత్రిక): పహేల్గాం ఉగ్ర దాడికి వ్యతిరేఖంగా భారత త్రివిధ దళాలు చేసిన ఆపరేషన్ సింధూర్ కి సంఘీభావంగా సిద్దిపేట రూరల్ మండలం రాఘవాపూర్ గ్రామంలో శనివారం ర్యాలీతో పాటు టూ కే రన్ నిర్వహించారు. ఈ కార్యక్రమలో సిద్దిపేట రూరల్ సిఐ శ్రీను పాల్గొని ఆర్మీ విరోచిత పోరాటాన్ని వివరించారు. అలాగే టూ కే రన్ లో విజేతలకు బహుమతులు అందిస్తూ ఇందులో పాల్గొన్న యువకులకు భవిష్యత్ నిర్మాణం కోసం సలహాలు సూచనలు ఇచ్చారు. నిర్వాహకులు గ్యార ప్రవీణ్ కుమార్ మాట్లాడుతూ తమ గ్రామం నుంచి పాకిస్తాన్ తో జరిగిన యుద్ధంలో పాల్గొని వచ్చిన శ్రవణ్ గౌడ్ ని స్ఫూర్తిగా తీసుకుని మరింత మంది యువకులు ఆ దిశగా కష్టపడి దేశ సేవకు పునరంకితమావ్వాలని సూచించారు. టూ కే రన్ విజేతలుగా మొదటి స్థానంలో బి.వేణు, రెండవ స్థానంలో టి.చందు, మూడవ స్థానంలో జి.లోకేష్ లు నిలిచారు. వీరికి సిఐ చేతుల మీదుగా బహుమతుల ప్రధానం చేశారు. ఈ సందర్భంగా నిర్వాహకులకు అందరూ అభినందించారు. ఇట్టి కార్యక్రమంలో వాకర్స్ అండ్ రన్నర్స్ అసోసియేషన్ సభ్యులు కనకరాజు, అనిల్, వెంకటస్వామి, అశోక్ గౌడ్, రాజు, యాదగిరి, శేఖర్, మహేష్, గ్రామ యువకులు, గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# ముగిసిన ప్రాథమిక పాఠశాల ఉపాధ్యాయుల వృత్యంతర శిక్షణ కార్యక్రమం...





యాదాద్రి భువనగిరి జిల్లా ప్రతినిధి మే 24 (తెలంగాణ పత్రిక)ఆలేరు మండలంలోని జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాలలో ఈనెల 20 వ తేది నుండి 24 తేదీ వరకు 5 రోజుల శిక్షణ కార్యక్రమం శనివారం రోజు తో విజయవంతంగా పూర్తయిందని మండల మండల విద్యాధికారి ఎర్ర లక్ష్మీ తెలిపారు. అలాగే వృత్యంతర శిక్షణా కార్యక్రమంలో భాగంగా మంతపురి ప్రాథమిక పాఠశాల ఉపాధ్యాయులు కోట శ్రీనివాస్ రావు ధనిక పేద తేడా ఉండొద్దని కుల, మతాల కలహాలు వద్దని ఏకపాత్రాభినయం ద్వారా ప్రదర్శించారు. మండల విద్యాధికారి ఎర్ర లక్ష్మి కోట శ్రీనివాస్ రావు ను అభినందిస్తూ,వారిని శాలువాతో సత్కరించడం జరిగింది. అలాగే 5 రోజుల శిక్షణ కార్యక్రమాన్ని విజయవంతం చేసిన అందరికీ ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు తిరుపతిరెడ్డి,శ్రీనివాస్,చిట్టిబాబు దశమంత రెడ్డి,శివాయ నమః , సురేష్,సతీష్,నరేష్ లు,చైతన్య, రాధిక,తిరుపతి,శ్రీను, పరశురాములు, బాబా పాల్గొన్నారు.

# మృతుల కుటుంబాలకు భాజపా నాయకుల పరామర్శ...



కోనరావుపేట మే 24 (తెలంగాణ పత్రిక): రాజన్న సిరిసిల్ల జిల్లా కోనరావుపేట మండలం బావుసాయిపేట గ్రామానికి చెందిన భారతీయ జనతా పార్టీ సీనియర్ నాయకుడు గొల్లపల్లి రాము కుమార్తె నక్షత్ర,కర్ణాల రాములు ఇటీవలే అకాల మరణం చెందారు. కాగా శనివారం భాజపా మండల అధ్యక్షుడు మిర్యాల కార్ బాలాజీ వారి కుటుంబాలను పరామర్శించి,వారికి ప్రగాఢ సానుభూతిని తెలిపారు. ఆయన వెంట సీనియర్ నాయకులు ఎక్కలదేవి కొమురయ్య,బైరాగోని సురేష్,బరకం రమేష్,బూత్ అద్యక్షులు సురభి సురేష్,గుంటి పర్ష రాములు, కర్నాల కృష్ణస్వామి,బైరాగొని శ్రీనివాస్,ముష్ణం ప్రశాంత్ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# అంబేద్కర్ విగ్రహ ఆవిష్కరణ కరపత్రాలు పంపిణి



కోటగిరి తెలంగాణ పత్రిక మే 24. బాన్సువాడ నియోజకవర్గంలోని బాన్సువాడ పట్టణం, నసురాల్లాబాద్, నెమ్లి అంకుల్ క్యాంప్ నాచుపల్లి మీర్జాపూర్ గ్రామాలలో కోనాపూర్ గ్రామంలో ఈనెల 28న అంబేద్కర్ నూతన విగ్రహ ఆవిష్కరణ మహోత్సవ కార్యక్రమం ఉన్నందున విగ్రహ ఆవిష్కరణ కరపత్రాలను బాన్సువాడ, నసురుల్లాబాద్ మండలాల అంబేద్కర్ సంఘ అధ్యక్షులకు, ప్రధాన కార్యదర్శులకు కరపత్రాలను అందజేశారు. ఈ కరపత్రల ఆవిష్కరణ సందర్భంగా రాష్ట్ర అంబేద్కర్ సంఘ ఉపాధ్యక్షులు బంగారు మైసయ్య మాట్లాడుతూ.... ఈనెల 28న కోనాపూర్ గ్రామంలో నూతన అంబేద్కర్ విగ్రహావిష్కరణకు మండలాల నుంచి అంబేద్కర్ సంఘ నాయకులు అంబేద్కర్ వాదులు హాజరై అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో అంబేద్కర్ సంఘ జిల్లా ఉపాధ్యక్షులు గైని రవి మామిడి భూమయ్య ఉల్లెంగా కిరణ్ హన్మాండ్లు రాములు వివిధ గ్రామాల అంబేద్కర్ సంఘ అధ్యక్షులు ప్రధాన కార్యదర్శులు తదితరులు పాల్గొన్నారు.

# మొలకెత్తిన ధాన్యాన్ని కొనుగోలు చేయాలని రోడ్డుపై ధర్నా



గంభీరావుపేట తెలంగాణ పత్రిక మే 24రాజన్న సిరిసిల్ల జిల్లా గంభీరావుపేట మండలం కొత్తపల్లి గ్రామంలో ఇటీవల కురుస్తున్న అకాల వర్షాలతో ధాన్యం కొనుగోలు కేంద్రంలో దాన్యం మొలకలు రావడం జరిగింది మొలకలు వచ్చిన ధాన్యాన్ని అధికారులు వెంటనే కొనుగోలు చేయాలని రైతులు పెద్ద ఎత్తున రోడ్డుపై కూర్చొని ధర్నా చేశారు అనంతరం రైతులు మాట్లాడుతూ ఆరుగాలం కష్టం చేసి పండించిన వరి ధాన్యాన్ని కొనుగోలు కేంద్రం వద్దకు తీసుకువచ్చాము కానీ అకాల వర్షాలతో మేము ఆగమై పోతున్నాము అంటూ ఆవేదన వ్యక్తం చేశారు ఇప్పటికైనా అధికారులు స్పందించి మొలకలు వచ్చిన మా వడ్లను వెంటనే కొనుగోలు చేయాలని రైతులు అధికారులను డిమాండ్ చేశారు

# ఆటో డ్రైవర్ కార్మికుని కుటుంబాన్ని ప్రభుత్వం ఆదుకోవాలి

**- డిమాండ్ చేసిన టి ఏ డి యు దుగ్గొండి మండల గౌరవ సలహాదరుడు మోడెం విద్యాసాగర్**



నర్సంపేట మే 24 (తెలంగాణ పత్రిక)దుగ్గొండి మండలం రేకంపల్లి గ్రామానికి చెందిన యాట రవి ముదిరాజ్ వయస్సు 36సంవత్సరాలు ఆటో కార్మికుడు అనారోగ్యముతో శుక్రవారం రోజు మరణించడం జరిగింది. చాలీ చాలని బ్రతుకు ఆటో డ్రైవర్ బ్రతుకు ప్రభుత్వం తీసుకువచ్చిన ఫ్రీ బస్ వలన ఆటో గిరాకులు లేక ఆర్థికంగా కుటుంబం నీలాదొక్కుకోలేక మానసికంగా క్రుంఫీ పోయి అనారోగ్యముతో ఎంజీఎం హాస్పిటల్ లో చనిపోవడం జరిగింది ఈ మరణానికి ప్రభుత్వమే బాధ్యత వహించాలి ఆ యొక్క కుటుంబాన్ని స్థానిక శాసనసభ్యులు ఆదుకోవాలి అని ఈ సందర్భంఘా కోరడం జరుగుతుంది. మృతునికి భార్య, ఇద్దరు కుమారులు వున్నారు ఇద్దరిది కూడా చిన్న వయసు,ఈ సందర్భంఘా టి ఎ డి యు దుగ్గొండి మండల కమిటీ తరుపున వారికీ, కుటుంబ సభ్యులకు ప్రగాఢ సంతాపం వేక్తం చేయడం జరిగింది. ఈ కార్యక్రమములో టి ఎడియు మండల అధ్యక్షులు బూర రామకృష్ణ, మండల కార్యదర్శి దండు రాజు, టిఎడియు పోతన్ననాయకులు తెప్పే శెంకర్, బొంత శ్రీనివాస్, బొంత రమేష్ తదితరులు పాలుగోన్నారు.

# నూతన వధూవరులను ఆశీర్వదించారు

**- జహీరాబాద్ పార్లమెంట్ సభ్యులు సురేష్ శెట్కార్ మాజీ చైర్మన్ మొహమ్మద్**



తెలంగాణ పత్రిక మే 24జహీరాబాద్ శుభం కన్వెన్షన్ లో జరిగిన కాంగ్రెస్ నాయకుడు మర్రి బాల్ రెడ్డి వివాహ వేడుకల్లో పాల్గొని నూతన వధూవరులకు శుభాకాంక్షలు తెలియజేసిన జహీరాబాద్ పార్లమెంట్ సభ్యులు సురేష్ శెట్కార్ గారు %ట+×ణజ% మాజీ చైర్మన్ మొహమ్మద్ తన్వీర్ గారు పార్లమెంట్ నాయకులు ఉజ్వల్ రెడ్డి

# మెగా జాబ్ మేళా ప్రారంభించిన డిప్యూటీ సీఎం, ఎమ్మెల్యే





### - జాబ్ మేళాతో గ్రాఫ్ పెరిగిన ఎమ్మెల్యే -దట్ ఇస్ రాందాస్ నాయక్

తెలంగాణ పత్రిక: ఖమ్మం స్టాఫ్ రిపోర్టర్ /వైరా మే 24 వైరా నియోజకవర్గ ఏర్పడి ముగ్గురు ఎమ్మెల్యేలు ఎన్నికైన తరువాత కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడి సంవత్సరం నర కాకముందు, ఎంతోమందికి యువతీ యువకులకు ఉపాధి కల్పన వైపు కాంగ్రెస్ ప్రభుత్వం పయనిస్తోంది. ఈ క్రమంలో కాంగ్రెస్ పార్టీ నుండి గెలుపొందిన మాలోతు రాందాస్ నాయక్ వినూత్న జాబ్ మేళాలో ఏర్పాటుచేసి నియోజకవర్గ ప్రజల చేత శభాష్ అనిపించుకున్న ఘనత ఎమ్మెల్యే రాందాస్ నాయక్ కే దక్కింది. ప్రజలు నోళ్ళల్లో నానుడు, ఉన్న ఎమ్మెల్యే ఆయన చూపుతున్న చొరవ నియోజకవర్గ ప్రజలు మనలను పొందుతున్నారు. నేటి వరకు యువతి యువకులకు ఎమ్మెల్యే రాందాస్ నాయక్ డిప్యూటీ సీఎం బట్టి విక్రమార్క చొరవతో మెగా జాబ్ మేళాను 80 కంపెనీలు, ఐదువేల ఉద్యోగాలు నిరుద్యోగులకు అలాట్మెంట్ ఆర్డర్ ఇచ్చారు ఈ సందర్భంగా డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లు మాట్లాడుతూ ఉద్యోగ మేళాలో 80 కు పైగా కంపెనీలు పాల్గొని, 5 వేల మందికి పైగా ఉద్యోగాలు ఇవ్వడానికి కంపెనీ ప్రతినిధులు ముందుకు వచ్చారని , యువత ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు.యువతకు ఉద్యోగ అవకాశాలు కల్పించేందుకు అన్ని మార్గాలు అన్వేషించి అమలు చేస్తున్నామని అన్నారు. రాజకీయాలకు అతీతంగా మెగా జాబ్ మేళా నిర్వహిస్తున్నామని, దీనిని అందరూ వినియోగించుకోవాలని డిప్యూటీ సీఎం తెలిపారు. యువత వచ్చిన ప్రతి అవకాశాన్ని అందిపుచ్చుకోవాలని, చిన్న ఉద్యోగం ఐనా ముందు జాయిన్ కావాలని, ప్రతి నిమిషం విలువైనదని, ఉద్యోగం చేస్తూ కూడా యువత తమ అభివృద్ధి, లక్ష్యాల సాధన కోసం ప్రయత్నాలు కొనసాగిస్తూనే ఉండాలని డిప్యూటీ సీఎం సూచించారు.యువత అనేక ఆశలతో ప్రత్యేక తెలంగాణ రాష్ట్ర ఉద్యమంలో పాల్గొందని, కోరి తెచ్చుకున్న తెలంగాణ రాష్ట్రంలో గత పాలకులు గ్రూప్ 1 పరీక్షలు నిర్వహించ లేకపోయారని, యువతకు ఉపాధి అవకాశాలు చూపించడంలో వైఫల్యం చెందారని అన్నారు. ఇందిరమ్మ రాజ్యం రాగానే తెలంగాణ పబ్లిక్ సర్వీస్ కమిషన్ ప్రక్షాళన చేశామని, యువతకు ఉపాధి అవకాశాలు లభించేలా చర్యలు తీసుకోవాలని చిత్తశుద్ధితో కృషి చేస్తున్నామని అన్నారు.ప్రజా ప్రభుత్వం ఏర్పడ్డ మొదటి సంవత్సరంలోనే 56 వేల ప్రభుత్వ ఉద్యోగాలను భర్తీ చేశామని, గ్రూప్ 1, గ్రూప్ 2 పరీక్షలు విజయవంతంగా నిర్వహించామని అన్నారు. పట్టణాలలో మెగా జాబ్ మేళా ను నిర్వహిస్తూ ఉపాధి అవకాశాలు కల్పిస్తున్నామని, స్వయం ఉపాధిని ప్రోత్సహించేందుకు 9 వేల కోట్ల పెట్టుబడితో రాజీవ్ యువ వికాసం పథకం క్రింద రాష్ట్ర అవతరణ దినోత్సవం జూన్ 2 నాడు స్వయం ఉపాధి యూనిట్ల ఏర్పాటుకు మంజూరు పత్రాలు పంపిణీ చేయనున్నామని అన్నారు.వైరా శాసనసభ నియోజకవర్గ పరిధిలో మెగా జాబ్ మేళా కార్యక్రమంలో 8 వేలకు పైగా యువత రిజిస్ట్రేషన్ చేసుకున్నారని, వీరిలో చాలా మందికి నేడు ఉపాధి లభిస్తుందని అన్నారు. ఎమ్మెల్యే రాందాస్ నాయక్ అండగా కార్యకర్తలు, స్వచ్ఛంద సంస్థలు ఒక సైనికుడిలా పనిచేశారు. వైరాలో మొట్టమొదటిసారి మెగా జాబ్ మేళా కు శ్రీకారం చుట్టిన ఎమ్మెల్యే రాందాస్ నాయక్ కు, స్వచ్ఛంద సంస్థలు అనుబంధ సంస్థలు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. నిరుద్యోగం యువకులు ఎమ్మెల్యే రాందాస్ నాయక్ ఆధ్వర్యంలో ఇంతటి చక్కటి జాబ్ మేళా ఏర్పాటు చేసినందుకు కృతజ్ఞత తెలిపారు.

## వైరా లో మెగా జాబ్ మేళాలో సింగరేణి సిబ్బంది శాబాష్



తెలంగాణ పత్రికబీ ఖమ్మం స్టాఫ్ రిపోర్టర్/ వైరా మే 24 వైరాలో ఎమ్మెల్యే రాందాస్ నాయక్ ఆధ్వర్యంలో ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్క చోరవతో సింగరేణి సహకారంతో జరిగిన మెగా జాబ్ మేళా కార్యక్రమంలో కొత్తగూడెం సింగరేణి జిఎం సాల్మన్ రాజు పరివేక్షణలో ఆయన సూచనల మేరకు సింగరేణి సెక్యూరిటీ మరియు సిబ్బంది అందించిన సేవలు అమోహం. జాబ్ మేళాకొచ్చిన యువతకు పలు సూచనలు చేస్తూ వారికి సహకరిస్తూ ఓపికతో విధులు నిర్వహించి అందరితో శభాష్ అనిపించుకున్న సింగరేణి సెక్యూరిటీ సిబ్బందికి నిరుద్యోగ యువత అభినందనలు తెలిపారు. వీరికి సహకార తోడ్పాటు అందించిన జిఎం సాల్మన్ రాజును వారు ప్రత్యేకంగా అభినందించారు.ఈ కార్యక్రమంలో సెక్యూరిటీ ఆఫీసర్ అభిలాష్ మరియు జూనియర్ ఇన్స్పెక్టర్ వెంకటేశ్వర్లు, క్లర్క్ మోహన్ రెడ్డి, సిబ్బంది అనుకరాజు, అజయ్ తదితరులు పాల్గొన్నారు



## బి.జె.పి బి.ఆర్.ఎస్ రెండు ఒక్కటే

### - జిల్లా కాంగ్రెస్ నాయకుడు సాయిలి. ప్రభాకర్



పరకాల నియోజకవర్గం మే 24 (తెలంగాణ పత్రిక)వరంగల్ జిల్లా. గీసుకొండ మండలంకాంగ్రెస్ పార్టీ ముందు నుంచి చెబుతున్నట్లు భాజపా బారాస వేర్వేరు కాదని గల్లీలో కుస్తీ ఢిల్లీలో దోస్తీ లాగా వ్యవహరిస్తున్నాయని ఇందుకు బిఆర్ఎస్ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత రాసిన లేకే నిదర్శనమని లేక ద్వారా బారాస పదేళ్ల పాపాలను కవితక్క బయటపెట్టారని జిల్లా కాంగ్రెస్ నాయకుడు సాయిలి. ప్రభాకర్ అన్నారుబిజెపి బిఆర్ఎస్ లకు ఉన్న సంబంధం కవితక్క లేకలో బైర్గతమైందన్నారు పార్లమెంట్ ఎన్నికల్లో బారాస భాజపాకు సలందర్ అయి సహకరించిందన్నారు ఈ రెండు పార్టీలు వేరువేరు కాదని ఈ రెండు పార్టీలు ముమ్మాటికి ఒకటేనని అన్నారు

# మీ ఇంటి ఆడపడుచులా...

### - ఇందిరమ్మఇల్లు పూర్తయ్యాక పాలు పొంగించి, మీ ఇంటి గృహప్రవేశం లో పాల్గొంటా...
### - సత్తుపల్లి నియోజకవర్గ శాసనసభ్యులు డాక్టర్ మట్టా రాగమయి దయానంద్,
### - కల్లూరు మండలం లో, కల్లూరు పట్టణం లో 746 మంది లబ్ధిదారులకు ఇందిరమ్మ ఇళ్ల పట్టాలు పంపిణీ,

కల్లూరు, మే 24 (తెలంగాణ పత్రిక)మీ ఇంటి ఆడపడుచులా ఇందిరమ్మఇల్లు పూర్తయ్యాక పాలు పొంగించి, మీ ఇంటి గృహప్రవేశం లో పాల్గొంటానని సత్తుపల్లి ఎమ్మెల్యే డాక్టర్ మట్టా రాగమయి దయానంద్ అన్నారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న ఇందిరమ్మనిర్మాణం లో భాగంగా కల్లూరు మండలం లో, కల్లూరు పట్టణం లోని అన్ని గ్రామాల వారీగా, వార్డుల వారీగా 746 మంది పేద కుటుంబ లబ్ధిదారులకు శనివారం కల్లూరు షాదిఖానా కళ్యాణ మండపం లో ఎమ్మెల్యే ఇందిరమ్మ ఇళ్ల పట్టాలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ పేదింటి ప్రజలు 10 సంవత్సరాలు నిరీక్షణ తర్వాత తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిన తర్వాత ఇచ్చిన మాట ప్రకారం పేదవాడి ఇంటి కల నెరవేర్చడానికి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, గృహ నిర్మాణ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి ఆధ్వర్యంలో ఈరోజు తెలంగాణ రాష్ట్రంలో, సత్తుపల్లి నియోజకవర్గంలో ఇందిరమ్మ ఇల్లు గృహ నిర్మాణం చేసుకోవటానికి మనందరం ఒక పండగ లాగా, కాంగ్రెస్ కుటుంబ సభ్యులు లాగా ఇందిరమ్మ పట్టాలు తీసుకుంటున్నాం అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వంలో మాత్రమే పేద కుటుంబ సభ్యులకు ప్రభుత్వ పథకాలు అందుతున్నాయని తెలిపారు. దళిత నియోజకవర్గమైన మన సత్తుపల్లి నియోజకవర్గ అభివృద్ధికి సహకరిస్తున్న మంత్రి బట్టి విక్రమార్క కి, తుమ్మల నాగేశ్వరరావు కి, పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి కి ఈ సందర్భంగా ప్రజలందరి తరపున ధన్యవాదాలు తెలిపారు. ఇందిరమ్మ ఇల్లు పట్టాల పంపిణీ కార్యక్రమంలో ఆర్డీవో రాజేందర్ గౌడ్, గృహ నిర్మాణ శాఖ డీఈ, ఎంపీడీఓ, తహశీల్దార్, హౌసింగ్ ఆఫీసర్ మాట్లాడుతూ ఇందిరమ్మ లబ్ధిదారులకు ఇల్లు నిర్మాణంలో మొదటినుండి చేపట్టవలసిన ప్రతి అంశాన్ని లబ్ధిదారులకు పూర్తిగా వివరించారు. కల్లూరు మండలం, కల్లూరు పట్టణంలో, మండలంలో ఇందిరమ్మ ఇల్లు చేపడుతున్నామని, కల్లూరు మండలం లో పైలెట్ ప్రాజెక్టు గ్రామంలో ఇందిరమ్మ ఇల్లు నిర్మాణం జరుగుతున్న సందర్భంలో వారికి మొదటి విడత లక్ష రూపాయలు అందరి అకౌంట్లో కాంగ్రెస్ రాష్ట్ర ప్రభుత్వం డబ్బులు జమ చేసిందని వివరాలతో తెలిపారు. తెలంగాణ రాష్ట్రంలోనే ఇందిరమ్మ ఇల్లు ప్రక్రియలో సత్తుపల్లి నియోజకవర్గం అగ్ర గ్రామిగా ఉందని తెలిపారు. ఈ కార్యక్రమంలో కల్లూరు ఎఎంసి చైర్మన్ భాగం నీరజ ప్రభాకర్ చౌదరి, కల్లూరు పట్టణం, కల్లూరు మండలం కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, యూత్, మహిళా కాంగ్రెస్ నాయకులు పంచాయతీ సెక్రెటరీ, ప్రభుత్వ అధికారులు, ఎస్సై, కల్లూరు మండలం, పట్టణం లోని అన్ని పంచాయతీల ఇందిరమ్మ కమిటీలు, కల్లూరు మండలం, పట్టణం కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, గ్రామస్తులు, ఇందిరమ్మ ఇల్లు లబ్ధిదారులు పాల్గొన్నారు.









## ఉపాధ్యాయుల శిక్షణను పర్యవేక్షించిన ఎంఈఓ గంగారాం



గంభీరావుపేట తెలంగాణ పత్రిక మే 24 రాజన్న సిరిసిల్ల జిల్లా గంభీరావుపేట మండలం విద్యాధికారి సంటి గంగారం శనివారం రోజున ఉపాధ్యాయులు (ఎల్ ఎఫ్ ఎల్. హెచ్ ఎం. ఎస్ జి టి)కు జరుగుతున్న ఐదు రోజుల శిక్షణను పర్యవేక్షించారు ఇట్టి శిక్షణ తేదీ: 21/05/2025 నుండి తేదీ: 25/05/2025 వరకు జరగనుంది ఈ ఐదు రోజుల శిక్షణలో భాగంగా ఈరోజు నాలుగవ రోజున జిల్లా రిసోర్స్ పర్సన్ లు ఐన శ్యామ్ సుందర్ శర్మ,రవీందర్, భగవాన్ భాస్కర్ లు సందర్శించారు వీరి వెంట మండల రిసోర్స్ పర్సన్ లు ఇన బాలకృష్ణ. సతీష్. లక్ష్మీనారాయణ. అంబేద్కర్. కుమార్. సుమలత. అశ్విని. విద్యా రాణి తదితరులు ఉన్నారు

## నూతన వధూవరులను ఆశీర్వదించిన రాణా ప్రతాప్ రెడ్డి



నర్సంపేట మే 24 (తెలంగాణ పత్రిక)నర్సంపేట మండల అధ్యక్షులు తనుగుల అంబేద్కర్ బావమరిది అర్షం రాజేష్-అఖిల వివాహానికి హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించిన భారతీయ జనతా పార్టీ వరంగల్ జిల్లా ప్రధాన కార్యదర్శి డాక్టర్ గోగుల రాణా ప్రతాప్ రెడ్డి ఈ కార్యక్రమంలో జూలూరి మనీష్ గౌడ్, కొంకిసా విగ్నేష్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు%

# పేదవారి ఆత్మ గౌరవానికి ప్రతీక ఇందిరమ్మ ఇల్లు...

### - ఇచ్చిన హామీ మేరకు మంజూరు పట్టాలు అందించాం..
### - ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్లి



కోనరావుపేట మే 24 (తెలంగాణ పత్రిక): రాజన్న సిరిసిల్ల జిల్లా కోనరావుపేట మండల కేంద్రంలో 561 మందికి ఇందిరమ్మ ఇండ్ల మంజూరి ఉత్తర్వులను వేములవాడ ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝ లతో కలసి శనివారం లబ్ధిదారులకు అందజేశారు. పెట్టుబడి లేని నిరుపేదలకు స్వయం మహిళ సంఘాల ద్వారా లక్ష రూపాయల రుణం మంజూరు చేయించి ఇల్లు నిర్మాణానికి సహకరిస్తామని జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝూ తెలిపారు. ఈ సందర్భంగా ప్రభుత్వ వైప్ ఆది శ్రీనివాస్ మాట్లాడుతూ ప్రతి పేదవారి ఆత్మ గౌరవానికి ప్రతీక ఇందిరమ్మ ఇల్లు అని తెలిపారు.కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీ మేరకు ఇంటి స్థలం, భూమి పత్రాలు ఉన్న పేదలకు ఇందిరమ్మ ఇండ్ల మంజూరు పత్రాలు పంపిణీ చేశామని తెలిపారు. నియోజకవర్గం లో మొత్తం 3500 ఇందిరమ్మ ఇండ్లకు మంజూరు పత్రాలు పంపిణీ చేస్తున్నామని వెల్లడించారు. నిర్ణీత సమయం, ప్రభుత్వం సూచించిన కొలతల ప్రకారం ఇల్లు నిర్మించుకొని సహాయం పొందాలని పిలుపునిచ్చారు.కోనరావుపేట మండలంలోని బ్రిడ్జిలు త్వరితగతిన పూర్తి చేయిస్తామని తెలిపారు. మండలాన్ని అన్ని విధాలా అభివృద్ధి చేస్తామని పేర్కొన్నారు.మండలంలో 561 మంది లబ్ధిదారులను పారదర్శకంగా అర్హులుగా ఎంపిక చేసి ఉత్తర్వులు పంపిణీ చేశామని తెలిపారు. ఇందిరమ్మ ఇంటి లబ్ధిదారులకు 4 దశలలో 5 లక్షల రూపాయల ఆర్థిక సహాయం అందుతుందని,400 చదరపు అడుగుల నుంచి 600 చదరపు అడుగులహాలోపు ఇంటి నిర్మాణం చేసుకోవాలని స్పష్టం చేశారు. 4 దశలో గ్రీన్ చానల్ ద్వారా ఆర్థిక సహాయం అందుతుందని వెల్లడించారు. బేస్మెంట్ నిర్మాణం పూర్తైన తర్వాత లక్ష రూపాయల, గోడలు నిర్మిస్తే లక్ష రూపాయలు, స్లాబ్ నిర్మించిన తరువాత 2 లక్షల రూపాయలు, ఇంటి నిర్మాణం పూర్తయిన తర్వాత మరో లక్ష రూపాయలు నేరుగా లబ్ధిదారుల బ్యాంకు ఖాతాలో జమ అవుతాయని తెలిపారు.

### ఎవరైనా డబ్బులు అడిగితే ఫోన్ చేయండి కలెక్టర్....



ప్రభుత్వం అందించే సహాయం గురించి ఏ అధికారి లేదా దళారి నుంచి పైరవి వంటి చేయాల్సిన అవసరం లేదని, ఎవరైనా డబ్బులు అడిగితే స్వయంగా ఫోన్ చేయాలని స్పష్టం చేశారు. ఇంటి నిర్మాణం పురోగతి ప్రకారం పారదర్శకంగా ప్రభుత్వం నిధులు విడుదల చేస్తుందని, ఎవరికి ఒక రూపాయి ఇవ్వడానికి వీలు లేదని సూచించారు.ఇందిరమ్మ ఇంటి నిర్మాణంలో పూర్తి సహకారం ప్రభుత్వం నుంచి అందిస్తామని , నిర్మాణానికి అవసరమైన ఇసుక మండల కేంద్రాలలో అందుబాటులో పెడతామని తెలిపారు. ఇంటి నిర్మాణానికి ఒక్కో దశలో అవసరమైన ఇసుక కోసంసంబంధిత గ్రామ పంచాయతీ కార్యదర్శి తమ తహసిల్దార్హా దృష్టికి తీసుకెళ్లాలని సూచించారు.ఇంటి నిర్మాణానికి రాష్ట్ర ప్రభుత్వం ఇసుక ఉచితంగా ఇస్తుందని వెల్లడించారు. రవాణా ఛార్జీలు చెల్లించాలని సూచించారు.30 రోజుల లోగా నిర్మాణ పనులను లబ్ధిదారులు ప్రారంభించని పక్షంలో మంజూరు చేసిన ఇండ్లు రద్దు అయ్యే అవకాశం ఉంటుందని తెలిపారు.ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ కచ్చకాయల ఎల్లయ్య, వైస్ చైర్మన్ ప్రభాకర్,మండల అధ్యక్షుడు షేక్ ఫిరోజ్ పాషా, మండల ప్రత్యేక అధికారిని మచ్చ గీత,తహసిల్దార్ వరలక్ష్మి ఎంపీడీవో శంకర్ రెడ్డి,పిడి హౌసింగ్ శంకర్,మార్కెట్ కమిటీ డైరెక్టర్లు,సంబంధిత అధికారులు,ఇందిరమ్మ కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు

# మహిళలను కోటీశ్వరులను చేయాలనే దృఢ సంకల్పంతో కాంగ్రెస్ ప్రభుత్వం ముందుకు వెళ్తుంది





**- పరకాల శాసనసభ్యులు రేవూరి ప్రకాశ్ రెడ్డి**

పరకాల నియోజకవర్గం మే 24 (తెలంగాణ పత్రిక) ఆత్మకూరు మండల కేంద్రంలోని వి ఓ భవనంలో నిర్వహిస్తున్న కుట్టు మిషన్ శిక్షణ కేంద్రాన్ని పరకాల శాసనసభ్యులు రేవూరి ప్రకాశ్ రెడ్డి ఆకస్మికంగా సందర్శించారు. అనంతరం శిక్షణ కేంద్రంలో వసతుల గురించి అడిగి తెలుసుకున్నారు. సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం మహిళలను కోటీశ్వరులు చేయాలి అనే దృఢ సంకల్పంతో ముందుకు వెళుతుందని అన్నారు. ఇప్పటికే ఆత్మకూరు,దామెర,గీసుగొండ, సంగెం మండల కేంద్రాలలో కుట్టు మిషన్ శిక్షణ కేంద్రాలు ప్రారంభించామని అన్నారు. మహిళా సోదరీమణులను కోటీశ్వరులు చేయాలని ఉద్దేశంతో స్వయం ఉపాధి అవకాశాలు కల్పించబోతున్నామని, దానికి అనుగుణంగా మార్కెటింగ్ వ్యవస్థను తీసుకురాబోతున్నామన్నారు. ప్రతి కుటుంబం ఆర్థికంగా అభివృద్ధి చెందాలి అనే ఉద్దేశంతోనే సంక్షేమ కార్యక్రమాలకు ప్రభుత్వం అధిక ప్రాధాన్యత ఇస్తుందన్నారు. ఉచిత కుట్టు శిక్షణ కేంద్రాన్ని మహిళలు సద్వినియోగం చేసుకొని, స్వయం ఉపాధి అవకాశాలు పొందాలని అన్నారు. మహిళా సంఘాలతో కలిసి పనిచేయడానికి సంబంధించి వి హబ్ తో వివిధ సంస్థలకు మధ్య కుదిరిన అవగాహనా ఒప్పంద పత్రాలను ముఖ్యమంత్రి సమక్షంలో మార్చుకున్నామని అన్నారు. రాష్ట్రంలో మహిళలను ప్రోత్సహించాలి అని,వారిని ఆర్థికంగా నిలబెట్టాలి అని,ఆర్థిక క్రమ శిక్షణతో కాంగ్రెస్ ప్రభుత్వం ముందుకు వెళుతుందన్నారు

# ఉపాధ్యాయుల శిక్షణను పర్యవేక్షించిన ఎంఈఓ గంగారాం

గంభీరావుపేట తెలంగాణ పత్రిక మే 24 రాజన్న సిరిసిల్ల జిల్లా గంభీరావుపేట మండలం విద్యాధికారి సంటి గంగారం శనివారం రోజున ఉపాధ్యాయులు (ఎల్ ఎఫ్ ఎల్. హెచ్ ఎం. ఎస్ జి టి)కు జరుగుతున్న ఐదు రోజుల శిక్షణను పర్యవేక్షించారు ఇట్టి శిక్షణ తేదీ: 21/05/2025 నుండి తేదీ: 25/05/2025 వరకు జరగనుంది ఈ ఐదు రోజుల శిక్షణలో భాగంగా ఈరోజు నాలుగవ రోజున జిల్లా రిసోర్స్ పర్సన్ లు ఐన శ్యామ్ సుందర్ శర్మ,రవీందర్, భగవాన్ భాస్కర్ లు సందర్శించారు వీరి వెంట మండల రిసోర్స్ పర్సన్ లు ఇన బాలకృష్ణ. సతీష్. లక్ష్మీనారాయణ. అంబేద్కర్. కుమార్. సుమలత. అశ్విని. విద్యా రాణి తదితరులు ఉన్నారు



# పిడుగుపాటుకు జోడెద్దులు మృతి

**- ప్రభుత్వం తరపున ఆదుకుంటాం**
**- ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం**



గంగాధర మే 24 (తెలంగాణ పత్రిక) :గంగాధర మండలం కాచిరెడ్డిపల్లి గ్రామంలో దేశెట్టి లక్ష్మీ వీరమల్లయ్య తండ్రి పెద్దరాజయ్య ఉన్న రెండు పెద్ద ఎడ్లు నిన్న రాత్రి పిడుగుపాటుకు గురై శనివారం తెల్ల వారు జామున చనిపోవడం జరిగింది. గతంలో 15 సంవత్సరాల క్రితం కూడా ఇలాగే పిడుగుపాటుకు జోడెద్దులు చనిపోయాయి. ఈ ఎద్దులు చనిపోవడంతో ఉపాధి కోల్పోవడంతో పాటు సుమారుగా లక్షా యాభై వేల రూపాయల వరకు నష్టం జరిగింది అని రైతు ఆవేదన వ్యక్తం చేశాడు. ఈ విషయం ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం దృష్టికి తీసుకెళ్లగా పలు అభివృద్ధి పనుల నిమిత్తం హైదరాబాదులో ఉండగా సంబంధిత రైతును ఫోన్లో పరామర్శించారు. ప్రభుత్వం ద్వారా ఆదుకుంటామని ఎమ్మెల్యే హామీ ఇచ్చారు. ఎమ్మెల్యే ఆదేశాల మేరకు గంగాధర ఎమ్మార్వో అనుపమ రావు చనిపోయిన ఎద్దులను పరిశీలించి ప్రభుత్వం నుండి నష్టపరిహారం అందజేస్తామని తెలిపారు.

# .వివాహ వేడుకల్లో పాల్గొన్న మాజీ మార్కెట్ కమిటీ డైరెక్టర్ మహబూబ్ పటేల్

తెలంగాణ పత్రిక మే 24 రాయికోడ్ మండల పరిధిలోని మామిడిపల్లి గ్రామానికి చెందిన జహంగీర్ సోదరి ముంగి ఎస్ ఎల్ ఆర్ గార్డెన్ లో వివాహ వేడుకల్లో పాల్గొన్న మార్కెట్ కమిటీ మాజీ డైరెక్టర్ మహబూబ్ పటేల్ ఈ కార్యక్రమంలో వివిధ పార్టీల నాయకులు మహమ్మద్ ఖలీమ్ మల్లేష్ యాదవ్ మమ్ము కాన్ ఎండి ఖలీల్ గ్రామ పెద్దలు, కుటుంబ సభ్యులు తదితరులు పాల్గొన్నారు



# ఈ నెల 26 నుండి సర్వేయర్లకు శిక్షణ తరగతులు : జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద

వరంగల్ జిల్లా మే 24 (తెలంగాణ పత్రిక) భూభారతి చట్టంలో రిజిస్ట్రేషన్ల ప్రక్రియకు భూమి సర్వే చేయడం కోసం లైసెన్సు సర్వేయర్లుగా ఎంపికైన వారికి ఈనెల 26 నుండి జూలై 26 వరకు శిక్షణ తరగతులు నిర్వహించనున్నట్లు జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ



వరంగల్ దేశాయిపేట లోని సికేఎం కళాశాలలో 315 లైసెన్స్ సర్వేయర్ల అభ్యర్థులకు 50 రోజుల పని దినాలలో శిక్షణ ఇవ్వడం జరుగుతుందన్నారు. ఈ శిక్షణలో భాగంగా అభ్యర్థులకు ఉదయం 9 గంటలకు క్షేత్రస్థాయిలో శిక్షణ 10 గంటల నుండి సాయంత్రం ఐదు గంటల వరకు థియరీ ప్రాక్టికల్స్ నిర్వహించడం జరుగుతుందన్నారు. కావున ఎంపికైన సర్వేయర్లు శిక్షణ తరగతులకు హాజరై భూభారతి చట్టంపై సంపూర్ణ అవగాహన పొందాలని కలెక్టర్ తెలిపారు.

# ఘనంగా బొమ్మ మహేష్ కుమార్ పుట్టినరోజు వేడుకలు

తల్లాడ/కల్లూరు, మే 24 (తెలంగాణ పత్రిక)తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు, శాసనమండలి సభ్యులు బొమ్మ మహేష్ కుమార్ పుట్టినరోజు వేడుకలు సత్తుపల్లి నియోజకవర్గ ఎమ్మెల్యే డాక్టర్ మట్టా రాగమయి దయానంద్ ఆధ్వర్యంలో శనివారం తల్లాడ ఆర్బీ గార్డెన్స్ లో, కల్లూరు షాదీఖానా కళ్యాణ



మండపం లో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమం లో కల్లూరు ఎఎంసి చైర్మన్ భాగం నీరజ ప్రభాకర్ చౌదరి, తల్లాడ మండలం కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కాపా సుధాకర్, తల్లాడ మండల, కల్లూరు మండలం కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, యూత్, మహిళా కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

# ఉపాధ్యాయుల విద్యాబోధన పటిష్టం చేయడం కోసమే శిక్షణ తరగతులు - మండల విద్యాధికారి గంగాబాయి

నార్సింగి మే 24 తెలంగాణ పత్రిక మెదక్ జిల్లా నార్సింగి మండల కేంద్రంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల లో ప్రభుత్వ ఉపాధ్యాయులకు నిర్వహిస్తున్న ఐదు రోజుల శిక్షణ కార్యక్రమం శనివారం తో ముగిసింది. ఈ సందర్భంగా మండల విద్యాధికారి గంగాబాయి మాట్లాడుతూ ఉపాధ్యాయులకు శిక్షణా తరగతులు చక్కగా ఉపయోగపడుతుందని అన్నారు. శిక్షణా తరగతులలో అందించిన శిక్షణ మంచి ఫలితాలను ఇస్తుందని,ఉపాధ్యాయులు విద్యార్థులకు విద్య అందించడంలో ఎంతో దోహదపడుతుందని ఆశా భావాన్ని వ్యక్తం చేశారు. రాబోవు విద్యా సంవత్సరంలో ఉపాధ్యాయులు భావి భారత పౌరులైన విద్యార్థులకు ఉత్తమ విద్యా ప్రమాణాల తో ఉన్నత భవిష్యత్తు అందించేందుకు కృషి చేయాలని శిక్షణా పొందిన ఉపాధ్యాయులను కోరారు. ఈ కార్యక్రమంలో



ఎంఎన్ఓ రామకృష్ణ, వీరేందర్,ఆర్పీలు వాసు,శ్రీనివాస్,రాజు, కిష్టయ్య,లావణ్య,గీత,భవాని,సీఆర్పీ సాయి,నవీన పాల్గొన్నారు.

# విద్యుత్ షాక్‌తో పాడి గేదె మృతి

వెల్దుర్తి, మే 24, (తెలంగాణ పత్రిక): మెదక్ జిల్లా వెల్దుర్తి మండలం ఎల్కపల్లి గ్రామ శివారులోని వ్యవసాయ పొలాల వద్ద విద్యుత్ షాక్ తగిలి పాడి గేదే మృతి చెందింది. గ్రామం చెందిన రైతు జల వెంకటేష్ కు చెందిన పాడి గేదె ఐదు రోజుల క్రితం కనిపించకుండా పోయింది. శనివారం వ్యవసాయ పొలాల వద్ద ఉన్న విద్యుత్ ట్రాన్స్ఫార్మర్ వద్ద ఎర్త్ వైర్ షాక్ తగిలి అక్కడికక్కడే మృతి చెందింది. సుమారు 50 వేల రూపాయల మేర నష్టం జరిగిందని ప్రభుత్వం తమను ఆదుకోవాలని రైతు వెంకటేష్ విజ్ఞప్తి చేశారు



# పెబ్బేరు పట్టణంలో క్రికెట్ ఇంటర్ డిస్ట్రిక్ట్ టోర్నమెంట్





**- వనపర్తి జిల్లా కోచ్ జంపల్లి శంకర్**

వనపర్తి జిల్లా పెబ్బేరు మే 24 తెలంగాణ పత్రిక: క్రికెట్ ఇంటర్ డిస్ట్రిక్ట్ టోర్నమెంట్ వనపర్తి జిల్లా వర్సెస్ నారాయణపేట జిల్లా హైదరాబాద్ క్రికెట్ అసోసియేషన్ ఆధ్వర్యంలో టోర్నమెంట్'కు విచ్చేసిన పెబ్బేర్ పట్టణ కేంద్రంలో ఎస్ఐ యుగంధర్ రెడ్డి ఈ మ్యాచ్'కి టాస్ వేసి మ్యాచ్ ప్రారంభం చేశారు అదేవిధంగా వనపర్తి జిల్లా టాస్ గెలిచి ఫీల్డింగ్ ఎంచుకోవడం జరిగింది నారాయణపేట ఫస్ట్ బ్యాటింగ్ ఆడి 19 ఓవర్స్ 86/10 వనపర్తి జిల్లా బౌలర్స్ చరణ్ కుమార్ 3 వికెట్స్ పవన్ 1 వికెట్ చరణ్ 3 వికెట్స్ షోయబ్ 2 వికెట్స్ నారాయణపేట జిల్లా బౌలర్స్ ఆశిష్ 4 వికెట్స్ కార్తీక్ గౌడ్ 3 త్రీ వికెట్స్ సురేష్ 1 వికెట్ వనపర్తి జిల్లా ఉత్కంఠంపూర్'లో గెలుపొందడం జరిగింది 88/9 వికెట్స్ ప్రధాన కార్యదర్శి రాజశేఖర్ ఇన్చార్జి అయినటువంటి అబిద్ భాయ్ నారాయణపేట జిల్లా అజయ్ వనపర్తి డిస్ట్రిక్ట్ కోచ్ జె.శంకర్ తదితరులు పాల్గొన్నారు.

# వెల్దుర్తి మండల సమైక్య కార్యాలయంలో నూతన కార్యవర్గం నియామకం





వెల్దుర్తి, మే 24, (తెలంగాణ పత్రిక): వెల్దుర్తి మండల సమైక్య కార్యాలయంలో శనివారం నూతన కార్యవర్గం ఎన్నికలు నిర్వహించారు. మండల సమైక్య అధ్యక్షురాలుగా కొండపల్లి రూప, కార్యదర్శిగా చర్ల సోని, కోశాధికారిగా గోంగుల భాగ్యలక్ష్మిలను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. మహిళల అభివృద్ధి కోసం కృషి చేస్తామని, ప్రభుత్వం నుండి బ్యాంకుల ద్వారా అందే రుణాలు అందించేందుకు కృషి చేస్తామని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో పిడి మోహన్, ఏపీఎం శంకరయ్య, సీసీలు సత్యం, యాదగిరి, శ్రీనివాస్ గౌడ్, రజిత తదితరులు పాల్గొన్నారు

# జగన్న తండాలో బయటపడ్డ పురాతన ఆంజనేయ స్వామి విగ్రహం

నేరేడుచర్ల,మే 24 తెలంగాణ పత్రిక మండలంలోని పులగం బండ తండా గ్రామపంచాయతీ పరిధిలోని జగన్న తండా గ్రామ ప్రజలు శనివారం ఉపాధి హామీ పనికి పోతుంటే బిక్షం రెడ్డి పొలం దగ్గర పనిచేస్తుండగా భూమిలో పురాతనమైన శ్రీ ఆంజనేయ స్వామి విగ్రహం బయటపడిందని గ్రామస్తులు తెలిపారు. గ్రామస్తులు అక్కడే విగ్రహ ప్రతిష్ట చేసి ప్రత్యేక పూజలు నిర్వహించారు. జగన్నా తండా గ్రామ ప్రజలకు శ్రీ ఆంజనేయ స్వామి ఆశీస్సులు ఉండాలని కోరారు. ఈ కార్యక్రమంలో భక్తులు భారీ సంఖ్యలో పాల్గొన్నారు.



# ఆపరేషన్ సింధూర్‌కు మద్దతుగా ఉపాధ్యాయుల ప్రదర్శన

మే 24 (తెలంగాణ పత్రిక) మెదక్ డివిజన్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల చేగుంటలో శిక్షణ పొందుతున్న ఉపాధ్యాయులు భోజన విరామ సమయంలో వివిధ ఉపాధ్యాయ సంఘాల ఆధ్వర్యంలో ఇటీవల పాకిస్తాన్ ఉగ్రవాదులు జరిపిన పహల్గాం ఉగ్ర దాడిలో అమరులకు, వీర జవాన్లకు, నివాళులర్పించి మౌనం పాటించడం జరిగింది. జవాన్ల వీరోచిత పోరాటానికి, ధైర్యసహసాలకు, నైతిక మద్దతుగా తిరంగా జండా ప్రదర్శన చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో మండల విద్యాధికారి నీరజ, ఉపాధ్యాయ సంఘాల నాయకులు, రావుల వెంకటేష్, బాల పోచయ్య, మల్లికార్జున్, తిరుపతి రెడ్డి, తంగేళ్లపల్లి కృష్ణమూర్తి, చల్లా రామకృష్ణ, రాజశేఖర్, పట్లూరి యాదగిరి, విజయ్ సేనా రెడ్డి, ఉపాధ్యాయులు కర్రే



సిద్ధిరాములు, శ్రీనివాస్, సత్యనారాయణ, పూర్ణచందర్, సుమతి, అమరేశ్వరి, సంగీత, సంతోషిమాత, స్వరూప రాణి, శ్రీలత, వనిత, మౌనిక, కిషన్, రాములు, సిఆర్పి రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా టీపీసీసీ అధ్యక్షులు బొమ్మ మహేష్ కుమార్ జన్మదిన వేడుకలు...



వీణవంక ప్రతినిధి,మే 24( తెలంగాణ పత్రిక) తెలంగాణ రాష్ట్ర టీపీసీసీ అధ్యక్షులు 60వ జన్మదిన వేడుకలు వీణవంక మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఎక్కటి రఘుపాల్ రెడ్డి, మాజీ అధ్యక్షులు ఎండీ సాహెబ్ హుస్సేన్ ఆధ్వర్యంలో కేక్ కట్ చేసి స్వీట్స్ పండ్లు పంపిణీ కార్యక్రమం ఘనంగా నిర్వహించడం జరిగింది.అనంతరం మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు రఘుపాల్ రెడ్డి, మాజీ అధ్యక్షులు ఎండి సాహెబ్ హుస్సేన్ లు మాట్లాడుతూ..... ఒక కార్యకర్త స్థాయి నుంచి ఎమ్మెల్సీ,టీపిసిసి అధ్యక్షులుగా బాధ్యతలు నిర్వహిస్తూ తెలంగాణ రాష్ట్రము లో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత అభివృద్ధి పై ఎంతో కృషి చేసిన మహేష్ అన్న వారి చేసిన సేవను గుర్తించి కేంద్ర పార్టీ పెద్దలు మల్లికార్జున కార్గే, సోనియా గాంధీ, రాహుల్ గాంధీ తెలంగాణ రాష్ట్రానికి టీపీసీసీ అధ్యక్షులు గా నియమించిన మంచి నాయకుడని పేద బడుగు బలహీనవర్గాల సంక్షేమం కోసం పథకాలు ప్రవేశపెట్టడంలో దిట్ట అని భావించి వారికి టీపీసీసీ బాధ్యతలు అప్పగించడం జరిగింది తెలంగాణ రాష్ట్రంలో 6 గ్యారంటీలు అమలు కోసం నిరంతరం శ్రమిస్తూ రైతులకు ఇచ్చిన రెండు లక్షల రుణమాఫీ ఒకే నెలలో చేసిన ఘనత ఆయనది వారు ఇలాంటి పుట్టినరోజులు మరెన్నో జరుపుకోవాలని ఆ భగవంతుడు నిండు నూరేళ్ల ఆయురారోగ్యాలతో ఉంచాలని వీణవంక మండల కాంగ్రెస్ పార్టీ పక్షాన కోరుకుంటున్నమన్నారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు ఎక్కటి రఘుపాల్ రెడ్డి, మాజీ అధ్యక్షులు ఎండీ సాహెబ్ హుస్సేన్,గంగాడి రాజిరెడ్డి, మాజీ సర్పంచ్ లు చిన్నాల అయిలయ్య, కర్ర తిరుపతి రెడ్డి, దాసరపు లక్ష్మణ్,ధర్మ కర్త జున్నుతుల మధుకర్ రెడ్డి, డైరెక్టర్ మాదాసు సునీల్, నాయకులు ఈదునూరి పైడి కుమార్,ఒరేం శ్రీనివాస్, ఉయ్యాల నాగరాజు,కర్ర గురు, లింగాల ప్రపంచ రెడ్డి,మర్రి సమ్మయ్య తదితరులు పాల్గొన్నారు.

# ఉపాధ్యాయుల వృత్యంతర శిక్షణ కార్యక్రమం ముగింపు



**- ప్రభుత్వ పాఠశాలల అభివృద్ధికి ప్రతి ఒక్కరూ కృషి చేయాలి**

పాలక వీడు: -మే 24 తెలంగాణ పత్రికపాలకవీడు మండల కేంద్రంలో జిల్లా విద్యాశాఖ ఆధ్వర్యంలో ఐదు రోజుల పాటు నిర్వహించిన ఉపాధ్యాయుల వృత్యంతర శిక్షణ కార్యక్రమం విజయవంతంగా ముగిసింది. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన ముగింపు సభకు ముఖ్య అతిథిగా హాజరైన మండల విద్యాధికారి ఇంజమూరి కాటయ్య మాట్లాడుతూ, "ఉపాధ్యాయులు నిరంతర విద్యార్థులు. తమ వృత్తిలో నైపుణ్యాలు పెంపొందించుకుంటూ విద్యార్థులకు బోధనను సులభంగా అర్థమయ్యే రీతిలో అందించాలి. విద్యార్థులను సర్వతోముఖ అభివృద్ధితో తీర్చిదిద్దే బాధ్యత మన మీద ఉంది," అని అన్నారు.అదేవిధంగా ప్రభుత్వ ప్రతిష్ఠాత్మక కార్యక్రమమైన బడిబాటను ప్రతి పాఠశాలలో ఘనంగా నిర్వహించి, విద్యార్థుల అడ్మిషన్లు పెంచి, ప్రభుత్వ పాఠశాలలను బలోపేతం చేయాల్సిన అవసరాన్ని వారు వివరించారు. పాఠశాల విద్యను గ్రామ స్థాయిలోనే బలంగా నిలిపేందుకు ఉపాధ్యాయులు ముందుండాలన్నారు.గ్రామీణ ప్రాంతాల్లో విద్యను బలోపేతం చేయాలంటే ప్రభుత్వ పాఠశాలలపై విశ్వాసం పెంచే కార్యక్రమాలు అత్యవసరం. ఉపాధ్యాయుల నైపుణ్యాల శిక్షణతోపాటు, సమగ్ర చర్యల ద్వారా నాణ్యమైన విద్యను అందించాలన్న లక్ష్యం నెరవేరుతుంది.ఈ కార్యక్రమంలో మండల రిసోర్స్ పర్సన్స్ గుగులోతు బాబు, షేక్ యూసుఫ్, ధర్మరాజు, మొక్క.రమేష్, కిరణ్,వీరనాగరాజు,రాంబాబు తదితరులు పాల్గొన్నారు. కార్యక్రమం విద్యారంగానికి నూతన ఉత్సాహాన్ని అందించిందని పేర్కొన్నారు.

# విద్యార్థులకు అక్షర జ్ఞానంతో పాటు సామాజిక బాధ్యత గల పౌరులుగా తీర్చిదిద్దాలి

**- ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు**

పినపాక,, మే 24(తెలంగాణ పత్రిక)విద్యారంగంలో రాష్ట్రంలోనే పినపాక నియోజకవర్గం రోల్‌మోడల్‌గా నిలుపాలని పినపాక ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు అన్నారు. ఐదు రోజుల ఉపాధ్యాయుల ఐక్య వృత్యంతర శిక్షణ కార్యక్రమంలో భాగంగా శనివారం ఐలాపురం కేజీబీవీ పాఠశాలలో జరుగుతున్న ప్రాథమిక ఉపాధ్యాయుల మండల స్థాయి శిక్షణ కార్యక్రమంలో ఎమ్మెల్యే పాల్గొని మాట్లాడారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి రాగానే మెగా డీఎస్సీ నిర్వహించి నెల రోజుల్లోనే ఉద్యోగాలు ఇచ్చామని అన్నారు.ప్రైవేటు సంస్థల కన్నా ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థులకు నాణ్యమైన విద్య అందుతుందన్నారు. విద్యార్థులకు అక్షర జ్ఞానంతో పాటు సామాజిక బాధ్యత గల పౌరులుగా తీర్చిదిద్దాలని సూచించారు.

# గ్రామ పాలన అధికారి పరీక్షలను పకడ్బందీగా నిర్వహించాలి

**- సిసిఎల్ఏ కమిషనర్ నవీన్ మిట్టల్**
**- గ్రామ పాలన అధికారి పరీక్షల నిర్వహణ పై వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష నిర్వహించిన సిసిఎల్ఏ**

సిరిసిల్ల, మే24,(తెలంగాణ పత్రిక )గ్రామ పాలన అధికారి పరీక్షలను పకడ్బందీగా నిర్వహించాలని సిసిఎల్ఏ కమిషనర్ నవీన్ మిట్టల్ తెలిపారు. శనివారం సిసిఎల్ఏ కమిషనర్ నవీన్ మిట్టల్ హైదరాబాద్ నుంచి గ్రామ పాలన అధికారి పరీక్షల నిర్వహణ పై జిల్లా కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష నిర్వహించారు. ఈ సమావేశంలో సమీకృత జిల్లా కలెక్టరేట్ నుంచి జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝ పాల్గొన్నారు.ఈ సందర్భంగా సిసిఎల్ఏ కమిషనర్ నవీన్ మిట్టల్ మాట్లాడుతూ, మే 25న ఆదివారం నాడు ఉదయం 10 30 నుంచి మధ్యాహ్నం 1.30 వరకు జరిగే గ్రామ పాలన అధికారి పరీక్షలను పకడ్బందీగా నిర్వహించాలని, జిల్లాలో నోడల్ అధికారి ఆధ్వర్యంలో అన్ని ఏర్పాట్లు పూర్తి చేయాలని అన్నారు. పరీక్ష కేంద్రాలకు ఉదయం 8 గంటల వరకు జవాబు పత్రాలను, 9.20 గంటల వరకు ప్రశ్నా పత్రాలను తరలించాలని అన్నారు. పరీక్షలు ముగిసిన తర్వాత జవాబు పత్రాలను సరిగ్గా సీల్



చేసి జేఎన్టియూహెచ్ కు అందించాలని, ఉపయోగించని జవాబు పత్రాలను కూడా తప్పనిసరిగా పరీక్ష కేంద్రాల నుంచి సేకరించాలని అన్నారు. పరీక్షా కేంద్రాల వద్ద సీటింగ్ అరేంజ్మెంట్స్ పక్కాగా ఉండాలని, అభ్యర్థులకు అవసరమైన త్రాగు నీరు, నిరంతరాయంగా విద్యుత్ సరఫరా వంటి సదుపాయాలు కల్పించాలని అన్నారు .పరీక్షా కేంద్రాల వద్ద అవసరమైన మేర ఇన్విజిలేటర్ నియమించాలని,అభ్యర్థులు ఏ విధమైన ఎలక్ట్రానిక్ మరియు వాచీలు తీసుకురావద్దని అన్నారు. పరీక్ష కేంద్రాల వద్ద ఫస్ట్ ఎయిడ్ కిట్,



ఓఆర్ఎస్ ప్యాకెట్ల తో మెడికల్ టీం ఏర్పాటు చేయాలని, పరిసర ప్రాంతాల్లో పారిశుధ్య నిర్వహణ చర్యలు తీసుకోవాలని, పరీక్ష కేంద్రాల రూట్ లలో బస్సు నడపాలని అన్నారు. పరీక్షా కేంద్రాల చుట్టూ పక్కల జిరాక్స్ షాపులు మూసి వేయాలని, 144 సెక్షన్ అమలు చేయాలని అన్నారు.ఈ సమావేశంలో సిరిసిల్ల ఆర్డీఓ వెంకటేశ్వర్లు గీత నగర్ పాఠశాల ప్రధానోపాధ్యాయులు శారద కలెక్టరేట్ ఏ.ఓ.రామిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణ ఎంఆర్ఎఫ్ టైర్ వర్కర్స్ యూనియన్ ఆధ్వర్యంలో గేటు మీటింగ్..

సదాశివపేట, మే24, ( తెలంగాణ పత్రిక ) సదాశివపేట పట్టణం సమీపంలో గల ఎంఆర్ఎఫ్ పరిశ్రమలో ఈనెల 28న జరగబోయే కార్మిక ఎలక్షన్స్ సందర్భంగా తెలంగాణ ఎంఆర్ఎఫ్ టైర్ వర్కర్స్ యూనియన్ అధ్యక్షులు హైకోర్టు సీనియర్ న్యాయవాది వి ప్రకాష్ గేటు మీటింగ్ లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గత కొద్దికాలంగా కంపెనీలో జరుగుతున్న పరిణామాలను సమర్థవంతంగా ఎదుర్కొంటున్న యూనియన్ ఏదైనా ఉంది అని అంటే అది టీం టీ డబ్ల్యూ అని తెలిపారు . టి ఎం టి డబ్ల్యూ యూనియన్ గెలిపిస్తే స్టాండింగ్ ఆర్డర్స్ లో మార్పులు చేస్తామని, చట్టబద్ధమైన ఉద్యోగ భద్రత కల్పిస్తామని, మెరుగైన మెడికల్ పాలసీ, ప్రస్తుతం ఇంగ్లీషులో ఇస్తున్న చార్జ్ షీటును, కార్మికులకు అందరికీ అర్థమయ్యే విధంగా తెలుగు భాషలో సమాచారం అందించడం( చార్జ్ షీట్, వార్నింగ్ లెటర్, వేతన ఒప్పందం కాపీ ) ఇలాంటివి తెలుగులో ఇప్పిస్తామని హామీ ఇచ్చారు. అదేవిధంగా ప్రస్తుతం ఉన్న ఎంప్లాయ్ నెంబర్ కార్మికులకు వెంటనే శాశ్వత ఉద్యోగ హామీ కల్పిస్తామని తెలిపారు. కార్మికులకు రావాల్సిన అలవెన్స్ అన్నింటిని సరైన సమయంలో ఇప్పించడం, ఎల్ టి ఏ 10,000 రూపాయలు మేము



అధికారంలోకి వచ్చిన తరువాత 10 రోజులలో ఇప్పిస్తాం అని హామీ ఇచ్చారు. టైర్ క్యూరింగ్-1 లైన్ ఆపరేటర్లను 2019లో తొలగించిన విరామ సమయాలు మళ్ళీ ఏర్పాటు చేస్తామని హామీ ఇచ్చారు. అదేవిధంగా ఈ సందర్భంగా యూనియన్ ఏర్పడిన నాటి నుండి నేటి వరకు అధికారంలో లేకున్నా యూనియన్ సాధించిన ఘనతలను వివరించారు. అదేవిధంగా గత మూడు నెలల క్రితం ఏపీఎల్ ప్లాంట్ లో 350 మంది వర్కర్లను నిర్మానుషంగా కంపెనీ నుండి



తొలగించడం యాజమాన్య దుర్మార్గమని తెలిపారు. మేము గెలిచిన వెంటనే ఆ యొక్క కార్మికుల సమస్యను కూడా పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో యూనియన్ వ్యవస్థాపకులు రుద్ర శ్రీనివాస్, ఉపాధ్యక్షులు షబ్బీర్ అలీ, ప్రధాన కార్యదర్శి నరేందర్ గౌడ్, జయరాజ్, శ్రీనివాస్ రెడ్డి, రత్నం, శ్రీనివాస్, సుబుద్ధి, వెంకట్ ఇండస్ట్రియల్ వర్కర్స్ వెల్ఫేర్ రాష్ట్ర అధ్యక్షులు గోవర్ధన్, పరిశ్రమ కార్మికులు తదితరులు పాల్గొన్నారు.

# ఎంసిపిఐ(యు) గా ఐక్యత కోరుతుంటే ఎంసిపిఐగా మహాసభలు జరపటం ఐక్యతకు విఘాతం

**- ఓంకార్ గారు నిర్మించిన ఎంసిపిఐ పేరుతో కార్యక్రమాలు చేస్తే ఊరుకునే ప్రసక్తే లేదు**
**- ఎంసిపిఐ(యు) వరంగల్ ఉమ్మడి జిల్లా విస్తృత సమావేశంలో పార్టీ రాష్ట్ర కార్యదర్శి గాదగోని రవి**

నర్సంపేట మే 24 (తెలంగాణ పత్రిక)ఎంసిపిఐ(యు) ఆధ్వర్యంలో ఐక్యతకు కృషి చేస్తుంటే స్వార్థ ప్రయోజనాల కోసం ఎం సి పి ఐ పేరుతో మహాసభ నిర్వహించడం సరైంది కాదని తక్షణమే అలాంటి పద్ధతులు మానుకోకపోతే ఉపేక్షించేది లేదని ఎంసిపిఐ(యు) రాష్ట్ర కార్యదర్శి గాదగోని రవి అన్నారు. వరంగల్ ఉమ్మడి జిల్లా కార్యకర్తల విస్తృత సమావేశం జిల్లా కార్యదర్శి పెద్దారపు రమేష్ అధ్యక్షతన స్థానిక ఓంకార్ భవన్ లో జరిగింది. దీనికి ముఖ్య అతిథిగా విచ్చేసిన గాదగోని రవి మాట్లాడుతూ వీర తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట యోధులు మార్క్సిస్టు మహానాయకుడు అమరజీవి కామ్రేడ్ మద్ది కాయల ఓంకార్ నిర్మించిన ఎంసిపి, ఎంసిపిఐ మరియు ఎంసిపిఐ(యు) పార్టీలను పార్టీ కార్యక్రమానికి క్రమశిక్షణకు కట్టుబడి నిర్మాణాయుతంగా నిలబడిన వారసులకు మాత్రమే ఉచ్చరించి ఉపయోగించుకునే అర్హత ఉంటుందని ఈ క్రమంలో కమ్యూనిస్టుల ఐక్యత రిత్యా ఎంసిపిఐ నుండి




ఎంసిపిఐ(యు)గా అవతరించి దేశవ్యాప్తంగా పనిచేస్తున్నదని ఇతర కమ్యూనిస్టు పార్టీలతో ఐక్యత కోసం శక్తికి మించి కృషి చేస్తున్నానని ఇలాంటి పరిస్థితుల్లో పార్టీ క్రమశిక్షణకు లోబడకుండా వెలివేయబడి గత దశాబ్ద కాలంలో తమ ఇష్టానుసారంగా పనిచేస్తూ పాలక పార్టీలకు లొంగిపోతూ ఇప్పుడు మళ్లీ కొత్తగా మోర్తాల చందర్ రావు లాంటి వ్యక్తులు ఎంసిపిఐ పార్టీ ప్రథమ మహాసభలంటూ ప్రజలను గందరగోళపరుస్తూ ఓంకార్ ఎన్నో ఆశలు ఆశయాలతో ఆకాంక్షలతో నిర్మించిన పార్టీని వారి ప్రతిష్టను అప్రతిష్ట పాలు చేసే చర్యలకు పూనుకోవడం సరైనది కాదన్నారు. దేశవ్యాప్తంగా పార్టీ నుండి విడిపోయిన వ్యక్తులు అందరిని ఐక్యం చేసే దిశలో ప్రత్యేక కృషి జరుగుతున్న సందర్భంలో ఐక్యతను విచ్ఛిన్నం చేసే విధంగా వరంగల్ లో చందర్ రావు లాంటి వ్యక్తులు ఎంసిపిఐ పేరుతో మహాసభలు నిర్వహించడం సిగ్గుచేటు అన్నారు. ఇప్పటికైనా కమ్యూనిస్టుల ఐక్యత ఓంకార్ ఆశయాలపై ఎంత మాత్రం చిత్తశుద్ధి ఉన్నా తక్షణమే ఎంసిపిఐ పేరుతో జరిపే మహాసభలను రద్దు చేసుకొని కలసి రావాలని కోరారు. లేకపోతే ఓంకార్ ప్రస్తావన లేకుండా ఫోటో వాడకుండా ఓంకార్ నిర్మించిన ఎంసిపిఐ పేరు తీసివేయాలని అలా జరగని పక్షంలో తగిన విధమైన కార్యాచరణకు పూనుకుంటామని హెచ్చరించారు. మార్క్సిస్టు పద్ధతులకు, ఓంకార్ కలలు కన్నా రాజ్యస్థాపనకు నిర్మాణాయుత పోరాటాలకు పార్టీ కార్యక్రమానికి కట్టుబడి పనిచేసే ప్రతి కార్యకర్తకు ఎంసిపిఐ(యు) తగిన విధమైన గుర్తింపు గౌరవాన్ని ఇస్తుందని ఆదిశలో కార్యకర్తలు పార్టీని కాపాడుకునేందుకు ముందు ఉండాలని పిలుపునిచ్చారు.ఈ సమావేశంలో పార్టీ పోలిట్ బ్యూరో సభ్యులు వల్లెపు ఉపేందర్ రెడ్డి రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు గోనె కుమారస్వామి మంద రవి పార్టీ రాష్ట్ర జిల్లా నాయకులు కంచ వెంకన్న నీల రవీందర్ కన్నం వెంకన్న నర్ర ప్రతాప్ కుసుంబ బాబూరావు గడ్డం నాగార్జున మాస్ సావిత్రి సుంచు జగదీశ్వర్ మహమ్మద్ ఇస్మాయిల్ మహమ్మద్ రాజా సాహెబ్ ఐతం నాగేష్ మాలి ప్రభాకర్ అప్పనపురి నరసయ్య కలకోట్ల యాదగిరి మంద భద్రయ్య నలివెల రవి తదితరులతోపాటు వివిధ జిల్లాల ముఖ్య కార్యకర్తలు పాల్గొన్నారు.

# అభివృద్ధికి ఆమడ దూరంలో ఇప్పల గుంపు...

**- అధ్వానంగా రహదారి**
**- గత పదేళ్లు పట్టించుకోని పాలకులు, అధికారులు**
**- గిరిజన ప్రజల గోడు ఆలకించేది ఎవరు..?**
**- సామజిక కార్యకర్త కర్నె రవి**

పినపాక,, మే 24(తెలంగాణ పత్రిక)పల్లెలు దేశానికి పట్టుకొమ్మలు అన్నాడు మహాత్ముడు. కానీ అటువంటి పల్లె ప్రాంతాలు ప్రస్తుతం పాలకులచే నిర్లక్ష్యానికి గురవుతున్నాయని, ఫలితంగా కనీస మౌలిక వసతులకు, సౌకర్యాలకు కూడా నోచుకోని పల్లెలు నేటి సమాజంలో కోకొల్లలుగా ఉన్నాయని, అందుకు ఉదాహరణగా అభివృద్ధికి ఆమడ దూరంలో ఇప్పల గుంపు గ్రామమని, సామాజిక కార్యకర్త, న్యాయవాది కర్నె రవి పేర్కొన్నారు. శనివారం ఆయనఓ ప్రకటనలో పాలకుల, అధికారుల తీరును ప్రశ్నించారు. మండలంలోని పగిడేరు పంచాయతీ పరిధిలోని ఇప్పల గుంపు అనే ఆదివాసి గ్రామంలో కనీస సౌకర్యాలు కూడా లేకుండా ఆ ప్రాంత ప్రజలు జీవితాన్ని సాగిస్తున్నారన్నారు.సగటు జీవికి ప్రధాన అవసరాలైన రహదారి , గూడు, నీడ అనేవి కూడా లేకుండా ఈ గిరిజనులు కాలం



వెళ్లదీస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ గ్రామానికి సరైన రోడ్డు మార్గం కూడా లేకపోవడం ఆందోళన చెందాల్సిన విషయమని, ఎవరికైనా అనారోగ్య సమస్యలు ఎదురైతే పలు గిరిజన కుటుంబాలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని,గిరిజన ప్రజల బాధలు, పాలకులకు, అధికారులకు కనిపించడం లేదా ని ప్రశ్నించారు.పాలకులు వారి ఇండ్ల ముందు అందమైన రోడ్లు వేసుకోవడంలో చూపిన శ్రద్ధ, గిరిజన గ్రామాలపై కనీసం చూపకపోవడం సిగ్గుచేటని విమర్శించారు. గ్రామానికి చేరుకునే ప్రధాన రహదారి అధ్వానంగా రాళ్లూరప్పలతో కనీసం మనుషులు నడవలేని విధంగా తయారైందని అయినా ఇప్పటివరకు కనీసం



అధికారులు గ్రామవైపు కన్నెతి చూడటం లేదని విమర్శించారు. ప్రతి ఏటా ఆదివాసీ గ్రామాల్లో రోడ్ల నిర్మాణానికి రూ.కోట్లలో ఖర్చుపెడుతున్నామని ప్రభుత్వాలు లెక్కలు చూపుతున్నాయని. కానీ, వాస్తవ పరిస్థితి అందుకు భిన్నంగా ఉందన్నారు. వర్షాకాలం రానున్న నేపథ్యంలో స్థానిక శాసనసభ్యులు పాయం వెంకటేశ్వర్లు, జిల్లా కలెక్టర్, ఫారెస్ట్ అధికారులు చొరవ చూపి విప్పల గుంపు గ్రామానికి ఐ టి డి ఏ ద్వారా మంజూరైనా గ్రావెల్ రోడ్డు నిర్మాణం చేపట్టాలని రవి డిమాండ్ చేశారు. మండల పరిషత్ ఆధ్వర్యంలో గ్రావెల్ పోసి,కాలువ పై తూరులతో తాత్కాలికంగా రహదారి ఏర్పాటు చేయాలని ఆయన కోరారు.

Editor, Printer,Publisher and Owned by B.VENKATESHAM, Printed at RAMANI WEB OFFSET PRINTERS, H.No. 8-82/11/1,Auto Nagar, Village: Bommakal, Mdl and District: Karimnagar - 505001, Telangana State. Published at H No.9-10/7A, Krishna Nagar, Bommakal Vill, Mdl and Dist : Karimnagar - 505001,Telangana State. Editor : B.VENKATESHAM, Cell : 8341110 143

## ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థుల సంఖ్యను పెంచాలి

### - మండల విద్యాశాఖాధికారి నర్సయ్య



దుబ్బాక ప్రతినిధి, మే24 (తెలంగాణ పత్రిక):దుబ్బాక నియోజకవర్గం తోగుట మండల స్థాయిలో గుడికందులలో 5రోజుల పాటు ఏర్పాటు చేసిన ఉపాధ్యాయుల శిక్షణ శిబిరం శనివారంతో ముగిసిందని మండల విద్యాశాఖాధికారి నర్సయ్య తెలిపారు. ఈ సందర్భంగా మండల విద్యాశాఖాధికారి నర్సయ్య మాట్లాడుతూ ఉపాధ్యాయుల బోధన సామర్థ్యాలను, పెంచడానికి ఈ వృత్యంతర శిక్షణ, ఎంతో ఉపయోగపడుతుందన్నారు. శిక్షణలో నేర్చుకున్న అంశాలను పాఠశాలలో, విద్యా బోధనలో ఉపయోగించాలని తద్వారా పిల్లల అభ్యసన సామర్థ్యం మెరుగుపడుతుందన్నారు. ప్రభుత్వ పాఠశాలలో, విద్యార్థుల సంఖ్యను గణనీయంగా పెంచాలన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

## ఉపాధి పోయి ఉపవాసం మిగిలింది

నంగునూరు, మే 24 (తెలంగాణ పత్రిక):రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అవలంబిస్తున్న విధానాల వల్ల అడ్డ మీది ఆటోలకు గడ్డు కాలం వచ్చిందని బీఆర్ఎస్ కార్మిక విభాగం మండల శాఖ అధ్యక్షుడు గోనెపల్లి ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ప్రభుత్వ విధానాల వల్ల ఆటో కార్మికుల ఉపాధి ఊడి బతుకు భారమయ్యిందని వాపోయా రు. మాడిన డొక్కలకు మెతుకు కరువయ్యిందన్నారు. బతుకుదెరువు భారమై కుటుంబానికి దూరమై తెలంగాణ రాష్ట్రంలో 120 మంది ఆటో కార్మికులు మరణించారన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వెంటనే అందించి చనిపోయిన ఆటో కార్మికుల కుటుంబాలకు రూ. 10 లక్షల ఆర్థిక సాయం అందించాలని డిమాండ్ చేశారు.

## పచ్చిరొట్ట విత్తనాలను పంపిణి చేసిన మార్కెట్ కమిటీ చైర్మన్



గజ్వేల్ ప్రతినిధి, మే 24,(తెలంగాణ పత్రిక):గజ్వేల్ నియోజకవర్గం కుకునూరుపల్లి మండల కేంద్రంలో శనివారం పచ్చి రొట్ట విత్తనాలను పంపిణి చేశారు. ఈ కార్యక్రమంలో కొండపాక మార్కెట్ కమిటీ చైర్మన్ విరుపాక శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ మండల కేంద్రంలో 50శాతం సబ్సిడీపైన విత్తనాలను రైతులకు పంపిణి చేయడం జరుగుతుందన్నారు. మండలంలో 20క్వింటాళ్ళ జనుము విత్తనాలు అందుబాటులో ఉన్నాయన్నారు. రైతులు సంబంధిత వ్యవసాయ విస్తరణ అధికారులను సంప్రదించి పర్మిట్ పొంది ఆగ్రోజ్ రైతు సేవా కేంద్రానికి వచ్చి 40కిలోల జనుము బస్తాకు 2510రూపాయలు చెల్లించి విత్తనాలను సబ్సిడీపై పొందాలన్నారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ విరుపాక శ్రీనివాస్ రెడ్డి, వైస్ చైర్మన్ పర్శరాములు, ఏడిఎ బాబు నాయక్, వ్యవసాయ అధికారులు రమ్య శ్రీ, శ్రీహరి, రైతులు తదితరులు పాల్గొన్నారు.

## మాజీ ఎమ్మెల్యే జయరాములకు ఘన నివాళి



పెబ్బేరు మే 24 తెలంగాణ పత్రిక: వనపర్తి మాజీ ఎమ్మెల్యే జయ రాములు యాదవ్ 40వ వర్ధంతి సందర్భంగా బీసీ పొలిటికల్ జేఏసీ ఆధ్వర్యంలో పెబ్బేర్ పట్టణ కేంద్రంలో సుభాష్ చంద్రబోస్ చౌరస్తాలో జయ రాములు యాదవ్ చిత్రపటానికి నివాళులు అర్పించారు. వనపర్తి మాజీ ఎమ్మెల్యేగా జయరాములు యాదవ్ వనపర్తి అభివృద్ధికి ఎంతగానో కృషి చేశారని, విద్య పట్ల ప్రజల్లో ఆసక్తిని పెంచి ప్రజలందరినీ ఎటి పనులు, మట్టి పనులు కాకుండా చదువుపై శ్రద్ధ చూపేలా కృషి చేశారని, నాడు ఆయన చూపిన దారే నేడు వనపర్తి విద్యాపరంగా ఎంతగానో అభివృద్ధి చెందిందని కొనియాడారు. ఈ కార్యక్రమంలో బీసీ పొలిటికల్ జెసి రాష్ట్ర కార్యదర్శి వజగౌని వెంకటన్న గౌడ్,నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా టిపిసిసి ప్రెసిడెంట్ మహేష్ కుమార్ గౌడ్ జన్మదిన వేడుకలు..



జయ శంకర్ భూపాలపల్లి జిల్లా ప్రతినిధి, మే,24(తెలంగాణ పత్రిక):టిపిసిసి ప్రెసిడెంట్ మహేష్ కుమార్ గౌడ్ జన్మదిన వేడుకలు కాంగ్రెస్ పార్టీ కమిటీ ఆధ్వర్యంలో భూపాలపల్లి కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో జరిగిన జన్మదిన వేడుకల్లో ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు డిసిసి అధ్యక్షుడు, సేడ్ ప్రమోషన్ కార్పొరేషన్ చైర్మన్ ఐత ప్రకాష్ రెడ్డి, జిల్లా పరిశీలకులు మాసం పెళ్లి లింగాజీతో కలసి కేక్ కట్ చేసి వేడుకలు ఘనంగా జరిపారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మీడియా తో మాట్లాడుతూ.. పేద ప్రజల కోసం అహర్నిశలు చేస్తూ వారి అభ్యున్నతి కోసం పాటుపడుతున్న గొప్ప నాయకుడు మహేష్ కుమార్ గౌడ్ అని అన్నారు. ఈ కార్యక్రమంలో పెద్ద సంఖ్యలో కాంగ్రెస్ నాయకులు. అభిమానులు పాల్గొన్నారు.

## ఉత్తమ ఫలితాలు అందించిన ఉచిత కోచింగ్

### -అలుగోజు గోవర్ధన్, ప్రధానాచార్యుడు, రాజగోపాలపేట ప్రభుత్వ పాలిటెక్నిక్




నంగునూరు, మే 24 (తెలంగాణ పత్రిక):పదో తరగతి ఉత్తీర్ణులైన విద్యార్థులకు పాలిటెక్నిక్ కోర్సుల్లో ప్రవేశం కోసం వారం రోజులపాటు ఇచ్చిన ఉచిత కోచింగ్ లో శిక్షణ పొందిన వారిలో 84 శాతం మంది పాలిటెక్నిక్ డిప్లమా కోర్సులకు అర్హత సాధించారని రాజగోపాలపేట ప్రభుత్వ పాలిటెక్నిక్ ప్రధానాచార్యుడు అలుగోజు గోవర్ధన్ తెలిపారు. పాలీసెట్ పరీక్ష కోసం ఈ నెల 5వ తేదీ నుంచి 11 వ తేదీ వరకు వారం రోజులపాటు సిద్దిపేట జిల్లా నంగునూరు మండలం రాజగోపాలపేటలోని ప్రభుత్వ పాలిటెక్నిక్ లో ఉచిత కోచింగ్ ఇచ్చినట్లు తెలిపారు. సిద్దిపేట జిల్లా పరిధిలోని 65 మంది విద్యార్థులు కోచింగ్ లో శిక్షణ పొందారని చెప్పారు. వీరిలో 55 మంది పాలిటెక్నిక్ కోర్సుల కు అర్హత సాధించారని చెప్పారు. వీరిలో ఇంజనీరింగ్ డిప్లమా కోర్సులకు 20వేల లోపు ర్యాంకులను పదిమంది విద్యార్థులు, వ్యవసాయం, ఉద్యానవన, పశు వైద్య డిప్లమా కోర్సులకు 25 వేల లోపు ర్యాంకులను పదిమంది సాధించారని తెలిపారు. ఈ కోచింగ్ లో శిక్షణ పొందిన వారిలో ఇంజనీరింగ్ డిప్లమా కోర్సులకు జి.లిఖిత్ రెడ్డి 66 వ ర్యాంకు, పి. లాస్య 1754 ర్యాంకు, టి.అరుణ్ 3172 ర్యాంకు సాధించారన్నారు. వ్యవసాయం, ఉద్యానవన, పశువైద్య డిప్లమా కోర్సులకు పి.లాస్య 1806 ర్యాంకు, జి.లిఖిత్ రెడ్డి 2904 ర్యాంకు, టి.అరుణ్ 5556 ర్యాంకు, ఎం.మోసెస్ 7964 ర్యాంకు సాధించారని వివరించారు.

## భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ ఆలోచనలో నుంచి మరో మార్గదర్శకం

### బయోచార్ జిల్లాలో బయోచార్‌తో ముందుకు వెళ్లాలని ఆకాంక్ష.





కొత్తగూడెం ఆర్ సి మే 24 (తెలంగాణ పత్రిక ) భద్రాద్రి కొత్తగూడెం జిల్లా. తక్కువ ఆక్సిజన్ (గాలి) తో ఎండిపోయిన మొక్కలు, పనికిరాని చెట్ల కొమ్మలను కాల్చడం ద్వారా ఏర్పడే శాశ్వత కార్బన్ నిల్వతో కూడిన బొగ్గే బయోచార్" అని కలెక్టర్ జితేష్ వి. పాటిల్ తెలిపారు. ప్రకృతి వ్యవసాయం మరియు పర్యావరణ పరిరక్షణకు తోడ్పడేలా బయోచార్ తయారీకి భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ ప్రాధాన్యత ఇస్తున్నారు. ఈ దిశగా ఆయన కలెక్టరేట్ క్యాంప్ కార్యాలయం పక్కనే స్వయంగా మొట్టమొదటి ప్రయోగాత్మక ప్రదర్శనను నిర్వహించారు. ముందుగా ఒక ఖాళీ డ్రమ్ తీసుకొని దాని కింద భాగంలో గాలి ప్రవేశించేలా రంధ్రాలు చేశారు. ఆ డ్రమ్‌ను మూడు సిమెంట్ రింగుల మధ్య ఉంచి, అడుగులో ఎండిన ఆకులు వేసి మంట వెలిగించారు. పైభాగంలో ఎండిపోయిన, పనికిరాని మొక్కల భాగాలను వేసి, డ్రమ్‌కి మూత పెట్టారు. రింగుల మధ్యలోనూ ఆకులు, పొట్లులు వేసి మంట పెట్టడంతో లోపల ఏర్పడే పొగ తక్కువగా ఉంటుంది. తక్కువ ఆక్సిజన్‌లో కాలిన మొక్కలు బూడిదగా మారకముందే వాటిని నీటితో చల్లార్చితే, ఏర్పడిన బొగ్గును బయోచార్ అంటారని కలెక్టర్ స్వయంగా ప్రదర్శించారు. దీనిని పొడి లాగా చేసి పంటపొలాల్లో వాడితే మంచి ఫలితాలు ఇస్తాయని పేర్కొన్నారు, దీనికి పశు మూత్రం జోడించి ఉపయోగిస్తే మరింత ఫలితం ఉంటుందని తెలిపారు. బయోచార్ అంటే ఏమిటి? కలెక్టర్ మాటల్లో... బయోచార్ అనేది పంట మిగులు, ఎండిపోయిన మొక్కలు, చెట్ల కొమ్మలు వంటి జీవ పదార్థాలను తక్కువ ఆక్సిజన్ ఉన్న పరిస్థితుల్లో కాల్చి తయారుచేసే ప్రకృతి మిత్ర పదార్థం. ఇది శాశ్వతంగా కార్బన్ నిల్వ చేస్తూ, నేల ఆరోగ్యాన్ని పెంపొందించే గుణాలు కలిగి ఉంటుంది. కలెక్టర్ బయోచార్ యొక్క ఉపయోగాలను వివరించారు: మట్టిలో జీవ పదార్థం పెంపు, నీటి నిల్వ సామర్థ్యం మెరుగుదల, ఎరువుల అవసరం తగ్గింపు, వాతావరణ మార్పుల ప్రతికూలతలను తగ్గించే శాశ్వత కార్బన్ నిల్వ, నేల స్థిరంగా ఉండేలా చేయడం వంటి ఉపయో గాలు ఉన్నాయని తెలిపారు. పంట అనంతరం మిగిలిన మొక్కల చెత్త, గ్రామ శుభ్రపరిచే పనుల్లో వెలువడే చెట్ల భాగాలు వంటి వనరులు విరివిగా లభిస్తున్నాయి. వినియోగించి గ్రామస్థాయిలో చిన్న బయోచార్ యూనిట్లు ఏర్పాటు చేస్తే, రైతులకు ఆర్థికంగా లాభదాయకంగా ఉండటమే కాకుండా, స్వయం ఉపాధికి మార్గం సుగమమవుతుంది. ఇది ప్రకృతి వ్యవసాయాన్ని ప్రోత్సహించే ఉత్తమ మార్గంగా నిలుస్తుందని కలెక్టర్ జితేష్ వి. పాటిల్ పేర్కొన్నారు.

## గోకారంలో వైభవంగా బొడ్రాయి మరియు ముత్యాలమ్మ బోనాల వేడుక పండుగ



తెలంగాణ పత్రిక వలిగొండ మండలం మే 24: యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండల పరిధిలోని గోకారం గ్రామ పంచాయతీలోని బొడ్రాయి ప్రతిష్టాపన తృతీయ వార్షికోత్సవాన్ని శనివారం ఘనంగా నిర్వహించారు గ్రామ ప్రజలంతా బోనాలతో బొడ్రాయి అమ్మవారి ప్రాంగణానికి తరలివచ్చి బోనాలు సమర్పించారు వేద పండితుల ఆధ్వర్యంలో వేద మంత్రోచ్చరణల మధ్య బొడ్రాయి నాభిశిలా తృతీయ వార్షికోత్సవ పూజలు గ్రామస్తులు నిర్వహించారు గ్రామ దేవత బొడ్రాయి వద్ద గ్రామంలోని ప్రజలంతా భక్తిశ్రద్ధలతో పాల్గొని ప్రత్యేకంగా అభిషేకాలు సామూహిక కుంకుమార్చన విశేష పూజలు వేద పండితులచే నిర్వహించారు ఈ సందర్భంగా ఎస్ఎంసి డైరెక్టర్ గుండు దానయ్య గౌడ్ మాట్లాడుతూ సకల దేవతల ఆశీస్సులతో ప్రజలు సుభిక్షంగా ఉండాలని ఆకాంకించారు తుర్కపల్లి సురేందర్ మాట్లాడుతూ గ్రామ దేవత ఆశీర్వాదంతో సకాలంలో వర్షాలు కురిసి పాడిపంటలు సమృద్ధిగా పండి ప్రజలందరూ ఆయురారోగ్యాలతో సుఖ సంతోషాలతో జీవించాలని కోరుకున్నట్లు తెలిపారు ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ నూతి రమేష్ రాజు నాయకులు పాండు పాలకూర్ల వెంకటేశం గ్రామ ప్రజలు భక్తులు తదితరులు పాల్గొన్నారు.

## చాకలి ఎస్సి సాధన సమితి 8వ వార్షికోత్సవ సభను జయప్రదం చేయండి



(తెలంగాణ పత్రిక ప్రకారం ఖమ్మం జిల్లా మే 24). ఖమ్మం జిల్లా అధ్యక్షులు దుంపటి నగేష్ ఆధ్వర్యంలో జరిగిన చాకలి ఎస్సి సాధన సమితి 8వ వార్షికోత్సవ మహా సభ కరపత్రం ఖమ్మం లో, బాణపురం లో, వళ్ళభి లో, గందసిరిలో, ఆవిష్కరణ ముఖ్య అతిది గా పాల్గొన్న రాష్ట్ర అధ్యక్షులు చాకలి శ్రీలక్ష్మి, ఈ నెల 28న హైదరాబాద్ సుందరయ్య విజ్ఞాన కేంద్రం బాగ్ లింగంపల్లిలో మహాసభ జరగనుంది ఈ మహా సభకు ముఖ్య అతిధిగా తెలంగాణ యూనివర్సిటీ ప్రొఫెసర్ శ్రీ అక్కినపల్లి పున్నయ్య గారు హాజరువుతున్నారు. ఈ కార్యక్రమం లో శ్రీ లక్ష్మి మాట్లాడుతూ 18 రాష్ట్రాలలో 3 కేంద్ర పాలిత ప్రాంతాలలో %ాజ% జాబితాలో కొనసాగుతున్నామని తెలంగాణ రాష్ట్రము లో కూడా అసెంబ్లీ లో తీర్మానం చేసి పార్లమెంట్ కు పంపించాలని డిమాండ్ చేసారు. 2018 నాటి ప్రభుత్వ హయాంలో నేటి ముఖ్యమంత్రి రేవంతరెడ్డి చాకలి కులస్తులను ఎస్సి జాబితాలో చేర్చాలని మాట్లాడరని అన్నారు. అసెంబ్లీ లో మాట్లాడిన మాటలను నేడు రాష్ట్రంలో ముఖ్యమంత్రిగా రేవంత్ రెడ్డి ఉన్నారు గనుక అసెంబ్లీ లో తీర్మానం చేయించి పార్లమెంట్ కి పంపే బాధ్యత రేవంతరెడ్డిగారిదే అన్నారు. 2023 ఎన్నికల ముందు కాంగ్రెస్ అధినేత రాహుల్ గాంధీ గారు కూడా కాంగ్రెస్ పాలిత ప్రాంతాలలో ఎస్సి జాబితాలో చేరుస్తామన్నారు. చాకలి ఎస్సి సాధన సమితి పోరాటాల ఫలితాంగానే 2019 ఎన్నికల ముందు భారతీయ జనతా పార్టీ వారి ఎన్నికల మేనిఫెస్టో లో ఎస్సి రిజర్వేషన్ అంశం చేర్చిందని శ్రీ లక్ష్మి అన్నారు. జిల్లా అధ్యక్షులు దుంపటి నగేష్ మాట్లాడుతూ ఖమ్మం జిల్లా నాజాతి బంధుమిత్రులందరు 5 నియోజకవర్గలలో 21మండలాల నుండి సుందరయ్య విజ్ఞాన కేంద్రానికి తరలి రావాలని పిలుపునిచ్చారు. చాకలి ఎస్సి సాధన సమితి 7,018 %ఎఎ% మహా పాదయాత్ర చేసి లక్షలాది మందిని చైతన్య వంతం చేసిందన్నారు. రాష్ట్ర ఉపాధ్యక్షులు సట్టు వెంకటేశ్వర్లు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర సాకేంతికంగా అభివృద్ధి చెందుతున్న చాకలి కులం మాత్రం విద్య ఉద్యోగ సామాజిక ఆర్థిక రాజకీయ రంగాలలో ఎక్కడ వేసిన గొంగడి అక్కడే ఉందన్నారు. రాష్ట్ర చాకలి కులస్తులు ఎస్సి రిజర్వేషనే లక్యం గా పని చేయాలన్నారు, ఖమ్మం జిల్లా వ్యాప్తంగా సుందరయ్య విజ్ఞాన కేంద్రానికి తరలి రావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమం లో రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ముదిగొండ వెంకటప్పయ్య, రాష్ట్ర మహిళా ప్రధాన కార్యదర్శి పగిళ్ల కృష్ణవేణి,జిల్లా గౌరవ అధ్యక్షులు ఎడపల్లి భాస్కర్, జిల్లా ఉపాధ్యక్షులు వల్లంకొండ కొండలు, జిల్లా సహాయ కార్యదర్శి మిట్టపల్లి శంకర్, జిల్లా నాయకులు కొండపర్తి రామారావు, పాలకేతి వీరాస్వామి, పాలకేతి పాపులు, మాచర్ల వెంకటేశ్వర్లు, సట్టు భద్రయ్య, సట్టు సురేష్, వాడేంపూడి వీరబాబు, సీతారాములు, కొండలు తదితరులు పాల్గొన్నారు.

## అబ్బిరెడ్డిగూడెం గ్రామంలో క్షయ వ్యాధి పట్ల అవగాహన




గరిడేపల్లి: మే24( తెలంగాణ పత్రిక) గరిడేపల్లి మండల పరిధిలోని అబ్బిరెడ్డిగూడెం గ్రామంలో ఉన్న ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో క్షయ వ్యాధి పరీక్షలు నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి డాక్టర్ వి. నరేష్ మాట్లాడుతూ గ్రామంలో క్షయ వ్యాధి అనుమానిత లక్షణాలు ఉన్న 13 మందికి తెమడ పరీక్షలు నిర్వహించడం జరిగింది అన్నారు. ముఖ్యంగా రెండు వారాల నుంచి దగ్గు , జలుబు, బరువు తగ్గిపోవడం, జ్వరం రావడం, దగ్గినప్పుడు రక్తపు చారికలు పడటం పై లక్షణాలు ఉన్నవారు తప్పని సరిగా తెమడ పరీక్షలు చేయించుకోవాలన్నారు. దీర్ఘకాలిక వ్యాధులతో బాధపడే వారు షుగర్ వ్యాధిగ్రస్తులు ప్రతి ఆరు నెలలకు ఓసారి తెమడ పరీక్షలు చేయించుకోవాలి అన్నారు. వ్యాధి నిర్ధారణ అయినట్లయితే వారికి ఉచితంగా మందులు ఆరు నెలల పాటు పంపిణీ చేయడం జరుగుతుందన్నారు. అదేవిధంగా వారికి ఆరు నెలలకు 6 న్యూట్రిషన్ కీట్స్ నుకూడా అందజేయడం జరుగుతుంది అన్నారు. ఈ కార్యక్రమంలో సూపర్వైజర్ ఎన్. అంజయ్య గౌడ్ ఎంపీహెచ్ఏ శ్రీనివాస్, ఎల్టి ఉపేందర్, ఆశ బూబమ్మ తదితరులు పాల్గొన్నారు.

## బిజెపి మండల అధ్యక్షులు కోడే రమేష్ కి ఆత్మీయ సన్మానం



గంభీరావుపేట తెలంగాణ పత్రిక మే 24:రాజన్న సిరిసిల్ల జిల్లా గంభీరావుపేట భారతీయ జనతా పార్టీ మండల అధ్యక్షులుగా నూతనంగా నియమింపబడిన కోడే రమేష్ ను ముంబయి మానేరు ఇన్ఫ్రా ప్రాజెక్ట్ ప్రైవేట్ లిమిటెడ్ అధినేత నవీన్ శాలువాతో ఘనంగా సన్మానించారు ఈ సందర్భంగా భాజపా మండల అధ్యక్షులు కోడె రమేష్ మాట్లాడుతూ మండల ప్రజలతో మమేకమై ఉంటూ ప్రజా సమస్యలపై ఎప్పటికప్పుడు పోరాడుతనని పార్టీ బలోపేతానికి శక్తివంచన లేకుండా కృషి చేస్తానని పేర్కొన్నారు రానున్న స్థానిక సంస్థల ఎన్నికలలో భాజపా అభ్యర్థుల గెలుపే లక్ష్యంగా కలిసికట్టుగా అందరితో కలిసి ముందుకు వెళ్తానని నాకు నా భారతీయ జనతా పార్టీ కుటుంబ సభ్యులు నా వెంటే ఉంటూ నాకు అన్ని విధాల సహాయ సహకారాలు అందిస్తారని ఆశిస్తున్నాను అన్నారు ఈ కార్యక్రమంలో బాల్ నర్సు నరేష్ కుమార్ దేవేందర్ యాదవ్ అనిల్ ప్రవీణ్ రఘు తదితరులు పాల్గొన్నారు

## 2వ విడత ఇందిరమ్మ ఇండ్లపై పంచాయతీ కార్యదర్శులకు శిక్షణ కార్యక్రమం



ఊరుకొండ మే 24 (తెలంగాణ పత్రిక) నాగర్ కర్నూలు జిల్లా ఊరుకొండ మండలంలో శనివారం రోజు ఇందిరమ్మ ఇండ్లు 2వ విడత మంజూరు అనంతరం ప్రధానమంత్రి ఆవాస యోజన గ్రామీణ్ 2024 యాప్ యందు లబ్ధిదారుల వివరాలు ఎలా నమోదు చేయాలో అనే అంశంపై హరినాయక్, డిప్యూటీ ఈ హౌజింగ్ నాగర్ కర్నూల్ చే ఊర్కొండ మండల అందరు పంచాయతీ కార్యదర్శులకు శిక్షణ ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో కృష్ణయ్య తో పాటు, లక్ష్మణ్ ఎంపీఓ,నర్సింహా ఎపివో, పంచాయతీ కార్యదర్శులు పాల్గొనడం జరిగింది.

## టి డబ్ల్యూ జె ఏ. రాష్ట్ర ద్వితీయ మహాసభల పోస్టర్ ఆవిష్కరణ

పెద్ద గూడూరు/ కొత్తగూడ / గంగారం:- మే 24. (తెలంగాణ పత్రిక ప్రతినిధి):- మహబూబాబాద్ జిల్లా, కొత్తగూడ ట్రైబల్ వర్కింగ్ జర్నలిస్ట్ అసోసియేషన్, రాష్ట్ర ద్వితీయ మహాసభ ల పోస్టర్ ను, మండల అభివృద్ధి అధికారి రవీంద్ర ప్రసాద్, వ్యవసాయ అధికారి ఉదయ్ లు ఆవిష్కరించారు. ఈ కార్యక్రమం లో టి డబ్ల్యూ జే ఏ. జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ గుగులోత్ మహేందర్, జిల్లా నాయకులు, సుమన్ టీవి యాంకర్ హర్షద్, తాటి సుదర్శన్, గట్టి సుధాకర్ పాల్గొన్నారు.

## వృత్యంతర శిక్షణ కార్యక్రమం

పెద్ద గూడూరు/ కొత్తగూడ/ గంగారం:- మే 24. (తెలంగాణ పత్రిక ప్రతినిధి) మహబూబాబాద్ జిల్లా, స్థానిక గూడూరు మండల కేంద్రంలో, మండలస్థాయి ప్రాథమిక పాఠశాల ఉపాధ్యాయుల, ఐదు రోజుల వృత్యంతర శిక్షణ కార్యక్రమం నేడు బాలుర ఉన్నత పాఠశాలలో ముగిసింది. ఐదవ రోజు శిక్షణ కార్యక్రమంలో జిల్లా రిసోర్స్ పర్సన్ వీరన్న సందర్శించి, ఉపాధ్యాయులకు పలు సూచనలు అందించారు. సాయంత్రం బాలికల ఉన్నత పాఠశాలలో ముగింపు కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ ముగింపు కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఎంఈఓ, జింజిరాల రవికుమార్ పాల్గొని ఉపాధ్యాయులకు, ప్రధానోపాధ్యాయులకు నూతన శిక్షణ కార్యక్రమం ద్వారా నేర్చుకున్న పలు అంశాలను పాఠశాలల్లో అమలు చేయాలని సూచించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఉత్తమ ట్రైనింగ్ భాగస్వాములకు బహుమతులు అందించారు. అదేవిధంగా ఈ సంవత్సరం రిటైర్ అయ్యే ఉపాధ్యాయులను, రిసోర్స్ పర్సన్ గా వ్యవహరించిన ఉపాధ్యాయులకు ఎంఈఓ. సన్మానం చేశారు. ఈ కార్యక్రమంలో మండల రిసోర్స్ పర్సన్లు, ఎల్ ఎఫ్ ఎల్. ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, సిఆర్పిలు, ఎం ఆర్ సి సిబ్బంది పాల్గొన్నారు.

## త్రివర్ణ పతాకాలు చేతబట్టి శాంతి ర్యాలీ



నంగునూరు, మే 24 (తెలంగాణ పత్రిక):సిద్దిపేట జిల్లా నంగునూరు మండలం నర్మెట గ్రామంలో శనివారం ఉపాధ్యాయులు పహల్గాం ఉగ్రదాడిలో అమరులైన భారత పౌరులు, అమర జవాన్ల కు నివాళు లర్పిస్తూ శాంతి ర్యాలీ నిర్వహించారు. మండల స్థాయిలో ఉపాధ్యాయులకు నర్మెట ఉన్నత పాఠశాలలో శిక్షణ కార్యక్రమం నిర్వహిస్తున్నారు. శిక్షణలో భాగంగా శనివారం మధ్యాహ్నం భోజన సమయంలో మండల విద్యాశాఖ అధికారి తగిరెడ్డి దేశి రెడ్డి ఆధ్వర్యంలో ఉపాధ్యాయులందరూ త్రివర్ణ పతాకాలు చేత పట్టుకొని గ్రామంలో ర్యాలీ నిర్వహించారు. అమరులైన పౌరులు, సైనికులకు నివాళులర్పిస్తూ పాటలు పాడారు. ఈ సందర్భంగా మండల విద్యాశాఖ అధికారి తగిరెడ్డి దేశి రెడ్డి మాట్లాడుతూ ప్రతి ఒక్కరు దేశభక్తిని పెంచుకోవాలని సూచించారు.

## మెగా జాబ్ మేళాకు హాజరైన దొబ్బల సౌజన్య





(తెలంగాణ పత్రిక ప్రతినిధి ఖమ్మం జిల్లా మే 24). మెగా జాబు వేలకు హాజరైన దుబ్బల సౌజన్య ఖమ్మం జిల్లా వైరా నియోజకవర్గ పరిధిలో స్థానిక ఎమ్మెల్యే శ్రీరామదాసు నాయక్ గారి ఆధ్వర్యంలో మెగా ఉద్యోగమేల జరిగింది ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఉపముఖ్యమంత్రి శ్రీ మల్లు బట్టు విక్రమార్క ముఖ్య అతిథిగా విచ్చేశారు ఈ కార్యక్రమంలో ఖమ్మం జిల్లా మహిళా అధ్యక్షురాలు దొబ్బల సౌజన్య మరియు జిల్లా అధ్యక్షురాలు గన్నోజు గోవిందమ్మ భార్గవి కృష్ణవేణి నీలవేణి సుగుణ ఉష సునీల తదితరులు పాల్గొన్నారు.

## ప్రాథమిక పాఠశాలల ఉపాధ్యాయుల ఐదు రోజుల శిక్షణా కార్యక్రమం ముగింపు



సదాశివపేట, మే 24, (తెలంగాణ పత్రిక ):ఈరోజు సదాశివపేట మండలంలోని ప్రాథమిక పాఠశాలలో ఉపాధ్యాయులకు గత 5రోజులుగా సెయింట్ ఆంథోని పాఠశాలలో శిక్షణా నిర్వహించడం జరిగిందని, శిక్షణా ముగింపు కార్యక్రమంలో టీచర్స్ మాట్లాడుతూ,ఈ కార్యక్రమం ఉపయోగకరంగా ఉందని, ఎంతో ఆనందం వ్యక్తం చేస్తూ, ఎన్నో నూతన అంశాలు నేర్చుకున్నామని, నేర్చుకున్న ప్రతి అంశాన్ని పాఠశాలకు వెళ్లి, పాఠశాలలో గుణాత్మక, నిర్మాణాత్మక విద్యను విద్యార్థులకు అందించేందుకు నిరంతరం చేస్తామని తెలిపారని మండల విద్యాధికారి ఎన్.శంకర్ తెలిపారు.ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీలు యూసుఫ్, మల్లేశం,అబ్దుల్ కలాం, సురేష్, ప్రవీణ్ కుమార్, మహేష్,టీచర్స్ మరియు సిఆర్పిలు పాల్గొన్నారని మండల విద్యాధికారి ఎన్.శంకర్ తెలిపారు.

## సంగెంలో ఘనంగా బొడ్రాయి పండుగ మారెమ్మ బోనాల వేడుకలు.

తెలంగాణ పత్రిక వలిగొండ మండలం మే 24. యాదాద్రి భువనగిరి జిల్లా మండల పరిధిలోని సంగెం గ్రామంలో శనివారం బొడ్రాయి(నాభిశిల) మూడో వార్షిక మహోత్సవం గ్రామ పెద్దల ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు.గ్రామ భక్తులు బొడ్రాయికి భక్తిశ్రద్ధలతో జలాన్ని పోసి ప్రత్యేక అభిషేకాలను, పూజలు చేశారు. అలాగే గ్రామ దేవతలకు యజ్ఞహోమాన్ని నిర్వహించారు.ఈ కార్యక్రమాన్ని వేద పండితుల వేదమంత్రోశ్చరణలతో బొడ్రాయికి, గ్రామ దేవతలకు ప్రత్యేక పూజలు చేశారు. గ్రామంలోని మహిళలు విచ్చేసి బొడ్రాయికి, గ్రామ దేవతలకు జలాలను పోసి ప్రత్యేక అభిషేకాలను, పూజలను చేసిన మొక్కులను చెల్లించుకున్నారు.ఈ సందర్భంగా రాంరెడ్డి మాట్లాడుతూ సకల దేవతల ఆశీస్సులతో ప్రజలు సుభిక్షంగా ఉండాలని ఆకాంక్షించారు ఈ కార్యక్రమం లో మాజీ సర్పంచులు కీసరిరాంరెడ్డి కాసుల కృష్ణ నాయకులు బాతరాజు బాల నరసింహ బద్దం సంజీవరెడ్డి వరికుప్పల మల్లేశం మంద నరసింహ కందుల తానిషా గౌడ్ కీసరి కిరణ్ రెడ్డి కీసరి కొండల్ రెడ్డి ఆలయ కమిటీ సభ్యులు గ్రామ ప్రజలు భక్తులు తదితరులు పాల్గొన్నారు



## శ్రీఆంజనేయ స్వామి ఆలయంలో

# ఆకట్టుకుంటున్న యాగశాల

**- గోశాలతో పాటు యాగశాలను 11 లక్షలతో అద్భుతంగా నిర్మాణం...-చిట్టుమల్ల సుజాత విశ్వనాథం గుప్తాను అభినందిస్తున్న భక్తులు..-ఆలయానికి అందం తెచ్చిన యాగశాల..**





చిగురుమామిడి,మే24 (తెలంగాణ పత్రిక):కరీంనగర్ జిల్లా చిగురుమామిడి స్వయంభు శ్రీపాంబండ పంచముఖ ఆంజనేయ స్వామి ఆలయంలో ప్రముఖ వ్యాపారవేత్త చిట్టుమల్ల సుజాత విశ్వనాథన్ గుప్తా కుటుంబ సభ్యులు దాదాపు 11లక్షల రూపాయలతో ఆలయంలో యాగశాలతో పాటు గోశాలను నిర్మించారు.ఎక్కడ లేని విధంగా అత్యంత అద్భుతంగా,సర్వంగ సుందరంగా ఈ యాగశాలను 5లక్షలతో చిట్టుమల్ల సుజాత విశ్వనాథం గుప్తలు నిర్మించారు.గోవుల సంరక్షణ,గోసేవలో భాగంగా ఆలయ ఆవరణంలో దాదాపు 6లక్షల రూపాయలతో గోశాలను సైతం నిర్మించారు.ఆలయంలో ప్రతి రోజు హోమాలు నిర్వహించాలంటే భక్తులు గతంలో చాలా ఇబ్బందులు పడేవారు.ఈ యాగశాల నిర్మాణంతో భక్తుల ఇబ్బందులు తొలిగిపోయాయి.ఇటీవల జరిగిన ఆలయ ప్రతిష్ట, విగ్రహ ప్రతిష్ట, ధ్వజస్తంభ ప్రతిష్ట కార్యక్రమాలకు వచ్చిన భక్తులను ఈ యాగశాల ఎంతగానో ఆకట్టుకుంది.శ్రీపంచముఖ ఆంజనేయ స్వామి ఆలయానికి యాగశాల ఎంతో అందం ఇస్తుందని భక్తులు తెలిపారు.యాగశాల,గోశాల నిర్మించిన చిట్టు మల్ల సుజాత విశ్వనాథం గుప్తా కుటుంబ సభ్యులైన చిట్టుమల్ల అరవింద్ నిషా,చిట్టుమల్ల అమర్ నాథ్ నర్మద, చిట్టుమల్ల అనిష్ కుమార్ ప్రియాంక,కూతురు అల్లుడు బూరుగు అవంతి శ్రీనివాస్ లకు శ్రీఆంజనేయ స్వామి భక్తులు కృతజ్ఞతలు తెలియజేస్తున్నారు.ఆలయ అభివృద్ధిలో భాగస్వామమై ఆలయానికి మరింత అందం చేకూర్చే విధంగా యాగశాలను, గోశాలను నిర్మించిన చిట్టుమల్ల సుజాత విశ్వనాథన్ గుప్తలకు ఆలయ అభివృద్ధి కమిటీ సభ్యులు ధన్యవాదాలు తెలియజేశారు.ఆలయ అభివృద్ధికి ధన రూపేనా,వాస్తు రూపేనా భక్తులు సహకరిస్తే చాలా అభివృద్ధి జరిగే అవకాశం ఉందని,మరో కొండగట్టుగా తీర్చిదిద్దుతామని వారు తెలిపారు.

## లైసెన్స్డ్ సర్వేయర్స్ శిక్షణ కోసం ఏర్పాట్లు చేయాలి

**- అధికారులను ఆదేశించిన జిల్లా కలెక్టర్ ఎం. మనుచౌదరి**



సిద్దిపేట జిల్లా ప్రతినిధి, మే24 (తెలంగాణ పత్రిక):లైసెన్స్డ్ సర్వేయర్స్ శిక్షణ కోసం ప్రభుత్వ డిగ్రీ కళాశాల కాన్ఫరెన్స్ హాల్ లో ఏర్పాట్లు చేయాలని జిల్లా కలెక్టర్ ఎం. మనుచౌదరి ల్యాండ్ సర్వే ఏడి వినయ్ కుమార్ ను ఆదేశించారు. శనివారం జిల్లా కలెక్టర్ జిల్లా అదనపు కలెక్టర్ రెవెన్యూ అబ్దుల్ హమీద్ తో కలిసి సిద్దిపేట ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో సెమినార్ హాల్ ను లైసెన్స్డ్ సర్వేయర్స్ శిక్షణ కోసం పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో లైసెన్స్డ్ సర్వేయర్ల శిక్షణ కోసం 352 మంది దరఖాస్తు చేసుకోగా కమిషనర్ సర్వే ల్యాండ్స్ రికార్డు హైదరాబాద్ వారి ద్వారా మొదటి విడతలో శిక్షణ ఇచ్చేందుకు 176 మందిని ఎంపిక చేయడం జరిగిందని తెలిపారు. వారికి ఈనెల 26 నుండి జులై 26 వరకు మొత్తం 50 పని దినాలలో శిక్షణ ఇవ్వడం జరుగుతుందన్నారు. శిక్షణ సమయంలో 176 మందిని రెండు గ్రూపులుగా విభజించి ఒక్కొక్క గ్రూపుకు 2 రోజులు సెమినార్ హాల్లో థియరీ క్లాసులు 2 రోజుల చొప్పున ఫీల్డ్ లో ప్రాక్టికల్స్ చేయించడం జరుగుతుందని తెలిపారు. దరఖాస్తు చేసుకున్న 352 మందిలో మొదటి విడతలో ఎంపిక కాని వారికి ఆగస్టు నెలలో 2 వ విడతలో వారికి శిక్షణ కోసం అవకాశం ఉంటదని జిల్లా కలెక్టర్ తెలిపారు. శిక్షణకు హాజరయ్యే అభ్యర్థులు పుట్టిన తేదీ ధ్రువీకరణ, కుల ధృవీకరణ మరియు విద్యార్హతల ధ్రువీకరణ సర్టిఫికెట్లు వర్జినల్ మరియు జిరాక్స్ కాపీలతో మొదటిరోజు శిక్షణకు హాజరుకావాలని సూచించారు. ఈ కార్యక్రమంలో కలెక్టరేట్ ఏవో అబ్దుల్ రెహమాన్, గవర్నమెంట్ డిగ్రీ కాలేజ్ ప్రిన్సిపాల్ సునీత, తాసిల్దార్ సలీం మియా తదితరులు పాల్గొన్నారు.

## తెసా ఆధ్వర్యంలో ఘనంగా వడ్రంగి దినోత్సవం..





కొత్తగూడెం ఆర్ సి మే 24 (తెలంగాణ పత్రిక )భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కొత్తగూడెం పట్టణం లో శుక్రవారం తెస సంస్థ ఆధ్వర్యంలో కార్పెంటర్ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. జిల్లాలో ఉన్నటువంటి కార్పెంటర్స్ కు వృత్తి నైపుణ్యతను పెంచేందుకు కావలసిన శిక్షణ , సలహాలు సూచనలు ను తెస సంస్థ ద్వారా అందించనున్నట్లు సంస్థ డిప్యూటీ జనరల్ మేనేజర్ వై జనార్దన్ రెడ్డి తెలిపారు. తెస సంస్థ ద్వారా తెస సలాం అనే కార్యక్రమాన్ని కార్పెంటర్స్ కు అంకితం చేయనున్నట్లు తెలిపారు. జిల్లాలో ప్రతినెల వివిధ ప్రాంతాల్లో ఇలాంటి కార్పెంటర్ సమావేశాలు ఏర్పాటు చేసేందుకు కృషి చేయనున్నట్లు తెలిపారు.తెస సలాం అనే నినాదంతో కార్పెంటర్లను గౌరవించేందుకు సంస్థ ఈ కార్యక్రమం చేపట్టిందని వివరించారు. ఈ సందర్భంగా కంపెనీ ప్రతినిధులు మాట్లాడుతూ యాక్షన్ తీసా , భారతదేశం యొక్క నెం. 1 ప్యానెల్ పరిశ్రమ సంస్థ "తీసా సలాం " అనే నినాదాన్ని కార్పెంటర్స్ కి అంకితం చేయాలని మరియు ఈ కార్యక్రమానికి కొనసాగింపుగా ప్రతి నెల కార్పెంటర్స్ సమావేశాలని నిర్వహించాలని సంస్థ నిర్ణయించిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో యాక్షన్ టెసా కంపెనీ అధికారిక పంపిణీదారు రాజేశ్వర్ ఎంటర్ ప్రైజస్ మేనేజింగ్ డైరెక్టర్ శ్రీ గణేష్ చౌదరి,కార్పెంటర్ సమాజంలోని ప్రముఖులు మరియు సంస్థ ఏరియా సేల్స్ మేనేజర్ దేవులపల్లి నాగార్జున రెడ్డి గారు పాల్గొన్నారు. శ్రీ అజయ్ అగర్వాల్ గారు కార్పెంటర్స్ పట్ల తన ప్రగాఢమైన అభిమానాన్ని వ్యక్తం చేస్తూ, "ఈ వార్షిక కార్యక్రమం తో మా చిరకాల స్వప్నం నిజమైంది. ఇంజనీరింగ్ చెక్క పరిశ్రమకు వడ్రంగులు వెన్నెముక అని, వారి నైపుణ్యాలు మరియు సృజనాత్మకతను గొప్ప స్థాయిలో జరుపుకోవాలని ఆయన నొక్కి చెప్పారు.కార్పెంటర్స్ దినోత్సవాన్ని మరింత అర్థవంతంగా నిర్వహించేందుకు కొత్త మార్గాలను అన్వేషిస్తున్నానని, భవిష్యత్ సంవత్సరాల్లో వేడుకలను మరింత విస్తృతం చేసేందుకు ప్రణాళికలు సిద్ధం చేస్తున్నట్లు శ్రీ అజయ్ అగర్వాల్ వీడియో సందేశం ద్వారా వెల్లడించారు. ఈవెంట్ యొక్క ప్రాముఖ్యతను జోడిస్తూ, యాక్షన్ తీసా తన సరికొత్త నివాళి, 'తీసా సలామ్' పేరుతో ఒక వీడియోను విడుదల చెయ్యడం జరిగింది. ఈ కృతజ్ఞతా సందేశం దేశవ్యాప్తంగా ఉన్న వడ్రంగులకు చేరుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు. అనంతరం లక్కీ డీప్ ద్వారా పదిమంది కార్పెంటర్లకు బహుమతులు అందించడమే కాకుండా పలువురికి సన్మానం కార్యక్రమం నిర్వహించి, విందు ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమం లో జిల్లా వ్యాప్తంగా ఉన్న కార్పెంటర్లు పాల్గొన్నారు.

## గ్రామపాలన అధికారి పరీక్షలకు ఏర్పాట్లు పూర్తి...

**సూర్యాపేట జిల్లా అదనపు కలెక్టర్ పి.రాంబాబు**



మఠంపల్లి,మే:24(తెలంగాణ పత్రిక)గ్రామపాలన అధికారి పరీక్షను సజావుగా నిర్వహించేందుకు సంబంధిత అధికారులు అన్ని ఏర్పాట్లు చేసినట్లు సూర్యాపేట జిల్లా అదనపు కలెక్టర్ పి.రాంబాబు తెలిపారు.

ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ ఈనెల 25వ తేదీ అదివారం ఉదయం 10.30 గంటల నుంచి మధ్యాహ్నం 1.30 గంటల వరకు జరిగే గ్రామపాలన అధికారి పరీక్షలకు సూర్యాపేట జిల్లాలో 193 మంది అభ్యర్థులు హాజరవుతారని సూర్యాపేట పట్టణంలోని ప్రభుత్వ పాలిటెక్నిక్ గర్ల్స్ కాలేజీలో పరీక్ష కేంద్రాన్ని ఏర్పాటు చేశామన్నారు. రెవెన్యూ డివిజనల్ నోడల్ అధికారిగా ఈ పరీక్షలను నిర్వహిస్తారని తెలిపారు.

పరీక్షాకేంద్రాలకు సెల్ ఫోన్లు, చేతిగడియారాలను అనుమతి లేదు అన్నారు .అభ్యర్డులు పరీక్షకి వచ్చేటప్పుడు 2 పాస్ ఫొటోలు,ప్రభుత్వం జారీ చేసిన ఆధార్ కార్డు, పాన్ కార్డు, ఓటర్ ఐడి, డ్రైవింగ్ లైసెన్స్,డిపార్ట్ మెంట్ ఎంప్లాయిమెంట్ కార్డ్ లలో ఎదో ఒక్క గుర్తింపు కార్డు, బ్లూ లేదా బ్లాక్ బాల్ పెన్ను తీసుకొని రావాలని సూచిం చారు.పరీక్ష కేంద్రంగేటు ఉదయం 10గంటలకు మూసివేయడం జరు గుతుందని, గేటు మూసివేసిన తర్వాత అభ్యర్థులను లోనికి అనుమతించ వద్దని పరీక్షా సమయంలో నిరంతరాయంగా విద్యుత్ అంతరాయం లేకుండా చూడాలని కలెక్టర్ కోరారు. పరీక్ష కేంద్రాల వద్ద 163 బియన్ యస్ యస్ సెక్షన్అమలుచేసి పరిసర ప్రాంతాల్లో జిరాక్స్ సెంటర్లను మూసివేయించాలని ఆయన అన్నారు.

## ఘనంగా టిపిసిసి అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్ జన్మదిన వేడుకలు



పెద్ద గూడూరు/కొత్తగూడ/గంగారం:- మే 24. (తెలంగాణ పత్రిక ప్రతినిధి):- మహబూబాబాద్ జిల్లా, తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు బొమ్మగాని మహేష్ కుమార్ గౌడ్ జన్మదినం సందర్భంగా, మహబూబాబాద్ జిల్లా, గూడూరు మండలం బ్రాహ్మణపల్లి గ్రామానికి చెందిన, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకుడు బుడిగ సతీష్ గౌడ్, హైదరాబాదు లోని ఓ ప్రైవేట్ ఆసుపత్రిలో శనివారం రోగులకు సిబ్బందికి పండ్లు, బ్రెడ్ పంపిణీ చేశారు. ఈ సందర్భంగా సతీష్ గౌడ్ మాట్లాడుతూ.. కాంగ్రెస్ పార్టీ అగ్రనేతలు సోనియాగాంధీ, రాహుల్ గాంధీ ల మార్గదర్శకత్వం లో, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సంకల్పంతో, అన్ని వర్గాల ప్రజల సంక్షేమానికి మహేష్ కుమార్ గౌడ్ నిరంతరం కృషి చేస్తున్నారని అన్నారు. అదేవిధంగా బీసీల హక్కుల కోసం, సంక్షేమం కోసం ఆయన ఎంతో కృషి చేస్తున్నారని అన్నారు. రానున్న రోజుల్లో మహేష్ కుమార్ గౌడ్ మరింత ఉన్నత స్థాయికి చేరుకోవాలని ఆకాంక్షించారు.

## ఈరవెన్ను స్మశాన వాటికలో నీటి కొరత -స్పందించని అధికారులు

పాలకుర్తి,మే24(తెలంగాణ పత్రిక):పాలకుర్తి మండలం ఇరవెన్న గ్రామంలో స్మశాన వాటికలో మోటర్ కాలిపోయి 15 రోజులు అవుతున్న స్పందించని అధికారులు.ఈరవెన్ను గ్రామములో లోంక అబ్బయ్య చనిపోవడం జరిగింది. స్మశాన వాటికలో దహన సంస్కారం నిర్వహించడం జరిగింది కానీ ఇక్కడ ఎలాంటి ఏర్పాట్లు, నీళ్ల లేవు. తల కొరివి తర్వాత కుండలో నీళ్ల తేవడానికి కూడా నీళ్ల లేవు,సౌకర్యం లేవు. కరెంటు మోటారు నడవడం లేదని అధికారులు నిర్లక్ష్యంగా సమాధానం ఇస్తున్నారు. స్మశాన వాటికలో దహన సంస్కరాలు చేసి సాయి చెరువు వరకు పోయి అక్కడ స్నానం చేయాల్సిన పరిస్థితి ఈరవెన్నులో ఉంది .తక్షణమే అధికారులు స్పందించి స్మశాన వాటికలో ఏర్పాట్లు చేయవలసినదిగా ప్రజలు కోరుతున్నారు.

## గజ్వేల్ లో ఘనంగా తిరంగా యాత్ర

గజ్వేల్ టౌన్, మే24,(తెలంగాణ పత్రిక):ఆపరేషన్ సిందూర్ నేపథ్యంలో, పాకిస్తాన్ ఉగ్రవాదాన్ని మట్టు పెట్టిన సందర్భంగా త్రివిధ దళాలు అందించిన సేవలకు కృతజ్ఞతగా , భారతీయుల ఐక్యత చాటడానికి గజ్వేల్-ప్రజ్ఞాపూర్ మున్సిపల్ పరిధిలో శనివారం సాయంత్రం జాతీయ జెండాలతో తిరంగా యాత్ర తీసారు. ఈ ర్యాలీ అంగడిపేట హనుమాన్ దేవాలయం దగ్గర మొదలై అందరి చేతుల్లో జాతీయ జెండాలతో, భారత్ మాతాకి జై అనే నినాదంతో గజ్వేల్ ఇందిరాపార్క్ చౌరస్తా , అంబేద్కర్ విగ్రహం దాకా ర్యాలీ నిర్వహించారు.అనంతరం ఆపరేషన్ సిందూర్ లో మరణించిన వారికి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో వివిధ పార్టీ నాయకులు,కార్యకర్తలు హైందవ సోదర, సోదరీమణులు తదితరులు పాల్గొన్నారు.

## పోగొట్టుకున్న సెల్ ఫోన్ లను బాధితులకు అప్పగిస్తున్న హెడ్ కానిస్టేబుల్ సుధాకర్



జయ శంకర్ భూపాలపల్లి జిల్లా ప్రతినిధి, మే,24 (తెలంగాణ పత్రిక): జయశంకర్ భూపాలపల్లి జిల్లా మొగుళ్లపల్లి మండలంలోని ఇప్పలపల్లి, బంగ్లాపల్లి గ్రామాలకు చెందిన గడ్డం కుమార్, అన్న బోయిన హర్షవర్ధన్ లు ఇటీవల వారి సెల్ ఫోన్ లను పోగొట్టుకొని పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేశారు. ఎస్ఐ బి అశోక్ ఆదేశాల మేరకు సీఈఐఆర్ పోర్టల్ ద్వారా ట్రేస్ చేసి శనివారం పోలీస్ స్టేషన్ లో బాధితులకు హెడ్ కానిస్టేబుల్ సుధాకర్ చేతుల మీదుగా సెల్ ఫోన్ లను అప్పగించారు. ఈ సందర్భంగా పోగొట్టుకున్న సెల్ ఫోన్ లను ట్రేస్ చేయడంలో ముఖ్యపాత్ర పోషించిన సీఈఐఆర్ పోర్టల్ ఆపరేటర్..కానిస్టేబుల్ జ్యోతిని ఎస్ఐ బి అశోక్, హెడ్ కానిస్టేబుల్ సుధాకర్ లు అభినందించారు.

## నిరుపేద అడబిడ్డలకు కళ్యాణలక్ష్మి చెక్కులు అందజేత



ఊరుకొండ మే 24 (తెలంగాణ పత్రిక) నాగర్ కర్నూల్ జిల్లా ఊర్కొండ మండల పరిధిలోని ఊరుకొండ పేట గ్రామానికి చెందిన 6 మంది లబ్ధిదారులకు శనివారం స్థానిక ఎమ్మెల్యే జనంపల్లి అనిరుద్ రెడ్డి సహకారంతో ఊరుకొండ పేట పంచాయతి కార్యాలయం వద్ద లబ్ధిదారులకు రెవెన్యూ అధికారులు స్థానిక కాంగ్రెస్ నాయకుల ఆధ్వర్యంలో లబ్ధిదారులకు కళ్యాణలక్ష్మిషాదీముబారక్ చెక్కుల పంపిణీ చేయడం జరిగింది. ఈ సందర్భంగా కాంగ్రెస్ నాయకులు మాట్లాడుతూ నిరుపేద కుటుంబంలో జన్మించిన ఆడబిడ్డలు వివాహ నిమిత్తం తల్లి తండ్రులను ఆదుకొని అక్షరాల 1,00,116/- రూపాయలు ఇచ్చి భరోసానిచ్చే పథకమే కళ్యాణ లక్ష్మి,షాదీ ముబారక్ పథకమని కొనియాడారు. ఈ కార్యక్రమంలో రెవెన్యూ ఇన్స్పెక్టర్ రాఘవేందర్, కాంగ్రెస్ నాయకులు వహీదోద్దీన్, దేవాలయ పాలకమండలి సభ్యులు రమేష్, నాయకులు కృష్ణయ్య, లబ్ధిదారులు తదితరులు పాల్గొన్నారు.

## శాంతి నగర్ రాజీవ్ ఎత్తిపోతల పథకం సమీక్ష సమావేశం



కోదాడ : మే 24 ( తెలంగాణ పత్రిక ):అనంతగిరి మండలం శాంతినగర్ వాగు వద్ద సాగునీరు అందించటానికి కోదాడ, అనంతగిరి ఈ రెండు మండలాల కింద ఉన్న 5. వేల ఎకరాలకు సాగునీరు అందించే విధంగా తలపెట్టిన రాజీవ్ శాంతినగర్ ఎత్తిపోతల పథకం ప్రదేశాన్ని పరిశీలించిన నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎత్తిపోతల పథకంతో ద్వారా సాగునీరు తో పాటు త్రాగునీరు కూడా ఉపయోగపడేలా ఏర్పాటు చేయాలన్నారు. ఇక్కడ నీరు నిలువ ఉండటానికి చెక్ డాం ఏర్పాటు చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్వో హిమబిందు, కోదాడ ఆర్డీఓ సూర్యనారాయణ, ఎత్తిపోతల పథకం ఇంజనీరింగ్ అధికారులు, మండల అధికారులు మరియు మండల పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

